# ఆంధ్ర ప్రదేశ్ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక

(రెండవ సమావేశపు మొదటి రోజు)

14, మార్చి, బుధవారం — 1990

(సభ ఉదయం 8-30 గంటలకు సమావేశమైనది)

(సభాపతి అధ్యక్షస్థానములో వున్నారు)

ప్రమాణము లేక ప్రతిజ్ఞా స్వీకారము

శ్రీమతి లాజరస్ — నామినేటెడ్

### సభా కార్యక్రమము

(కొందరు ప్రతిపక్ష సభ్యులు లేచి ఒకేసారి మాట్లాడడం ప్రారంభించారు)

మిస్టర్ స్పీకర్ :— ప్రశ్నోత్తరాలు.

శ్రీ కె. విద్యాధరరావు (చింతలపూడి) :— అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్.

మిస్టర్ స్పీకర్ :— ఎజెండా ప్రకారం కానివ్వండి.

(ఇంటరప్షన్స్)

Mr. Speaker :— Under what rule? Please quote the rule and raise or please resume your seats.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నక్రేకల్) :— రూల్ కాదు అసెంబ్లీ రూల్స్‌కే అన్యాయమైంది.

శ్రీ పి. నాగేశ్వరరావు (ఖమ్మం) :— ఈ హౌస్ ఇండిపెండెన్సీకు క్వశ్చన్ చేయబడుతోంది.

Sri K. Vidyadhara Rao :— Sir, the very existence of this Institution is being taken up by the Government for a right and we would like to establish ourselves the authority......

మిస్టర్ స్పీకర్ :— దయచేసి కూర్చోండి విద్యాధరరావుగారు. ఎజెండా ప్రకారం జరగనివ్వండి. క్వశ్చన్ అవర్ తరువాత ఏమైనా ఉంటే చెప్పండి.

శ్రీ కె. విద్యాధరరావు :— తమ దగ్గరకు వచ్చి స్వయంగా కానిస్టిట్యూషనల్ ఇంప్రాప్రయిటీ జరిగిందని చెప్పాము. ఈ శాసన సభకు, ఈ వ్యవస్థకు

* An asterisk before the name indicates confirmation by the Member.

ఉండవలసిన అధికారాల పరిస్థితి –The legislature has been totally neglected by the Government having taken the legislature as a right.

మిస్టర్ స్పీకర్ :— మీరు ఈ హౌస్‌ను రూల్స్ అండ్ ప్రొసీజర్ ప్రకారం నడవనివ్వండి. అజెండాను సస్పెండ్ చేయడానికి రిజల్యూషన్ కావాలి.

Sri K. Vidhyadhara Rao:— Sir, the Hon'ble Speaker can take a decision. You can suspend all the rules. There are no rules and regulations and all the rules are formed by the Speaker.

Mr. Speaker:—Unless the agenda is suspended by the approval of the House, I cannot deviate the agenda. Please co-operate and let the Question Hour is over. Please co-operate and resume your seats.

శ్రీ కె. విద్యాధరరావు :— ఈ శాసనసభలో జరిగే కార్యక్రమాలకు గుర్తింపు ఉండాలి.

( ఇంటరప్షన్స్ )

ఈ శాసనసభలో మనకు తగిన అధికారం, గుర్తింపు ఉన్నప్పుడు మనము ఏ కార్యక్రమం అయినా చేయవచ్చు.........

మిస్టర్ స్పీకర్:— మీరు చెప్పదలచుకొన్నది ఏమిటి?

శ్రీ కె. విద్యాధరరావు:- ఈ శాసనసభకు కానిస్టిట్యూషన్ ప్రకారం కొన్ని అధికారాలు ఇవ్వబడ్డాయి. Under article 187 (1) (2) (3), the Legislature is a separate secretariat and separate deparatment by itself. For example, please take the rules of "Practice and Procedures...."

Mr. Speaker:-Who is disputing ?

Sri K. Vidhyadhara Rao:- Sir, it has been disputed. There has been an instance. The Government have taken the authority and the sanctity of the Legislature as a right. The very appointment of the Secretary of the Legislature has been conducted in a way, violating the article 187.

Mr Speaker:- Please let me express that I have follwed your point. రూల్స్ ప్రకారం మన అజెండాను సస్పెండ్ చేయడానికి తీర్మానము అప్రూవ్ చేస్తే తప్ప వేరే సబ్జక్టు తీసుకోవడానికి వీలులేదు......

Sri K. Vidhyadhara Rao:- Sir, the Hon'ble Speaker can suspend all the rules and take a decision now. Whatever you say will be existing and whatever decision is taken in this House that will be valid. The very authority of this Institution has been questioned. The very existence of the Legislature has been questioned, violating the Constitution. When the question of existence of the Legislature

is questioned, where is the question of rules and regulations. The very functioning of Legislature has been questioned. So, Sir, you have to give us the permission to appraise you of the situation.

మిస్టర్ స్పీకర్ :—అప్రోప్రియేట్ టైమ్ అనేది ఉంటుంది. ప్రశ్నోత్తరాల కంటె ముందు డిస్కస్ చేయడం సాంప్రదాయమా? (శ్రీ కె. విద్యాధరరావు గారిని ఉద్దేశించి) దయచేసి కూర్చోండి. మీరు చెప్పింది విన్నాం. 8-40 ఉదయం

శ్రీ పి. నాగేశ్వరరావు (ఖమ్మం) :—ఇక్కడ ప్రశ్న ఏమిటంటే కానిస్టిట్యూషనల్ వయిలేషన్ జరిగింది. గవర్నమెంట్ లెజిస్లేచర్ పవర్స్‌ను తీసివేసుకొంటోంది. దీనిని మీరు సెట్ రైట్ చేయాలి. ఈ సభ యొక్క స్వతంత్రతను కాపాడవలసిన అవసరం వుంది. మేము ఏ ఇండివిడ్యువల్ కు వ్యతిరేకం కాదు. ఇది మీ ద్వారా చేయించవలసివుండింది. లేక గవర్నరు మిమ్మల్ని కన్సల్ట్ చేయడం ద్వారా చేయవలసిన అపాయింట్ మెంట్ ఇది. అలా కాకుండా ప్రభుత్వమే ఇష్యూయింగ్ అథారిటిగా ఫైల్ మూవ్ చేయడం కానిస్టిట్యూషనల్ వయిలేషన్. It must be set right by all means.

శ్రీ బి. వెంకటేశ్వరరావు (మధిర) :—గౌరవ సభ్యులు చాలా వివరంగా చెప్పారు కానిస్టిట్యూషన్ వయిలేట్ చేయబడిందని. గౌరవ సభ్యులు చెప్పినట్టు కార్యదర్శి ఎవరు అనేది ప్రశ్న కాదు. ఇది ఒక స్వతంత్రమైన సంస్థ. దీనికి సంబంధించి కానిస్టిట్యూషన్‌లోని ఆర్టికల్ 187 (1), (2) మరియు (3) వున్నాయి. వాటిక్రింద రూల్స్ చేయాలని స్పష్టంగా వుంది. కాని అలాంటి రూల్స్ లేవు. లేనప్పుడు స్పీకర్‌ను సంప్రదించి గవర్నరు కార్యదర్శిని నియమించాలి. అసెంబ్లీకి వుండవలసిన ఆ రకమైన స్వాతంత్ర్యతను ఉల్లంఘించి ముఖ్యమంత్రిగారు సంతకం పెట్టి పంపడంలో ఔచిత్యం ఏమిటి? ఇలాచేస్తే సభా హక్కులు ఎలా కాపాడబడతాయి ? దీనికి వున్న విలువ ఏమిటి అనేది మా ప్రశ్న. దీనిపై స్పష్టంగా చెప్పాలి.

శ్రీ సి.హెచ్. విద్యాసాగర్ రావు (మెట్‌పల్లి) :—మొట్టమొదట మనవి చేసేది మనకు క్వశ్చన్ అవర్ వుంది ......

Mr. Speaker:—First of all, what I have permitted is against the norms. ఎజెండాలో లేని అంశం తీసుకోవాలంటే ఎజెండాను సస్పెండ్ చేయాలి.

శ్రీ సి.హెచ్. విద్యాసాగర్ రావు :—మీకు అన్ని అధికారాలు వున్నాయి. ప్రభుత్వం తనకు వున్న అధికారాలను అధిగమించి లెజిస్లేచర్ వ్యవహారాలలో జోక్యం చేసుకొంది అంటే ఇది అత్యవసరంగా మాట్లాడవలసిన విషయం. మీరు రూలింగ్ ఇవ్వడం అత్యవసరమని భావిస్తున్నాను. ముఖ్యంగా మేము ఇక్కడ ప్రజా సమస్యలను చర్చించేందుకు తమరి గైడెన్స్ కావాలి. అందుకు తమకు ఒక సపరేట్ ఆఫీసు, కార్యదర్శి వుండాలి. ఈ విషయం ఆర్టికల్ 187 స్పష్టంగా చెపుతున్నది. అలాంటప్పుడు అసెంబ్లీ కార్యదర్శిగా ప్రభుత్వ కార్యదర్శిని

నియమిస్తే ప్రజా సమస్యలు ఏవిధంగా పరిష్కారమవుతాయి, ఏ విధంగా సమస్యలను చర్చిస్తాము, ఏవిధంగా తాము మా రెస్క్యూకు వస్తారు అనే ప్రశ్న వుంది కాబట్టి-ప్రభుత్వం తప్పు చేసింది కాబట్టి-సెక్రెటరీగారు వెంకటేశన్‌గారు అయినా, కృష్ణమూర్తిగారు అయినా పర్సనల్‌గా మాకు వ్యతిరేకత లేదు. కాని ఈనాడు దేశంలో ఎక్కడా జరగని విధంగా ఇక్కడ లెజిస్లేచర్‌లో ఎంక్రోచ్‌మెంట్ జరిగింది......

మిస్టర్ స్పీకర్ :—కంక్లూడ్ చేయండి.

శ్రీ సి.హెచ్. విద్యాసాగర్ రావు :— లోకసభ స్పీకర్ మౌలంకర్ ఎగ్జాంపుల్ ఉంది.......

Mr. Speaker :—Please conclude.

Sri Ch. Vidyasagar Rao;—Sir, I have to cite it because with out that I cannot concluae this. In that context it is related.

Mr. Speaker :—Please conclude.

శ్రీ సి.హెచ్. విద్యాసాగర్ రావు :—మేము ప్రమాణ స్వీకారం చేసేటప్పుడు సభా గౌరవాన్ని కాపాడాలని చెప్పాము. మీ గౌరవం వుంటేనే శాసనసభ గౌరవంఉంటుంది. ప్రజలసమస్యలు పరిష్కారమవుతాయి. కాబట్టి అనాటి ఎగ్జాంపుల్ సెట్ చేస్తాను. లోక్‌సభ స్పీకర్ మౌలంకర్‌ను పండిత్ జవహార్‌లాల్ నెహ్రూగారు వారి ఛేంబర్‌లోకి రమ్మన్నప్పుడు వారు రిజక్టు చేశారు. నాకు పార్లమెంట్ సెక్రెటేరియట్ ఉంది, యూ కెన్ కం టు మై ఛేంబర్స్ అన్నారు. "You can come to my Chamber but it is none of your business to call me" అని అన్నారు. అప్పుడు పండిత్ నెహ్రూగారు క్షమాపణ చెప్పి వారి ఛేంబర్‌కు పోయారు. అలాంటిది మీ కన్సెంట్ లేకుండా ఇక్కడ ప్రభుత్వపరంగా ఒక సెక్రెటరీని పెడితే మాకు సమ్మతం లేదు.

మిస్టర్ స్పీకర్ :—మీకు సరైన ఇన్‌ఫర్మేషన్ ఇవ్వబడుతుంది.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు :—మీరు దీనిపై కాంప్రిహెన్సివ్ రూలింగ్ ఇవ్వాలి. రూలింగ్ ఇచ్చిన తరువాతే మిగతా ప్రొసీడింగ్స్ నడవాలి. ఇక రెండవది ప్రభుత్వం సెపరేటుగా తమకు క్షమాపణ చెప్పుకోవాలి.

శ్రీ సి. నర్సిరెడ్డి (మక్తల్) :—అధ్యక్షా, అసెంబ్లీ స్వతంత్ర ప్రతిపత్తిగల సంస్థ అని వేరే చెప్పనక్కరలేదు. అసెంబ్లీకి ప్రభుత్వం జవాబుదారీగా వుండవలసిన అవసరం ఉంది. అలా వుండాలంటే స్పీకర్‌గారిపైగాని, ఇక్కడి స్టాఫ్‌పైగానీ ఎట్టి పరిస్థితులలోనూ ప్రభుత్వ ఆధిపత్యం వుండకూడదు. కార్యదర్శిగా వున్నది కృష్ణమూర్తిగారా, వెంకటేశన్‌గారా అన్నది సమస్యకాదు. ఎవరైనా కాని అడ్మినిస్ట్రేషన్ కంట్రోల్‌లో వుంటే న్యాయం జరగడానికి సాధ్యం కాదని మనవి చేస్తున్నాను. డైమండ్ జుబ్లీ సందర్భములో లోకసభ సెక్రెటరీ జనరల్ సుభాష్ కశ్యప్ ఒక పుస్తకం వ్రాశారు. అందులోంచి చదువుతాను.

"If my Secretary were to advice me on the admissibility of the question and the admissibility of the Motion, keeping in view as to what the Prime Minister will think of his office, It think the purpose of having an independent Secretariat is lost. అని మౌలంకర్ చెప్పినట్లు వారు వ్రాశారు. నేను అనుకొనేది ఏమిటంటే మనం ఒక ప్రొసీజర్ ను అడాప్టు చేయాలి. ఒక ప్రొసీజర్ ను అడాప్టు చేస్తేనే అసెంబ్లీ ఫంక్షనింగ్ కు స్వేచ్ఛ అనేది వుంటుంది. ప్రభుత్వం అసెంబ్లీకి జవాబుదారీగా వుండవలసిన అవసరం వుంది. లేకపోతే మన ఫంక్షనింగ్ సరిగా వుండదని నా అభిప్రాయాన్ని వెలిబుచ్చుతున్నాను.

శ్రీ యం. ఓంకార్ (నర్సంపేట) :— అధ్యక్షా, గౌరవ సభాపతిగారు అంటే యావత్ సభకు సంబంధించినవారు—సభాపతి గౌరవ మర్యాదలను, సభ యొక్క గౌరవ మర్యాదలు—ఇవన్నీ ఇంటర్ లింక్డ్. ఆర్టికల్ 187 క్రింద మనకు సెపరేట్ సెక్రెటేరియట్ ఉండాలి. అంటే ఎగ్జిక్యూటివ్ గాని, జుడిషియరీగాని ఏ రకంగా ఇండిపెండెంట్ గా వుంటాయో లెజిస్లేచర్ కూడా ఇండిపెండెంట్ గా ఉండాలి. లేకపోతే దీనిపై ఎగ్జిక్యూటివ్ పెత్తనం సాగిస్తే లెజిస్లేచర్ కు వున్న స్వతంత్రత లేకుండా పోతుంది. లెజిస్లేచర్ కు సెపరేట్ సెక్రెటేరియట్ వుండాలని ఆర్టికల్ 187 (1) క్రింద నిర్దేశించబడింది. ఇక అపాయింట్ మెంట్స్, ప్రమోషన్స్, ఇతర సర్వీస్ కండిషన్స్ ను నిబద్ధీకరించడానికి ఆర్టికల్ 187 (2) క్రింద అవకాశం వుంది. ఆర్టికల్ 187 (2) క్రింద అది చేయనప్పుడు ఆర్టికల్ 187 (3) క్రింద ఒక ప్రొవిజన్ ఉంది. అదేమిటంటే గవర్నరుగారు స్పీకర్ గారితో సంప్రదించి ఇలాంటి నియామకాల విషయంలో నిర్ణయం తీసుకోవచ్చు. ఏది ఏమైనా షరతు ఏమిటంటే ఎగ్జిక్యూటివ్ ఏ సందర్భంలోనూ ఇందులో జోక్యం చేసుకోకూడదు. దానికి ఏ విధమైన అధికారం లేదు. ఈ విషయంలో 1980 లో కుప్పుస్వామిగారి జడ్జిమెంట్ ఉంది. అంతకుముందు 1976 లో అప్పటి అసెంబ్లీ కార్యదర్శి రామాచారిగారు చేసిన రూల్స్ ను కొట్టివేయడం కూడా జరిగింది. వారు చేసిన రూల్స్ జనరల్ క్లాజెస్ అట్రాక్టు అయ్యేవిధంగా, గవర్నమెంట్ ఇంటర్ వీన్ అయ్యేవిధంగా చేయడం జరిగింది కనుక అవి కొట్టివేశారు. కాని ఇప్పుడు జరుగుతున్నది ఏమిటంటే పాత నిబంధనలకు, సాంప్రదాయాలకు భిన్నంగా పోయారు. ఇదివరకు 1981 లో అయ్యపురెడ్డిగారు లెజిస్లేచర్ మినిష్టరుగా వున్న కాలములో ఈ విషయం వారి దృష్టికి తెస్తే ఎగ్జిక్యూటివ్ లెజిస్లేచర్ లో జోక్యం చేసుకొనడానికి అవకాశం లేదు అన్నారు. మాకు ఒక అధికారి మీద అభిమానం, మరొక అధికారి మీద వ్యతిరేకత లేదు. మాకు కావలసింది ఒకటే. సెక్రెటేరియట్ స్టాఫ్ కంప్లీట్ గా స్పీకర్ గారి అధీనంలోనే వుండాలంటే అన్ని హక్కులు, అన్ని అధికారాలు స్పీకర్ గారి చేతిలో వున్నప్పుడే అది సాధ్యమవుతుంది. ఇంకో విషయం బాధాకరమైంది. ఎవరినైనా తొలగిస్తే తొలగించండి, నాకు అభ్యంతరం లేదు. కాని రిటైర్ మెంట్ రూల్స్ లో ఏమి వుంది అంటే ఎవరైనా నెల మధ్యలో రిటైర్ కావలసివున్నా ఆ నెలాంతానికి ఉద్యోగంలో వున్నట్టు పరిగణించబడుతుంది. వెంకటేశన్ గారు రిటైర్ కావడానికి మరో 20 రోజుల టైం వుంది. సాంప్రదాయం ప్రకారం నెలాఖరువరకూ అతను ఉద్యోగంలో వున్నట్టు భావించవలసి వుంటుంది.

ఇది మీరు దృష్టిలో ఉంచుకొని సమగ్రమైన నిర్ణయం తీసుకోవాలి. ఈ విషయం ఇప్పుడు కాకుంటే తరువాతనైనా చెప్పండి. ఇక లెజిస్లేచర్ ఇండిపెండెన్స్‌ను కాపాడాలని కోరుతున్నాను.

8-50 గం. ఉదయం.

శ్రీ కె. ఎర్రన్నాయుడు (హరిశ్చంద్రాపురం) :—అధ్యక్షా, ఇప్పుడు లెజిస్లేచర్‌కు స్వతంత్ర ప్రతిపత్తి ఉందని మొదటినుంచి తెలిసిందే. ఇది రాజ్యాంగం ప్రసాదించినటువంటిది. అసలు విషయం నాకు తెలియడం లేదు. అసలు ఏమిటో చెప్పండి ? మీ కాన్సెంటు, వివరణ ఇస్తే తెలిసింది. పేపర్లో మీ తాలూకు వివరణ మరియు అపోజిషన్ నాయకుల వివరణ ఇచ్చింది చదివాము. కన్‌ఫ్యూజన్‌గా ఉంది దీన్ని మీరు క్లోజ్ చేస్తే బాగుంటుందని తెలియచేస్తున్నాను.

(ఇంటరప్షన్)

మిస్టర్ స్పీకర్ :— లెట్ హిం క్లియర్.........డోంట్ ఇంటరప్టు......... మాట్లాడనివ్వండి అందర్ని......

శ్రీ పి. వెంకటరావు (నూజివీడు) :—అధ్యక్షా, వారు ఏ రూలు క్రింద ఇష్యూ రెయిజ్ చేస్తున్నారు ? ఒక్కరూలు కూడా కోట్ చేయడం లేదు...... ఈ హౌసులో...

(ఇంటరప్షన్)

(తెలుగుదేశంపార్టీ గౌరవ సభ్యులు లేచి నిలబడ్డారు)

మిస్టర్ స్పీకర్ :—దయచేసి ఇంటరప్టు చేయకండి ?......

రెవిన్యూశాఖా మంత్రి (శ్రీ డి. కె. సమరసింహారెడ్డి) :—ఆర్ యు ఎలౌవింగ్ డిస్కషన్ ఆన్ దిస్

Mr. Speaker :—No.

Sri D. K. Samarasimha Reddy :—You batter close it by giving an answer from your side.

Mr. Speaker :—I will close it.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :—గౌరవనీయ సభ్యులకు మనవి· · · ·

(ఇంటరప్షన్)

మిస్టర్ స్పీకర్ :—ప్లీజ్ రెజ్యూమ్ యువర్ సీట్స్.........వారిని చెప్పనీయండి?....

శ్రీ డి. శివరామరాజు (అత్తిలి) :— మీరు క్లోజ్ చేయండి? అని చెప్పే అధికారం మంత్రిగారికి అసలు ఉందా ?...

మిస్టర్ స్పీకర్ :— హౌ కెన్ యూ ఇంటరప్టు ది మెంబర్...... నేను శ్రీ వెంకటరావుగారిని పిలిచాను- వారిని మాట్లాడనివ్వండి? వారికి అభిప్రాయం చెప్పే అధికారం ఉంది. మీరు సహకరించండి? మీరు దయచేసి కూర్చోండి......

(ఇంటరప్షన్)

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు (కుప్పం) :—మీరు రూలింగు ఇవ్వండి మేము కూర్చుంటాము...

శ్రీ డి. శివరామరాజు :—ఆ వర్డును ఎక్స్పంచ్ చేయండి?...

మిస్టర్ స్పీకర్ :—ఐ విల్ రెక్టిపై ఎవ్రి థింగ్...ప్లీజ్ రెజ్యూమ్ యువర్ సీట్స్....

(ఇంటరప్షన్)

శ్రీ పి. వెంకటరావు :— అధ్యక్షా, అసలు యీనాడు వచ్చినటువంటి ఈ అలజడికి ఇదే కారణం అని మనవి చేస్తున్నాను. కేవలం ఎగ్జిక్యూటివ్......

(ఇంటరప్షన్)

శ్రీ ఎన్. టి. రామారావు (హిందూపూర్) :—అధ్యక్షా, యీనాడు వచ్చిన వాదానికి ఇదే కారణమని మనవి చేస్తున్నాను. ఎగ్జిక్యూటివ్, లెజిస్లేచర్ యొక్క పుట్ స్టెప్స్‌లో కాలు పెట్టడం దీనికి కారణం. మీకు గౌరవం ఉంది, మాకు గౌరవం ఉంది, యీ గౌరవాన్ని కాపాడడానికి కొన్ని సాంప్రదాయాలు ఉన్నాయి. కొన్ని రాజ్యాంగబద్ధమైన అధికారాలు ఉన్నాయి. అధికారాన్ని ధిక్కరించి, సాంప్రదాయాలను కాదని చేశారు. ఈనాడు మాకు అధికారం వచ్చిందని ఎగ్జిక్యూటివ్ వారు ఇష్టం వచ్చినట్లు చేయడం వల్ల మీ గౌరవం మా గౌరవం ఆవేదన పాలు అవుతుంది. తాము నిర్వహిస్తుంటే— సభను శాశించేటట్లుగా మాట్లాడడం— ఈనాడు కేవలం......

(అధికారపార్టీ గౌరవసభ్యులనుంచి 'షేమ్ షేమ్' కేకలు)

(ఇంటరప్షన్)

వారు ఉపసంహరించుకుని యీ హౌసుయొక్క గౌరవాన్ని కాపాడాలి— క్షమాపణ చెప్పాలి— లేదా తమరు ఎక్స్పంజ్ అయినాచెయ్యాలి?— మా అందరి గౌరవాన్ని కాపాడాలని నేను సవినయంగా మనవి చేస్తున్నాను.

శ్రీ పి. వెంకటరావు :—అధ్యక్షా, మిమ్మల్ని గౌరవించే పద్ధతి ఇది మాత్రం కాదు......

(ఇంటరప్షన్)

శ్రీ కె. విద్యాధరరావు :—మీరు రూలింగు ఇవ్వండి...

(ఇంటరప్షన్)

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :—వారిని మాట్లాడనివ్వండి, వారు మాట్లాడాక నేను చెప్పుతాను.

(ఇంటరప్షన్)

శ్రీ పి. వెంకటరావు:—నో మెంబర్ హాజ్ రైటు టు స్టాప్ మై స్పీచ్... If they are really interested to respect the House, this is not the

way. We respect the Leader of Opposition, but this is not the way to respect the Speaker.

(Interruptions from Opposition Benches)

Mr. Speaker;—The Hon. Minister has only suggested as to whether there is going to be a debate. Let Mr. Venkat Rao complete his speech. వెంకట్రావుగారిని చెప్పనియ్యండి?...తరువాత మినిష్టరుగారు చెప్పతారు.

(ఇంటరప్షన్)

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :—సార్, గౌరవ సభాపతిపట్ల ఎవరికి ఎంత గౌరవం ఉందనే విషయం చర్చించవలసుకోలేదు. ఇప్పుడు జరుగుతున్న విషయాలే అర్థమవుతాయి....

(ఇంటరప్షన్)

(తెలుగుదేశంపార్టీ గౌరవ సభ్యులు లేచి నిలబడినారు)

ఏమిటండి ?....వారు మాట్లాడేది వినాలి ;....మేము చెప్పేది వినే ఓపిక వారికి లేదా ?...ఇప్పుడు ఎవరు ఎవరికి......

(ఇంటరప్షన్)

9–00 గం. ఉదయం. మిస్టర్ స్పీకర్ :—వారిని చెప్పనివ్వండి. నేను వారిని పిలిచాను. దయచేసి సభ్యులంతా కూర్చోండి. వారు చెప్పకుండా అభ్యంతరం పెట్టకండి ప్లీజ్. రఘుమారెడ్డిగారు, వారిని ఎక్స్‌ప్లెయిన్ చెయ్యనివ్వండి. If you want I will give chance. Please let him say. Don't stop him.

(ఇంటరప్షన్స్)

వారిని చెప్పనివ్వండి. వారికి చెప్పుకునే హక్కు వుంది.

శ్రీ పి. నాగేశ్వరరావు:—గౌరవనీయులైన మంత్రిగారి ఎడల మాకు గౌరవం వుంది. వారు మాట్లాడిన మొదటి వాక్యంలోనే మాకు గౌరవం లేదని చెప్పారు.

మిస్టర్ స్పీకర్:—నాగేశ్వరరావుగారు, దయచేసి వారిని కంప్లీట్ చేయనివ్వండి. మనం బిజినెస్ చేయాలి కదా. వారిని చెప్పనివ్వండి.

శ్రీ పి. నాగేశ్వరరావు :—మా హక్కులను మీరు పరిరక్షించాలి కదా. మీరు పర్మిషన్ యిచ్చారా కాదనే ప్రశ్నే లేదు. కాని వారి మొదటిమాటే మమ్ములను కించపరిచే విధంగా వుంది. చివరికి గౌరవం వుందో, లేదో అంటూ వారు కామెంట్ చేయడం వుందే, అది మంచిది కాదు.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :—అధ్యక్షా, మేము మేక్ మై సబ్‌మిషన్ సర్.

(ఇంటరప్షన్స్)

మిస్టర్ స్పీకర్ :—ఒక సెంటెన్స్‌కే అర్థం తీసుకోవద్దు

శ్రీ పి. నాగేశ్వరరావు:— వారికి గౌరవం వుంటే ఈ చర్చే వచ్చేది కాదు. వారిని విత్‌డ్రా చేసుకోమనండి.

మిస్టర్ స్పీకర్:— వారిని పూర్తి చేయనివ్వండి. ఒక్క సెంటెన్స్ చెప్పగానే అర్థంతీస్తే ఎట్లా?

శ్రీ బి. వెంకటేశ్వరరావు:— అధ్యక్షా, చిన్న సజెషన్. శాసనసభా వ్యవహారాల మంత్రి శ్రీ సమరసింహారెడ్డిగారు సీనియర్ లెజిస్లేటర్. వారు అనుభవం వున్న లాయర్ కూడా. ఆయన క్లోజ్ చేయండి' అన్న మాట సరిఅయినది కాదు. అన్నారో, లేదో రికార్డులను పరిశీలించండి. అదే విధంగా గౌరవసభ్యులు ప్రభుత్వ పక్షం కానివ్వండి, ప్రతిపక్షం కానివ్వండి. వారికి మాట్లాడే హక్కు వుంది. ఎవరిని మాట్లాడనుంటే వారు మాట్లాడతారు. మాట్లాడవలసిన అవసరం వుంటి తమరు అనుమతిస్తారు. మేము కోరేది ఒకటే. శాసనసభా వ్యవహారాల మంత్రి చాలా సహనంతో వ్యవహరించవలసి వుంటుంది. వారే లేచి దాన్ని క్లోజ్ చేయండి అన్నారు. ఆ విషయంలో తప్పు. వెంకట్రావు గారు మాట్లాడుతుంటే, మాట్లాడనివ్వకుండా అభ్యంతరం పెట్టాలనే అభిప్రాయం మాకు లేదు వారు అన్నారా? లేదా? పరిశీలించండి.

మిస్టర్ స్పీకర్:— వారిని ముందు ఎక్స్‌ప్లెయిన్ చేయనివ్వండి. వారు చెప్పేది రెండు నిమిషాలు వినండి.

శ్రీ పి. నాగేశ్వరరావు:— మేము చెప్పేది ఒకసారి వినండి. ఎవరికి గౌరవం వుంది. లేదు అనేది ప్రశ్న. వారికి గౌరవం వుంటే చర్చ వచ్చేది కాదు. వారు సమయం పాటించి మా ఎడల గౌరవం వుంచాలి. వారు అన్నమాట 'ఎవరికి గౌరవం వుందో, లేదో తెలుస్తూనే వుంది' అనడంలో దాని అర్థం ఏమిటి? It is an insinuation against the opposition in general and against us in particular.

Mr. Speaker:—Let us not draw any inference from one sentence.

Sri P. Nageshwar Rao:—Sir, the very first sentence is....

Mr. Speaker:—I request you to resume your seat. He has got a right to explain.

శ్రీ పి. నాగేశ్వరరావు:— మేము ఎవరినీ అగౌరవపరచడం లేదు.

శ్రీ మహమ్మద్ రజబ్ అలీ (సుజాతానగర్):— అధ్యక్షా, పాయింట్ ఆఫ్ క్లారిఫికేషన్.

మిస్టర్ స్పీకర్:— వారు ఎక్స్‌ప్లనేషన్ యిస్తారు. ముందుగా వారిని కంప్లీట్ చేయనివ్వండి.

శ్రీ మహమ్మద్ రజబ్ అలీ:— అధ్యక్షా, నాది పాయింట్ ఆఫ్ ఆర్డర్.

మిస్టర్ స్పీకర్ :—రజబ్ అలీగారూ, ముందుగా వారిని చెప్పనివ్వండి వారు సమాధానం చెబితే సరిపోతుంది కదా.

శ్రీ మహమ్మద్ రజబ్ అలీ :—అధ్యక్షా, వారు సుదీర్ఘమైన ఉపన్యాసం చేయదలచుకున్నారు. దాన్ని సులువు చేయడానికి నేను తమ ద్వారా పాయింట్ ఆఫ్ క్లారిఫికేషన్ అడుగుతున్నాను. అందువల్ల వారు అల్ప వ్యవధి తీసుకొని సమాధానం చెప్పడానికి వీలు వుంటుంది. మనకు వున్నటువంటి సభా గౌరవాన్ని గురించి తమకు తెలియంది కాదు. సభ్యులకు తెలియంది కాదు. లెజిస్లేచర్ సెక్రటరీ పదవిని అప్పగించే సందర్భంలో కొన్ని యిర్రెగ్యులారిటీస్ జరిగాయనేది స్పష్టంగా కనబడుతోంది. మీరు తరువాత, దాని మీద సంతకం చేయడం అనేది వుందే, 'కోడలిని వద్దని ఆత్త దానం చేయాలనుకోవడం' ఆ విధంగా వుందనేది స్పష్టంగా కనబడుతూ వుంది. దాన్ని సమర్థించుకోవడానికి మనం ప్రయత్నించవద్దు. ఇక్కడ మంత్రులు కూడా చెప్పకూడదు. జరిగిన యిర్రెగ్యులారిటీస్‌ను ఎలా క్రమబద్ధం చేయాలి? క్రమబద్ధం చేసి, ఇచ్చిన ప్రమోషన్ ఎలా నిలబెట్టుకోవాలి? ఇదంతా క్రమబద్ధంగా జరిగిందనే విషయం ప్రజలకు తేటతెల్లంగా తెలియపరచవలసిన అవసరం ఎంతయినా వుంది. ఇందులో కొంత కన్‌ఫ్యూజన్ వుంది. ఆ ట్రాప్‌లో తిరగడం వల్ల ప్రయోజనం లేదు. ఆ ట్రాప్‌లో తమరు పడకూడదు. అందులో దింపడానికి ప్రయత్నం చేయకూడదు. జరుగకూడదు అనేది మనవి చేస్తున్నాను. చీఫ్ మినిష్టర్ గారి యింటర్‌ఫియరెన్స్ ఎంతవరకు కరెక్టు? ఎంతవరకు కరెక్టు కాదు? గవర్నర్ గారు ర్యాటిఫికేషన్, మీరు సంతకం చేయడం జరిగింది. ప్రజలందరూ అనుకుంటున్నారు. అసెంబ్లీ అంటే ఏమిటి? మీకున్న ఆటానమస్ బాడీ హక్కులు ఏమిటి అనే ప్రశ్న క్రింది స్థాయి నుండి పై స్థాయి దాకా, గిరిజనులు కూడా ప్రశ్నిస్తున్నారు. మనం యిందులోనే మెసులుకోలు, మెసులుకోని ఒకరిని ఒకరు నిందించుకుంటే ప్రయోజనం ఏమిటి?

మిస్టర్ స్పీకర్ :—మినిష్టర్ గారిని సమాధానం చెప్పనివ్వండి.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి :—గౌరవసభ్యులు చెప్పింది మేము, మా సభ్యులు ఓపికతో విన్నాము. నేను చెప్పబోయేది ఓపికతో వినవలసిందిగా సవినయంగా మనవి చేస్తున్నాను. డిస్‌జాయింటెడ్‌గా యిక్కడ ఒక సెంటెన్స్, అక్కడ ఒక సెంటెన్స్ యింటర్‌ప్రిటేషన్ చేయడం, ఆ పద్ధతిలో మేము కూడా చేస్తే, అది ధర్మం కాదు.

(ఇంటరప్షన్స్)

9–10 గం. ఉ. అధ్యక్షా, నేను పాయింట్‌కు వస్తున్నాను. I am coming to it Sir మధ్యలో వాగేశ్వరరావుగారు ఇంకా కొందరు సభ్యులు ..........
I am not attributing any motives. They do not mean it I know very well about it. You go into the records, Sir. I am not quoting anything here, Sir. Does it mean that they do not have disrespect to the Chair? Who are they to dictate to me, Sir.?

Mr. Speaker :—Actually you suggested something.

Sri D. K. Samarasimha Reddy :—I had said it, Sir. I will explain it. Before that I have to make a sub-mission, Sir. వారు చెప్పిన దానిని బట్టి చూస్తే వారు నాకు అనుమతి ఇస్తున్నారా మాట్లాడడానికి అని ఇంటరప్ట్ చేస్తే, Does it not lead to the conclusion that they are dictating terms to me and violating the powers of the Speaker ? చేప్పేటప్పుడు సజెస్టివ్ ఫార్మ్‌లో చెప్పాలి. I am not justifying it. I know I am not justified. I do not mean it. But, it should not be taken as a form of any dictative manner. I am not dictating terms. I am well within my rights to say, Sir, that this House should be run according to the rules. I do not mean do dictate and I will not allow to dictate terms on the Floor of the House, Sir.

(ఇంటరప్షన్స్)

నేను ఒకటి మనవి చేశాను. తమరు డిస్కషన్ ఎలవ్ చేశారా అని అడిగాను. లేదు అంటే క్లోజ్ చేయుండి అంటే....

Mr. Speaker :—The Hon'ble Minister said that he does not mean dictating. It is only a suggestion.

(శ్రీ ఎం. రఘుమా రెడ్డి, శ్రీ పి. అశోక్ గజపతి రాజు లేచి నిలబడి మాట్లాడే ప్రయత్నం చేశారు.)

మిస్టర్ స్పీకర్ :— వెంకటరావుగారు వారి స్పీచ్ పూర్తి చేయలేదు.

శ్రీ పి. వెంకటరావు :— అధ్యక్షా, ఒక విషయం మనవి చేస్తాను. నేను ఈ సమస్య విషయంలో మాట్లాడదలచుకోలేదు. మిమ్మలిని అడిగారు. మీరు సమాధానం చెబుతారు. లేదా సంబంధిత మంత్రిగారు చెబుతారు. కొందరు ఏ రూల్ క్రింద ఈ విషయం లేవనెత్తారు అంటే అది లేకుండా దాదాపుగా క్వశ్చన్ అవర్ అంతా వృథా చేయడం జరిగింది. అందరి అమూల్యమైన సమయం వృథా అయింది. ఈ రకంగా డిక్టేట్ చేస్తాం. హౌస్ డిప్రైవ్ అవుతుంది. They cannot ride over us here. మా సమయాన్ని మీరు కాపాడాలి. ప్రతిసారి పదిమంది నిలబడి సభకు డిక్టేట్ చేసే పద్ధతి గౌరవం కాదు.

Mr. Speaker :—I request all the Members to co-operate.

శ్రీ ఎన్. టి. రామారావు :—అధ్యక్షా, సభ, సభకి ఒక గౌరవం, సభకు అధికారం, సభకు హక్కు ఉంది.

(ఇంటరప్షన్స్)

కాబట్టి సభ యొక్క హక్కు కోసం, గౌరవం కోసం మాట్లాడుతున్నాము. సభకు గౌరవం లేకపోతే ప్రశ్నోత్తరాలేమిటి ? మీరు మా గౌరవాన్ని రక్షించండి. ఎందుకు ఎగ్జిక్యూటివ్ అధికారాన్ని హస్తగతం చేసుకోడానికి ప్రయత్నిస్తున్నది. దయచేసి తమరు రూలింగ్ ఇవ్వాలి.

Mr. Speaker :—I have heard sufficiently on the subject of the appointment of new Secretary and termination of the services of the previous Secretary. Sufficient time is given. I have noted down all your points. I will look all the details also.

Sri K. Vidyadhara Rao :—Sir, he is not talking about the appoinment of the Secretary.

Mr. Speaker :—Do not abstruct the proceedings. We have got a time-bound programme. I have given chance to everybody. Let us go to the agenda.

Sri D. K. Samarasimha Reddy :—With your permission, Sir..

Mr. Speaker :—Let us not discuss it at length. Let me complete my statement. I will see that whether there is any infringement of the Cons'itution or not.

(ఇంటరప్షన్స్)

ప్లీజ్ రెస్యూం యువర్ సీట్స్. ఈ ఇష్యూ పైన ఆర్టికల్ 187 క్రింద రూల్ (2) క్రింద 'లా' చేయాలి. రూల్ 2 క్రింద శాసన సభ చట్టం చేయాలి. రూల్ 2 క్రింద చేసే వరకూ, రూల్ 8 క్రింద గవర్నరు కొన్ని రూల్స్ ఫ్రేం 19-10-1983న జి. ఓ. ఎం. ఎస్. నెం 66లో ఫ్రేం చేశారు. ఆ జి. ఓ.లో పదజాలం ఇక్కడ చర్చించడం బాగా ఉండదు. ఈ రోజు బి. ఎ. సి. ఉంది. ఆ తరువాత సుదీర్ఘంగా చర్చించవచ్చు. ఇక్కడ డిబేట్ వద్దు. దీని తరువాత ఇంకేం మాట్లాడడానికి అనుమతి ఇవ్వబడదు. బి. ఎ. సి. తరువాత జి. వో. ఆర్టికల్స్ చూపుతాము. దయచేసి నా సజెషన్ అంగీకరించండి.

శ్రీ కె. విద్యాధర రావు:—మీరు చెప్పిన జి. వో. నే వయొలేట్ అయింది.

(ఇంటరప్షన్)

మీరు కోట్ చేసిన జి. వో. నే వయొలేట్ చేశారు. జి. వో. చూడండి,

మిస్టర్ స్పీకర్ :— దయచేసి కూర్చోండి.

(Interruptions)

I cannot tolerate anybody Interrupting me when I am speaking. There is a limit to my patience. After the Business Advisory Committee meeting we cannot hide anything. I am also a party to it. I have noted every point.Ihave to answer and not the Hon'ble Chief Minister. Let us discuss it after the Business Advisory Committee meeting. If you are satisfied, then it is all right. If you are not satisfied, then it is left to your choice.

శ్రీ సి హెచ్. విద్యాసాగరరావు:—మీరు రూలింగ్ ఇస్తామని చెప్పండి. మేము కూర్చుంటాము.

(ఇంటరప్షన్స్)

Mr. Speaker;—I have to give answer and nobody else. I have to go through all the reco:ds. Mr. Omkar has mentioned som-

judgements. Please co-operate. There is no fur her discuss on. After the Business Advisory Committee those who are interested may come and discuss.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు:—ఇది చాలా ముఖ్యమైన విషయం. దీనికంటే ముఖ్యవిషయం లేదు. హౌస్ అడర్న్ చేసి చర్చించండి.

(Interruptions)

Mr. Speaker :— I am not acquainted with what has happened earlier. After the Business Advisory Committee I will see everything. Please co-operate with me. I will try to give satisfactory explanation. If you are not satisfied yet, it is left to you.

Sri K. Vidyadhara Rao:—Sir, it is a violation.

Mr. Speaker:— It is a subject fit to be discussed in my chambers and not on the Floor of the House. The Speaker's decision annot be discussed, I am not allowing any further discuission on his subject. Let me come back to the business. I appeal to you once again that this subject can be discussed in my chambers. I have noted your views. I will try to answer you after the Business Advisory Committee.

(Interruptions)

If the Chair is stating something you should not interrupt. Let us not discuss about the Officer of the Assembly who is sitting here and discharging his duties. I cannot tolerate even for a minute. You have no right to say. It is not proper on your part to interrupt. Let us discuss with the Floor Leaders after the Business Advisory Committee. A subject like this cannot be discussed on the Floor of the House abruptly. Do not obstruct the proceedings. Do not compel me to go to extremes. After the Business Advisory Committee I will fix some time and I will discuss with the Floor Leaders. I am not permitting any more discussion on this. I have noted all your points. The answer has to come from the Chair and not from the Government. If you are not prepared to understand my statement then, you do whaterver you like. But do not obstruct the proceedings. బి.ఎ.సి. మీటింగు అయిన తరువాత డీటెయిల్స్ అన్నీ చెప్పబడతాయి. ఇప్పుడే 9-20 గ. ఉదయం అబ్‌రప్ట్‌గా చెప్పవలసిన విషయం కాదు. దయచేసి కూర్చోండి. బి.ఏ.సి. అయిన తరువాత ఏ కాన్‌స్టిట్యూషన్ ప్రకారం, ఏ ఆర్టికల్ ప్రకారం జరిగిందో చూపిస్తాము. వన్ సైడ్ చెప్పారు. స్పీకర్ వైపు నుంచీ కూడా అడ్మినిస్ట్రేషన్ అయింది కాబట్టి ఎలా జరిగిందో చెబుతాము. ఇప్పుడు మాత్రం తృప్తి పడండి.

శ్రీ ఎన్.టి. రామారావు :—నేను ఒక సూచన చేస్తాను. బి ఏ.సి. అయిన తరువాత ఇక్కడ మీరు చర్చకు అవకాశం ఇవ్వాలి. ఎందుకంటే ఇదివరకు ఉన్న

ఆచారాలనూ, సంప్రదాయాలనూ కాదని చేసారు. దానికి సంబంధించిన ఎక్స్‌ప్లనేషన్ రాలేదు.

Sri D.K. Samarasimha Reddy :--As a Legislative Affairs Minister I have to make a submission on this.

శ్రీ ఎన్.టి. రామారావు :— ఇంత జరుగుతున్నా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు ఉంది. ఇది సబబు కాదు. గవర్నమెంటు తన అభిప్రాయాన్ని వెల్లడించకపోవడం శోచనీయం. తమరు సూచించినట్లు బి.ఏ.సి. అయిన తరువాత హౌసులో డిస్కస్ చేయడానికి అవకాశం ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్ :—ఫ్లోర్ లీడర్స్‌తో మాట్లాడతాము.

శ్రీ ఎన్.టి. రామారావు :—అధ్యక్షా, సమావేశాలు ప్రారంభమయిన మొదటి రోజే ఇది. ఇవ్వాళే ఆగిపోవడం లేదు. సమయం చాలా ఉంది.

మిస్టర్ స్పీకర్ :—అజెండాను పోస్ట్‌పోన్ చేయాలనే రిజల్యూషన్ పాస్ చేసారు. ఇప్పటికే నా నిర్ణయం ఇచ్చాను. దయచేసి మీరు కోఆపరేట్ చెయండి. మీకు అన్నీ చూపించబడతాయి. ఇందులో ఏమీ రహస్యం లేదు. హైడ్ చేసే అవసరం లేదు.

శ్రీ ఎన్.టి. రామారావు :—ముగింపు తమరి చేతిలో ఉంది.

శ్రీ డి.కె. సమరసింహా రెడ్డి : —ఇప్పుడు ప్రతిపక్ష నాయకులు వారు— రూల్స్ వయొలేట్ చేసారని మాట్లాడుతుంటే........

Mr. Speaker :—Let us go to the question hour.

Sri D. K. Samarasimha Reddy :— Sir, I am not going into the merits. I am not touching the subject. At least, we have followed the rules and done according to rules వారు చెబుతున్న దాని ప్రకారం రూల్స్ వయొలేట్ అయ్యాయి అంటే మేము ఎక్స్‌ప్లనేషన్ ఇవ్వాలి కదా? వాస్తవానికి జరిగినది ఏమంటే....

(తెలుగు దేశం పార్టీ గౌ. సభ్యుల నుంచి అంతరాయం)

రామారావు గారు ఇప్పటికయినా సంతోషం వ్యక్తపరచాలి. ఇప్పటికయినా రూల్సు ఫాలో అవుతున్నాము. ఇంతకు మొదట రామారావుగారు చేసిన లోపాలు, సెక్రటరి అపాయింట్‌మెంట్, ఎక్స్‌టెన్షన్ ఏ పద్ధతిలో చేసారో, గవర్నరుగారికి పంపకుండా, స్పీకర్ గారి కన్సల్టేషన్ లేకుండా ఏ విధంగా సర్క్యులేట్ చేసారో అన్నీ తెలుస్తాయి

At least we have followed the rules and done according to the rules. We have consulted the Speaker. We have sent it to the Governor. Governor is the appointing authority and the Governor has done it. What is wrong in it ? Where is the violation of the rules? ఈనాడు మొసలి కన్నీరు కారుస్తున్నారు.

(తెలుగు దేశం పార్టీ గౌ. సభ్యుల నుంచి అంతరాయం)
దీనిలో రహస్యం ఏమీ లేదు. ఇంతకు ముందు ఆ పదవి యొక్క అప్పాయింట్‌మెంటు విషయం రామారావుగారు ఎంతో బాధ పడుతూ వ్యక్తపరిచారు. వారు స్పీకర్ గారికి పంపలేదు. గవర్నరుగారికి ఫైలు పంపలేదు. వారు రూల్స్ ఫాలో కాలేదు. వారు ఇష్టం వచ్చినట్లు చేసారు.

Mr. Speaker :— It is a subject which I have to answer.

శ్రీ పి. నాగేశ్వరరావు : మంత్రిగారు ఏమి చెప్పారంటే రామారావు గారి ప్రభుత్వ హయాములో జరిగింది కాబట్టి మేము చేస్తాము అంటున్నారు.

Mr. Speaker:— Please co-operate. No further discussion on this. దీని మీద చర్చవద్దు

శ్రీ పి. నాగేశ్వర రావు :—ఏ పరిస్థితుల్లో మాత్రం ఇది పోవడానికి వీలు లేదు.

శ్రీ కె. విద్యాధర రావు :—అధ్యక్షా, లెజిస్లేటివ్ అఫైర్స్ మినిస్టరుగారు వారు ఏదో చెప్పబోతూ-ఆవేశాన్ని తగ్గించే దుకు-రామారావుగారి హయాములో రూల్స్ ప్రకారం జరగలేదు అన్నారు we are demanding it in the same way. They are in the Government. They can expose whatever irregularities have been commit ed by the Previous Government.

Sri D.K. Samarasimha Reddy:--At least they must appreciate us. They have been going at random. If they want to play this game I say that they are still new to this game.

Mr. Speaker :— I request the Hon'ble Chief Minister to speak if he wants to say any thing.

(Interruptions)

I have lready called the Hon'ble Chief Minister.

శ్రీ కె. విద్యాధర రావు :—మీరు చర్చకు అనుమతి ఇవ్వండి. ఎవరు రూల్స్ వయోలేట్ చేసారో తెలుస్తుంది.

Mr. Speaker : —The Honble Chief Minister is on his legs. Let him tell.

ముఖ్యమంత్రి (డాక్టర్ ఎం. చెన్నారెడ్డి) :—అధ్యక్షా, మీరు అటు ప్రక్క వున్నవారి మాటలు వింటూ వున్నందు వల్ల నేను ఇందాకటి నుంచి చెప్పలేదు. ఇప్పుడు ఒక విషయం చెప్పదలచుకొన్నాను. గౌరవనీయ ప్రతిపక్షనాయకులు చెప్పినా, లేక ప్రతిపక్ష సభ్యులు చెప్పినా వారి మాటతో నేను ఏకీభవిస్తాను. ఇందులో చిదంబర రహస్యం ఏమీ లేదు. మీరు బి. ఏ. సి లో శ్రమ పడకండి. ఇక్కడే ఈ విషయం చర్చకు పెట్టండి. అరగంట టైం ఇద్దాము. మా తప్పు ఉంటే మేము ఒప్పుకొనేందుకు పెలిజరెంట్ మాత్రం కాదు. మేము రూల్స్ ప్రకారం

చేసాము. మీ దగ్గరకు ఆ ఫైలు పంపిసాము. ఇది మొదటిలోనే చెబితే అయిపోతుంది లేకపోతే ఉచితం అనుకొంటే ఈనాటికి ఇది వాయిదా వేసి రేపు రాగానే రెండు ఫైల్సు మీ ముందు పెడతాము. మాకు సంపూర్ణ విశ్వాసం ఉంది. వారికి ఎంత ఉన్నదో మాకూ వారికంటే చాలా రెట్లు ఎక్కువ ఉంది. ఫైలు అందరూ చూడవచ్చు. దానిలో చిదంబర రహస్యం ఏమీ లేదు.

Mr. Speaker:— I have to say something. I have to clarify.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు :—అధ్యక్షా, మాకేమీ ఫైల్సు చూడవలసిన అవసరం లేదు. క్లారిఫికేషన్ ఇవ్వండి చాలు. You can straight-away give ruling.

Mr. Speaker :—The Hon'ble Leader of the House has sufficiently explained. Let us go to the next item of business. నేను కూడా గవర్నమెంటు కంటే ఎక్కువ ఎక్స్ప్లనేషన్ ఇవ్వవలసిన అవసరం ఉంది.

శ్రీ సిహెచ్. విద్యాసాగర రావు :—గవర్నమెంటును మీరు ఎందుకు

9–30 గ. డిఫెన్సు చేయాలి ?

ఉదయం.

మిస్టర్ స్పీకర్ :—ఇప్పుడు 358 క్వశ్చన్ తీసుకొంటాము.

(ఇంటరప్షన్)

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి :—రేపు ఫైల్స్ మీద డిస్కషన్ వుందన్నారు. రేపు రెండు ఫైల్స్ తమరికి ఇస్తే తమరు దయచేసి సమగ్రంగా స్టేట్ మెంట్ యివ్వండి. మేము ఒప్పుకొంటాము. వారు కూడా ఒప్పుకోవాలి.

శ్రీ కె. విద్యాధరరావు :—ఒక సారి సభలో పెట్టిన తరువాత చర్చకు అవకాశం . . . .

Mr. Speaker : —I have already called questions three times.

శ్రీ వై. రామకృష్ణుడు (తుని) :—క్వశ్చన్ మీద పాయింట్ అఫ్ ఆర్డర్ సార్.

Mr. Speaker : —Please co-operate Mr. Ramakrishnudu.

Sri Y. Ramakrishnudu : —I am going to speak on the system of arrangement of questions.

మిస్టర్ స్పీకర్ :—రామకృష్ణుడుగారు మా తో సహకరించండి. క్వశ్చన్స్ వున్నవి. ఏమయినా వుంటే ఛేంబర్ కు వచ్చి నాకు చెప్పండి. ఇక్కడ ఎలా రెయిజ్ చేస్తారు ?

Sri Y. Ramakrishnudu : —We are going to be deprived of the opportunity to speak in the House.

Mr. Speaker : —Please co-operate, otherwise, I have no other go except closing the House. ఎవరు కూడా వినకుంటే ఎలా ? ఏమయినా వుంటే నాకు వచ్చి చెప్పవచ్చు. కో ఆపరేట్ చేయకుంటే హౌస్ ఎలా నడుస్తుంది. Question No. 358.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :— ఇప్పుడు 9—30 గంటలు అయినది క్వశ్చన్ అవర్ అయిపోయింది. ఎలాగండి ఇప్పుడు. సింగిల్ సప్లమెంటరీస్‌తోనే పెడదామా. How are we to do with it ?

Mr. Speaker:—If the House agrees, I can take up the questions.

Sri D. K. Samarasima Reddy:—My worry is, this becomes another precedent tomorrow. సాధారణంగా రూల్స్ ప్రకారం అయితే 8-30 టు 9-30 క్వశ్చన్ అవర్. గం.9—30 తరువాత క్వశ్చన్స్ ఏవి టేక్ చేసినా ఆ క్వశ్చన్స్ సింగిల్ సప్లిమెంటరీలతో క్లోజ్ చేసే ఆచారం వున్నది, తమరు రెగ్యులర్ గా పోనిస్తామంటే సరే.

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి:-దయచేసి ఈ ప్రిసిడెంట్ మాత్రం పెట్టవద్దు. అసలు క్వశ్చన్ అవర్ కన్నా ముందు ఏమి డిస్కషన్ వచ్చినా దానిని క్వశ్చన్ అవర్ తరువాత పెట్టండి. అప్పుడు క్వశ్చన్ లోని ఇంపార్టెన్స్‌ను కాపాడినట్లు వుంటుంది.

Mr Speaker :—You are correct. Seeing the mood of the House, I permitted, otherwise I have already pointed that out. All the answers to the questions are deemed to have been placed on the Table. Let us go to the next item. I have an announcement to make.

Sri K. Prabhakara Rao (Amalapuram):—Why don't you allow atleast one supplementary?

Mr. Speaker:—Under rules, what all the questions are not answered within the prescribed time, the answers for them should be placed on the Table. I have followed that rule. Please do not raise that further.

శ్రీ కె. ఎర్రన్నాయుడు:—ఒక సారి తమరు పునరాలోచన చేయాలి. మొట్టమొదటి రోజు సమావేశము మొదలయింది. ప్రిసిడెంట్ పెట్టవద్దు. క్వశ్చన్ అవర్ లేకపోవడం ఏమీ బాగాలేదు.

Mr. Speaker:—If Hon'ble Members co-operate, everything will o according to the schedule. It is my duty to go according to the genda.

# నక్షత్రపు గుర్తుగల ప్రశ్నలు—సమాధానములు

## అంతర్ రాష్ట్ర మండలిపై రాష్ట్ర ప్రభుత్వ అభిప్రాయాలు

1—

*858—సర్వశ్రీ కె. ప్రభాకరరావు, ఎం. వి. మైసూరా రెడ్డి, (కమలాపురం):— ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) అంతర్ రాష్ట్రమండలి ఏర్పాటుపై భారత ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వ అభిప్రాయాలను అడిగిందా;

(ఆ) అయినచో, దానిపై రాష్ట్ర ప్రభుత్వం వెలిబుచ్చిన అభిప్రాయాలెవ్వి?

(అ) అవునండీ.

(ఆ) పటిష్టంగా పునర్ వ్యవస్థీకరించిన జోనలు మండళ్ళు, జాతీయాభివృద్ధి మండలి రెగ్యులరుగాను, నియతకాలికంగాను సమావేశాలు జరిపినట్లయితే వాటివల్ల అవే లక్ష్యాలను, అంటే ప్రస్తుతం ప్రతిపాదించదలచిన అంతర్ రాష్ట్ర మండలి లక్ష్యాలనే సాధించడానికి వీలవుతుంది. అంటే కేంద్ర. రాష్ట్రాల మధ్య విభేదాలను, రాష్ట్రాల మధ్య విభేదాలను పరిష్కరించడానికి వీలవుతుందని రాష్ట్ర ప్రభుత్వం అభిప్రాయ పడింది. ప్రతిపాదిత అంతర్ రాష్ట్ర మండలి వంటి లాంఛన ప్రాయ సంస్థను, రాజ్యాంగబద్ధంగా ఏర్పాటు చేసినప్పటికీ, రోజులు గడచిన కొద్దీ అది నిర్వీర్యమయిన రోజువారీ కార్యక్రమాల సంస్థగా రూపుదిద్దుకొనే అవకాశం ఉంది. అంతే కాకుండా ప్రధానమయిన జాతీయ సమస్యలకు న్యాయమయిన పరిష్కారాలు, పరిష్కారమార్గాలను కుదర్చకుండానే అలాగే వదలివేసే ప్రమాదం కూడాఉంది.

అంతర్ రాష్ట్రమండలిని ఏర్పాటు చేయవలసి వచ్చేటట్లయితే స్థాయీ సంఘాలను, సబ్ కమిటీలను ఏర్పాటు చేసే అవసరం ఉండరాదని, కార్యవిధానాలు జాతీయాభివృద్ధి మండలి, జోనలు మండళ్ళు అనుసరిస్తున్న మాదిరిగా బహిరంగంగా ఉండాలనీ రహస్యపద్ధతిలో కొనసాగించరాదని ప్రభుత్వం అభిప్రాయ పడింది. ఎందుకంటే ప్రధానమయిన జాతీయ సమస్యలు, వివాదాలను గురించి తమ నాయకుల ఆలోచనలు ఎలాఉన్నాయో తెలుసుకొనే హక్కు ప్రజలకున్నదనీ ప్రభుత్వం భావించింది.

## సెంట్రలు జైలు నుంచి ఖైదీల పరారీ

2—

*88—సర్వశ్రీ ఎ. మాధవ రెడ్డి (భువనగిరి), ‡ జనార్దన రెడ్డి (ఖైరతాబాద్):—ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా

(అ) 1989, డిశంబరు 10వ తేదీన సికిందరాబాదు సెంట్రలు జైలు నుంచి నలుగురు ఖైదీలు పరారైన విషయం వాస్తవమేనా ;

(ఆ) అయినచో, నిర్లక్ష్యానికి బాధ్యులైన వ్యక్తులెవరు, అందుపై తీసుకున్న చర్య ఏమి ?

స మా ధా న ం

(అ) లేదండి.

(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

బోరు బావుల నిర్వహణ

* 249—శ్రీ వి. రాంభూపాల్ చౌదరి (కర్నూలు):—పంచాయితీరాజ్య శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) సరియైన నిర్వహణ లేని కారణంగా రాష్ట్రంలోని బోరు బావులలో 30 శాతం బావులు పనిచేయకుండాపోయిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, వాటిని సవ్యంగా నిర్వహించుటకై తీసుకున్న చర్యలేవి?

సమాధానం

(ఎ) (బి) రాష్ట్రంలో ఒక లక్షా 56 వేలా 222 చేతి పంపులు ఉన్నాయి. వీటిలో 3 వేలా 927 పంపులకు మరమ్మతులు జరుగుతున్నాయి. కూలిపోవడం, ఎండిపోవడం వంటి కారణాలవల్ల 8 వేలా 828 పంపులను పనికిరానివిగా మూల పడటం జరిగింది. సుమారు 90 శాతం చేతిపంపులు, పనిచేసే స్థితిలో ఉన్నాయి. మెకానిక్కులు, సంచార బృందాల ద్వారా వీటి నిర్వహణను రెగ్యులరుగా చేపట్టడం జరిగింది.

పాత్రికేయులకు బచావత్ తీర్పు అమలు

4—

* 106—శ్రీ ఎస్. సంతోష్ రెడ్డి (ఆర్మూరు):—సహకార శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) పాత్రికేయులకు, పాత్రికేయులు కాని ఉద్యోగులకు బచావత్ తీర్పును, భారత ప్రభుత్వ కార్మిక మంత్రిత్వ శాఖ జారీ చేసిన 31—8—1989 తేదీ నాటి నోటిఫికేషన్ ఉత్తర్వు నెం. ఎస్.ఓ. 683 (ఇ) ప్రకారం యిచ్చిన విషయం వాస్తవమేనా;

(ఆ) వేతన మండలి సిఫారసును అమలు చేయటానికి రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా వున్నదా;

(ఇ) లేనిచో, అందుకు కారణాలేవి ?

సమాధానం

(ఏ) అవునండి.

(బి) భారతప్రభుత్వ కార్మిక మంత్రిత్వశాఖ ప్రకటించిన సిఫార్సులు చట్టబద్ధమయినవిగా అమలు చేయదగినవి.

(సి) ఈ ప్రశ్నకు తావులేదు.

## రాష్ట్ర కర్షక పరిషత్తు కొనసాగింపు

5—

*59—సర్వశ్రీ ఎం. రఘుమారెడ్డి, కె. విద్యాధరరావు, డి. శివరామరాజు, సి.హెచ్. జయరాంబాబు, కె. లక్ష్మీనారాయణ, జి. ముద్దుకృష్ణమనాయుడు:— వ్యవసాయ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) రాష్ట్ర కర్షక పరిషత్తును ఇప్పుడున్న రీతిలో కొనసాగించనున్నారా;

(ఆ) లేనిచో, అందుకు కారణాలెవ్వి;

(ఇ) రైతుల సంక్షేమం కోసం సదరు పరిషత్తుకు ఏదైనా ప్రత్యామ్నాయాన్ని ప్రభుత్వం యోచిస్తున్నదా;

(ఈ) అయినచో, తలపెట్టిన మార్పుల వివరాలెవ్వి ?

సమాధానం

(అ) (ఆ) (ఇ) (ఈ) ఈ విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉంది.

## కరీంనగర్‌లో సారాయి దుకాణాలు నడుపుట

6—

* 828-(ట)-శ్రీ డి. చిన్నమల్లయ్య (ఇందుర్తి):—పౌర సరఫరాల శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) రాడికల్స్ బెదరింపు పర్యవసానంగా కరీంనగర్ జిల్లాలోని అనేక మండలాలలో, ముఖ్యంగా ఇందుర్తి నియోజకవర్గంలో సారా కాంట్రాక్టర్లు సారాయి దుకాణాలను నడపటం లేదన్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, ఆ దుకాణాలను నడపటానికి తీసుకున్న చర్య ఏమి?

సమాధానం

(అ) కరీంనగరు జిల్లాలోని 1053 సారా దుకాణాలకుగాను 57 మంది సారా దుకాణం లైసెన్సుదారులు మాత్రమే 1990 ఫిబ్రవరి నుండి ఎట్టి సారాను తీసుకోలేదు. కాగా మిగతా లైసెన్సుదారులు ఇవ్వచూపిన ఎమ్.జి.క్యూ.ను

తీసుకొన్నారు. ఈ 57 సారా దుకాణాలకుగాను 51 దుకాణాలు ఇందుర్తి నియోజకవర్గంలోను, 6 దుకాణాలు ఇతర నియోజకవర్గాలలోను ఉన్నాయి.

(ఆ) సారా దుకాణాలకు అంతరాయం లేకుండా సాఫీగా పనిచేయడానికై రాడికల్స్ జోక్యాన్ని అదుపుచేయవలసిందిగా పోలీసు, అబ్కారీ అధికారులను ఆదేశించడమయింది.

నరసన్నపేటలో సహకార నూలు మిల్లు

* 40-సర్వశ్రీ కె. ఎర్రన్నాయుడు, జి.ఎస్.ఎస్. శివాజీ (సోంపేట):— ఆర్థిక, విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) శ్రీకాకుళం జిల్లా, నరసన్నపేట మండలంలో సహకార నూలుమిల్లు స్థాపనకై ప్రభుత్వం స్థలాన్ని సేకరించి ప్రజలనుండి వాటా ధనాన్ని వసూలు చేసిన విషయం వాస్తవమేనా,

(ఆ) అయినచో, పని ఎప్పుడు ప్రారంభిస్తారు ?

సమాధానం

(అ) అవునండీ. నూలు మిల్లును స్థాపించడానికి 12-8-1982 తేదీన ఒక సహకార సంఘం రిజిష్టరు అయ్యింది. ఈ సంఘం 26.89 ఎకరాల భూమిని సేకరించింది. విరాళాల ద్వారా వాటా మూలధనానికి గాను రూ. 14.20 లక్షలను వసూలు చేసింది.

(ఆ) దేశంలో తగినన్ని నూలు మిల్లులు ఉన్నందున కొత్త సహకార మిల్లుల ఏర్పాటుకు సంబంధించి కేంద్రప్రభుత్వ విధానంలో మార్పు చేసినందున మిల్లులను ఏర్పాటు చేసే కృషి ఫలించలేదు. కేంద్రప్రభుత్వం లైసెన్సింగు విధానాన్ని సులభతరం చేసినప్పటికీ జాతీయ సహకార అభివృద్ధి సంస్థ, భారతీయ ఆర్థిక సంస్థలు ఈ మిల్లుకు ఆర్థిక సహాయం చేయడానికి ముందుకు రాలేదు.

ఆస్పత్రి లోపలి రోగులకు ఆహారం సరఫరా

8—

* 195-సర్వశ్రీ ఎం. వి. మైసూరారెడ్డి, డి. శ్రీపాదరావు (మంథని), పి. జనార్ధనరెడ్డి, శ్రీమతి జి కుతూహలమ్మ (వేపంజరి):—రోడ్లు, భవనాల శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) ఆస్పత్రులు నడిపే వంటశాలల ద్వారా లోపలి రోగులకు ఆహారం సరఫరా చేయటానికి స్వస్తి చెప్పి, దాని స్థానంలో కాంట్రాక్టు విధానాన్ని ప్రవేశపెట్టిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, కాంట్రాక్టర్లకు విస్తరింపజేసిన సదుపాయాలెవ్వి, ఆహారం సరఫరా చేసినందుకై ఒక్కొక్క రోగికి ఛార్జి చేస్తున్న రేట్లు ఎంతెంత;

(ఇ) పాత పద్ధతిని పునరుద్ధరించటానికి ప్రభుత్వం యోచిస్తుందా ?

సమాధానం

(అ) అవునండీ. కొన్ని పెద్ద ఆసుపత్రులలో పైలట్ పథకం క్రింద నిర్వహిస్తున్నారు.

(ఆ) ఆహార పదార్థాలను సరఫరా చేసే క్యాంటీను కాంట్రాక్టర్లకు విద్యుచ్ఛక్తి నీరు, ఆహారశాల, వంటశాల మొదలయినటువంటివి, లభ్యంగా ఉన్న వటపాత్రలను ఉచితంగా సరఫరా చేస్తున్నారు. ఆహారపదార్థాలను సరఫరా చేసే కాంట్రాక్టర్లకు సాధారణ రోగికి, రోజుకు రూ. 5-00 తియ మానసిక రోగులకు రూ. 7-00 ల చొప్పున వారు సప్లయి చేసే ఆహార పదార్థాలకు నిర్ణయించడమైనది.

(ఇ) లేదండీ.

గ్రామీణ పశువుల ఆసుపత్రుల స్థాయిని పెంచుట

9—

*174—శ్రీ సి.హెచ్. రామచంద్రరావు, శ్రీమతి జి. అరుణ (చంద్రగిరి):— పశు సంవర్ధక శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) ప్రస్తుతమున్న గ్రామీణ పశువుల ఆసుపత్రుల స్థాయిని పెంచుటకు, డాక్టర్లను నియమించుటకు మరియు రాష్ట్రంలో క్రొత్తగా గ్రామీణ పశువుల ఆసుపత్రులను మంజూరు చేసి, ప్రారంభించుటకై ఏదేని ప్రతిపాదన కలదా;

(ఆ) అయినచో, స్థాయిని పెంచదలచిన గ్రామీణ పశువుల ఆసుపత్రులెన్ని; క్రొత్తగా ప్రారంభించదలచిన ఆసుపత్రులెన్ని ?

సమాధానం

(అ) అవునండి.

(ఆ) 1990-91 సంవత్సరంలో సుమారు 10 గ్రామీణ పశుగణ కేంద్రాలను, 1 క్రొత్త బహువిధ పశువైద్యశాలను ప్రారంభించాలని ప్రతిపాదించ డమయింది.

బీడీ కార్మికుల సంక్షేమ నిధి

10—

*297—శ్రీ సి.హెచ్. విద్యాసాగర రావు :— కార్మిక శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా :

(అ) బీడీ కార్మికుల సంక్షేమనిధి పేరుతో వసూలు చేసిన సొమ్మును బీడీ కార్మికుల సంక్షేమానికి ఖర్చు చేయని విషయం వాస్తవమేనా ;

(ఆ) బీడీ కార్మికుల సంక్షేమం నిమిత్తం యింతవరకు వసూలు చేసిన ఖర్చు చేసిన సొమ్ము వివరాలెవ్వి?

సమాధానం

(అ) కాదండి,

(ఆ) 1985వ సంవత్సరము నుండి 1989వ సంవత్సరము వరకు భారత ప్రభుత్వము వారు బీడీ కార్మికుల సంక్షేమ నిధి పేరుతో వసూలు చేసినది మొత్తం రూ. 5, 18, 73, 344.65 పై 1985వ సంవత్సరము నుండి 1989వ సంవత్సరం వరకు బీడీ కార్మికుల సంక్షేమం కొరకు ఖర్చు పెట్టిన సొమ్ము 1,01,12,216 రూపాయలు.

గిరిజన కార్పొరేషనులో గిట్టుబాటు ధర చెల్లింపు

11—

*712-సర్వశ్రీ డి. రాజగోపాల్, పి. రామయ్య (విడుమోలు), కుంజా బొజ్జి (భద్రాచలం), ఎస్. రాఘవరెడ్డి (నక్రికల్) :— సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా ;

(అ) గిరిజనుల నుండి కొనుగోలు చేసిన అటవీ ఉత్పత్తులకు గిరిజన కార్పొరేషన్ గిట్టుబాటు ధరను చెల్లించుటలేదను విషయం ప్రభుత్వానికి తెలియునా;

(ఆ) అయినచో, గిరిజనులకు గిట్టుబాటు ధరను చెల్లింపు జరుగునట్లు చూచుటకై తీసికొన్న చర్య లేవి?

సమాధానం

(అ) గిరిజన సహకార సంస్థ గిరిజనులకు అల్ప అటవీ ఫల సాయములకు గిట్టుబాటు ధరను చెల్లించుచున్నది.

(ఆ) ఉత్పన్నము కాదు.

## రాష్ట్రంలో మార్కెటు యార్డులు

12—

*460—సర్వశ్రీ పి. వెంకటరావు (నూజివీడు), జి. ముద్దుకృష్ణమ నాయుడు (పుత్తూరు) :— మార్కెటింగు శాఖ మంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) రాష్ట్రంలో ప్రస్తుతం పనిచేయుచున్న మార్కెటు యార్డులెన్ని ;

(ఆ) 1986-87, 87-88, 1988-89 సంవత్సరములలో మార్కెటు యార్డులకు పెస్సు రూపేణా వచ్చిన ఆదాయమెంత ;

(ఇ) 1990 ఏప్రిల్ చివరి నాటికి ఎన్ని మార్కెట్ యార్డులను ఏర్పాటు చేయు అవకాశం వున్నది;

10. a.m.

(ఈ) వ్యాపారమేమి నిర్వహించనట్టి యార్డులు రాష్ట్రంలో ఏవైనా వున్నాయా?

(ఉ) సరకుల మార్కెటింగును మెరుగుపర్చడానికి ఎక్కువ సౌకర్యములను సమకూర్చుతూ ఎక్కువ మార్కెట్ యార్డులను ఏర్పాటు చేయుటకేదేని ప్రతిపాదనలు కలవా?

సమాధానము

(అ) 166 మార్కెట్ యార్డులు పనిచేస్తున్నాయి.

(ఆ) 1986–87 రూ. 23.98 కోట్లు.

1987–88 రూ. 33.30 కోట్లు.

1988–89 రూ. 37.14 కోట్లు.

(ఇ) క్రొత్త మార్కెట్ కమిటీలను ఏర్పాటు చేసే ప్రతిపాదన ఏదీ లేదు. అయితే ప్రస్తుతం ఉన్న మార్కెట్ కమిటీల క్రింద 20 మార్కెట్ యార్డులను నిర్మించాలనే ప్రతిపాదన ఉంది.

(ఈ) ప్రతి ప్రకటిత మార్కెట్ యార్డులోను వ్యాపారం కొనసాగుతుంది. అయితే 104 మార్కెట్ యార్డులలో అన్ని సరుకులు కేంద్రీకృత వ్యాపారం ఇంకా జయప్రదం కాలేదు.

(ఉ) అవునండి.

## ప్రకటనలు

### (1) అధ్యక్షుల పేర్లు

Mr. Speaker:-"I am to announce to the House that I have nominated the following Members to the Panel of Chairmen:

1. Sri Kudupudi Prabhakara Rao
2. Smt. S. Uma Devi Venkatarama Reddy
3. Sri D. Sripada Rao
4. Sri K. Kala Venkata Rao
5. Sri K. Yerrannaidu
6. Sri G. Yadagiri Reddy."

## (2) శ్రీ ఆర్. రామయ్య, ఎమ్.ఎల్.ఎ. శ్రీ పి. జనార్ధనరెడ్డి, ఎమ్.ఎల్.ఎ.ల నిర్బంధము మరియు విడుదల గురించి.

Mr. Speaker:—"I am to announce to the House that Sri R. Ramaiah, M.L.A. was arrested at 12-30 p.m. at Adoni on 8-3-1990 in connection with stopping of Super Fast Express No. 6063 at Adoni Railway Station and released immediately on the same day."

"I am to announce to the House that Sri P. Janardhana Reddy, M.L.A., was arrested at 11.40 a.m. on 13-3-1990 infront of the Secretariat and released at 1-30 p.m. on the same day."

## సంతాప ప్రతి పాదనలు

## (1) ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీసభ్యులు శ్రీ సి హెచ్. ప్రభాకర్ రెడ్డి మృతిపట్ల సంతాపము.

మిస్టర్ స్పీకర్:— ఆంధ్ర ప్రదేశ్ మాజీ శాసన సభ్యులు శ్రీ చల్లా ప్రభాకరరెడ్డిగారి మరణం పట్ల ఈ సభవారు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియబుచ్చుతూ శోకార్తులైన వారి కుంటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియచేస్తున్నారు.

శ్రీ చల్లా ప్రభాకరరెడ్డిగారు చిత్తూరు జిల్లా, పీలేరు అసెంబ్లీ నియోజక వర్గం నుండి 1983 మరియు 1985వ సంవత్సరములలో జరిగిన ఎన్నికలలో శాసన సభ్యుడిగా ఎన్నికయ్యారు. అంతకుముందు ఆయన చల్లవారిపాలెం గ్రామాధికారిగా ఉండేవారు. ఆయన శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ సెనేట్ సభ్యులుగా, టి.టి.డి బోర్డు సభ్యులుగా, వ్యవసాయ సహకార బ్యాంకు ఛైర్మన్‌గా పని చేశారు. ఆయన గత కొద్ది రోజులుగా కాలేయ వ్యాధితో బాధపడుతూ జనవరి 23వ తేదీన మరణించారు. ఆయన వయస్సు 52 సంవత్సరములు.

## (2) ఆంధ్రప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యులు శ్రీ కాశీరాం మృతిపట్ల సంతాపము.

మిస్టర్ స్పీకర్:— ఆంధ్రప్రదేశ్ మాజీ శాసన సభ్యులు శ్రీ కాశీరాంగారి మరణం పట్ల ఈ సభవారు తమ ప్రగాఢ సంతాపాన్ని వెలిబుచ్చుతూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియజేస్తున్నారు.

శ్రీ కాశీరాంగారు ఆసిఫాబాదు నియోజకవర్గం నుండి 1952 వ సంవత్సరములో జరిగిన ఎన్నికలలో హైదారాబాదు శాసన సభకు ఎన్నికయ్యారు. ఆయన గిరిజన సంక్షేమానికి ఎంతో కృషి చేశారు. గత కొన్నాళ్ళుగా ఆయన క్షయ వ్యాధితో బాధపడుతూ ఫిబ్రవరి 18వ తేదీన మరణించారు.

## (3) ఆంధ్రప్రదేశ్ శాసన సభ మాజీ సభ్యులు శ్రీమతి మాసూమాబేగం మృతిపట్ల సంతాపము.

మిస్టర్ స్పీకర్:— ఆంధ్రప్రదేశ్ మాజీ శాసన సభ్యురాలు శ్రీమతి మాసూమాబేగం గారి మరణం పట్ల ఈ సభవారు తమ ప్రగాఢ సంతాపాన్ని వెలిబుచ్చుతూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని తెలియజేస్తున్నారు.

శ్రీమతి మాసూమాబేగం నగరంలోని షాలిబండ నియోజకవర్గం నుండి వరుసగా రెండుసార్లు శాసన సభకు ఎన్నికయ్యారు. ఆమె సాంఘిక సంక్షేమ బోర్డు చైర్మన్‌గాను, అఖిల భారత మహిళా సంఘం అధ్యక్షురాలుగానూ మరియు లేడీ హైదరీ క్లబ్ అధ్యక్షురాలిగాను వ్యవహరించారు. ఆమె శ్రీ నీలం సంజీవరెడ్డి గారి మంత్రివర్గంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిగా పని చేశారు. ఆమె మార్చి 2వ తేదీన బంజారాహిల్స్‌లోని తమ నివాసంలో పరమపదించారు. ఆమె వయస్సు 88 సంవత్సరములు.

వారి ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ రెండు నిమిషాల పాటు మౌనం పాటిద్దాం.

(సభ రెండు నిమిషములు మౌనము పాటించినది)

## రూలు—304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయములు.

### 1. 10—3—1990వ తేదీన హుస్సేన్ సాగర్‌లో బుద్ధ విగ్రహం మునకను గూర్చి :

9.40 గం ఉదయం కార్మిక, పర్యాటక శాఖా మంత్రి (శ్రీ జె. చిత్తరంజన్ దాస్):— అధ్యక్షా, వారు మాట్లాడే ముందు నేను ఒక స్టేటుమెంటును యిస్తాను. స్టేటుమెంటు యిచ్చిన తరువాత వారిని మాట్లాడమనండి.

మిస్టర్ స్పీకర్:— ఎజెండా ప్రకారము 304 మీద వారు మాట్లాడుతారు తర్వాత మీరు స్టేటుమెంటు యివ్వండి. మొదటే నాకు నోటీసు పంపి స్టేటుమెంటు పంపి వుంటే ఎజెండాలో యింక్లూడ్ అయి వుండేది. నాకు నోటీసు రాలేదు. నోటీసు రావాలి, దానితోపాటు స్టేటుమెంటు కాపి కూడా రావాలి.

శ్రీ కె. ప్రభాకరరావు (అమలాపురం) :— అధ్యక్షా, మొన్న 10వ తేదీనాడు హుస్సేన్‌సాగర్‌లో జరిగినటువంటి సంఘటన అందరికి కూడ ఎంతో బాధాకరమైనటువంటి విషయము. ఈ సందర్భములో అనేక మైనటువంటి వ్యాఖ్యానాలు పత్రికలలో వచ్చాయి. ప్రధానంగా ఎవరైతే కాంట్రాక్టరువున్నారో, వారు

ప్రీవస్ ఎక్సర్‌సైజ్ లాంచింగ్ జరిగే ముందు చేసి వుంటే బాగుండేదన్నారు. బాగా అనుభవము లేని వ్యక్తులకు ఈ కాంట్రాక్టు యిచ్చారని అనిపిస్తున్నది. కారణం ఏమంటే, 350 టన్నుల రాక్‌ను ఫ్లోటింగ్ ఫాంటూన్ మీదకు ఎక్కించడం అంటే టెక్నికల్ మేటర్. మొట్టమొదట ఎక్సర్‌సైజ్ చేసినప్పుడు 600 టన్స్ లోడ్ అఫ్ స్యాండ్ పెట్టి చేశారు. యాక్చువల్‌గా రాక్‌ను ఫాంటూన్ మీదకు ఎక్కించడానికి దీనికి చాలా తేడా వుంటుంది. ఎట్ ఎ పర్టిక్యులర్ పాయింటు అఫ్ ప్లేస్ ఒకేసారి బరువు పడడముతో వెల్డింగు జాయింట్సు బహుశః విడిపోయి వాటర్ లోపలకు వచ్చి టెక్నికల్‌గా పొరపాటు జరిగి వుంటుంది జరగకూడనటు వంటి యిన్సిడెంటు జరిగినప్పుడు— ప్రభుత్వం ఆ స్టాట్యూను తీసి సాల్వేజ్ చేసి జిబ్రాల్ట్ రాక్ మీద యిన్‌స్టాల్ చేయాలంటే— ప్రధానంగా ప్రభుత్వం తీసుకోవలసిన చర్య. నేషనల్ యింటరెస్టు, ఇంటర్నేషనల్ యింటరెస్టు వుంది. గాబట్టి ప్రపంచములో వున్న టెక్నాలజీని ఏవేల్ చేసుకోవాలి. నా అభిప్రాయము. అమెరికన్ నావీ అటువంటివి సాల్వేజ్ చేసిన సంఘటనలు వున్నవి. అమెరికన్ నావీకి సంబధించి నేను ఒక సినిమాను చూడడం జరిగింది. హోస్టు షైప్స్ వేసి సబ్మెర్జు అయిన షిప్స్‌ను సాల్వేజ్ చేసిన సంఘటనలు వున్నవి. ఇండియన్ టెక్నాలోజీయే గాకుండా ఆ రకమైనటువంటి టెక్నికల్ అసిస్టెన్సును తీసుకొని, గ్లోబల్ అసిస్టెన్సును తీసుకొని చేయాలి. దీనిని ప్రిస్టేజ్‌గా తీసుకోవాలి. పోతే యీ యిన్సిడెంటులో చనిపోయిన వారికి ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా పేమెంటు యివ్వవలసిన అవసరం వుంది. దాని గురించి చర్య తీసుకోవాలని కోరుతున్నాను. ఈ సందర్భంగా అనేకమైనటువంటి విమర్శలు, ప్రతిపక్షాలు బాధ్యతారహితమైనటువంటివి చేయడం జరిగింది. ఇది గతములో వుండిన ప్రభుత్వం చేసిన కాంట్రాక్టు ఈనాడున్న ప్రభుత్వము చేసింది కాదు. కాని పత్రికలలో దీనిని అవకాశముగా తీసుకొని లేనిపోని అపవాదులు వేసే దానికంటే కనస్ట్రిక్టివ్ సజెషన్సు యిచ్చి—హౌ టు యింప్రూవ్ ది సిట్యుయేషను అని — ప్రతిపక్షాలు తోడ్పడితే బాగుంటుంది. ఈ విషయములో ప్రభుత్వము చర్య తీసుకొని సాల్వేజ్ అపరేషన్సు ప్రారంభించడానికి గ్లోబల్ టెక్నాలోజీని వినియోగించుకొని యీ కార్యక్రమము చేపట్టాలని కోరుతున్నాను.

శ్రీ యం. ఓంకార్ :—అధ్యక్షా, ఒక దురదృష్టకరమైనటువంటి సంఘటన జరిగింది. మార్చి 10వ తేదీనాడు బుద్ధుని విగ్రహం నీటిలో మునిగిపోవడముతో యిప్పటికి పత్రికలలో వస్తున్న వార్తల ప్రకారము 8 మంది చనిపోయినారు అంటున్నారు. అనధికార వార్తలనుబట్టి యింకా ఎక్కువ మంది మరణించారని చెబుతున్నారు. వాస్తవ సంఖ్య ఎంతో తెలియడం లేదు. దీనికి కారణాలు ఏమైనప్పటికీ, వ్యాఖ్యానాలు ఏమి వున్నప్పటికి ఒకటి స్పష్టమైన విషయము. ఎంతో విజ్ఞానం పెరిగిన యీ దశలో 350 టన్నుల స్థూపాన్ని తీసుకుపోవడము అసాధ్యమైన విషయం ఏమీ కాదు. ఖచ్చితంగా టెక్నికల్ లోపం అగుపడుతున్నది.

10–8–1990వ తేదీన హుస్సేన్ సాగర్‌లో బుద్ధ విగ్రహం మునకను గురించి.

ఇది కావాలని వుద్దేశ పూర్వకంగా జరిగింది కాదు. కాని నిర్లక్ష్యం ద్వారా అనుభవం లేనితనం ద్వారా, పొరపాటు చర్య ద్వారా జరిగి వుంటుంది. ఏమి కారణం అనేది తెలుసుకోడానికి న్యాయ విచారణకు అజ్ఞాపించారు. న్యాయ విచారణ కన్నా సాంకేతిక విజ్ఞులతో జరుపవలసిన విషయం ఇది. ఏదపమైనప్పటికి, విచారణలో తేలే బాధ్యులు ఎవరైనప్పటికి ఎవరి మీద తీసుకునే చర్య ఏమి ఉన్నప్పటికి, జరిగిన సంఘటనల అన్నిరకాల ప్రజలకు బాధ కల్పించింది. ఇప్పుడు దీనినుండి బయటపడే విషయం మాట- నీటిలో మునిగిన స్థూపాన్ని బయటకు తీయడం గిట్టుబాటుగా వుంటుందా లేకపోతే కొత్తది చేయిస్తే చౌకగా వస్తుందా అనేది- యీ రెండు విషయాలను ప్రభుత్వం దృష్టిలో పెట్టుకొని ఏది వుత్తమంగా వుంటే అది చేపట్టాలి. రెండవది, చనిపోయినవారి కుటుంబాలకు చాలా హెచ్చుగా ఎక్స్‌గ్రేషియా యివ్వాలి. వారి కుటుంబాల వారికి వుద్యోగ వసతి ప్రత్యామ్నాయంగా కల్పించవలసిన అవసరం వుంది. ఇవి అన్నీ నిష్పక్షపాతంగా చేయాలి. ఈమధ్యన ప్రతిపక్ష నాయకుడు ప్రపంచములోని బౌద్ధ దేశాలకు విజ్ఞప్తి చేశారు. బుద్ధుడి మీద విశ్వాసాన్ని ప్రకటించేవారు, తాము చేయగల సహాయాన్ని చేయాలని వారు కోరారు. ఆ విజ్ఞప్తిని బలపరుస్తూ ఆ విజ్ఞప్తిని అమలు పరచాలని కోరుతున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగర రావు :—అధ్యక్షా, ఈ దుస్సంఘటనలో చాలా మంది మరణించారు. వారికి కూడ మనము సంతాపము తెలిపితే బాగుంటుందని నేను భావిస్తున్నాను. తమరు ఎప్పుడు కోరితే అప్పుడూ—ఈ దుస్సంఘటనకు బాధ్యతను ఖచ్చితంగా యీ ప్రభుత్వము స్వీకరించవలసి వుంటుంది. బుద్ధుడి విగ్రహాన్ని ప్రతిష్టాపన చేసే ముందు ప్రభుత్వపరంగా రాష్ట్ర ముఖ్యమంత్రిగారు విభిన్న ప్రకటనలు చేయడము వల్ల, సంబంధిత అధికారులు, ఎ.బి.సి. కాంట్రాక్టర్లు, ట్రాన్స్‌పోర్టు అథారిటీస్‌లలో ఒక నిర్లక్ష్య వైఖరి వ్యక్తము అయింది దాని కారణంగా యీ దుస్సంఘటన జరిగిన విషయము అందరికి తెలుసు. అన్నిటికంటే ముఖ్యమైనది, చాలా హృదయవిదారకమైన పరిస్థితి ఏమంటే, అందులో ఎంత మంది చనిపోయారో ఎవరికి తెలియని పరిస్థితి వుంది. ఎంత మంది ఆ బుద్ధుడి విగ్రహముతో బాటు పోయినారో లేబరు డిపార్టుమెంటు వద్ద గాని, పోలీసు డిపార్టుమెంటు వద్ద గాని ప్రభుత్వము వద్ద గాని లేకపోవడం చాలా విచారకరము. ఇది ఎంత దారుణ పరిస్థితి అనేది ఆలోచించండి. అక్కడికి తల్లిదండ్రులు వచ్చి మావాడు వున్నాడో లేదోనని శవం బయటకు తేలేదాకా భారముతో కుళ్లిపోతున్నారు. ప్రభుత్వపరంగా స్పష్టమైన ప్రకటన రావాలి. బుద్ధుని స్థూపము అక్కడ యిన్‌స్టాల్ చేయడానికి వెంచర్ చేయక పూర్వమే, దీనిని యిక్కడ ట్యాంక్‌బండ్ వద్ద కాదు నాగార్జునసాగర్‌లో పెడుతున్నారు, తరువాత యిక్కడనే పెడతామన్నారు. దానితోబాటు, యిది కొన్ని కోట్ల రూపాయల పథకము అని చెబుతూ, యింకొక బుద్ధ విగ్రహాన్ని నాగార్జున కొండలో పెడతామన్నారు. అట్లాగే ఒక గాంధీ బొమ్మను నౌబత్

పహాడ్ మీద పెడుతామన్నారు. పరస్పర విభిన్నమైన యీ ప్రకటనలు పరోక్షంగా కారణం కావచ్చు. ముఖ్యమంత్రిగారు స్వయంగా బాధ్యులు అని కాదు, వారికి దురుద్దేశము వుందని కాదు. కాని బుద్ధ విగ్రహము ప్రతిష్టాపనకు రాకముందే పత్రికలలో కార్టూన్స్ వచ్చాయి—బుదుడు నీటిలో మునిగి పోతున్నట్లు..........

Mr. Speaker :—Please confine to the incident only.

శ్రీ సి.హెచ్. విద్యాసాగర రావు :—ఇన్సిడెంటు పూర్వాపరాలు చెప్ప కూడదా ? I have to say all these things.

Mr. Speaker :—If every member wants to speak on his own, there is no limit. Tell a few sentences about the incident. Rule 304 pertains only to the incidents.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు :—నేను ఈ ఇన్సిడెంటు గురించే మాట్లాడుతున్నాను. 9-50 గం ఉదయం.

మిస్టర్ స్పీకర్ :— మీరు క్లుప్తంగా చెబితే మంత్రిగారు స్టేట్‌మెంటు చేస్తారు.

శ్రీ సి.హెచ్. విద్యాసాగర రావు :—ఇవన్నీ సభదృష్టికి తీసుకొని వస్తే ముఖ్యమంత్రిగారు చెబుతారు, అది ప్రజలకు కూడా తెలుస్తుంది. ఈ సంఘటన మీద జుడీషియల్ ఎంక్వరీ వేసారు. దాని టరమ్స్ ఆఫ్ రిఫరెన్సు ఏమిటో కూడా చెప్పాలని కోరుతున్నాను. ఆ ఫాంటూన్ మీద ఎంతమంది ఉన్నారో లేబరు డిపార్టుమెంటు కాని ఆ ఏరియాకు సంబంధించిన పోలీసు స్టేషనువారు కాని లిస్టు మెయిన్‌టెయిన్ చేయలేదు. ఈ సందర్భంలో ఎంతమంది అధికారులను సస్పెండు చేసారు, ఎంతమంది అధికారుల అరెస్టుకోసం క్రిమినల్ ప్రొసీడింగ్స్ ఇష్యూ చేసారు. ఆ ఫాంటూన్ మీద ఉన్నవారికి సేఫ్టీ జాకెట్సు లేవని తెలుస్తున్నది. దానికి బాధ్యులైన అధికారులమీద ఎటువంటి చర్య తీసుకొంటున్నారు ? చనిపోయినవారి కుటుంబాలకు ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా మంజూరు చేయాలి. బుద్ధ విగ్రహ ప్రతిష్టాపన సందర్భంగా మన ముఖ్యమంత్రిగారు పదిసార్లు చెప్పడం జరిగింది. ఈ విగ్రహం లేపితే కోటి రూపాయలు ఖర్చు, దించితే కోటి రూపాయలు ఖర్చు అంటున్నారు. ఈ విధంగా రాష్ట్ర ప్రభుత్వంమీద విపరీతమైన భారాన్ని గత ప్రభుత్వం తెచ్చిందని ముఖ్యమంత్రిగారు స్టేట్‌మెంట్సు చేసారు. దానిమీద క్లారిఫికేషను ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ పి. నాగేశ్వరరావు :—అధ్యక్షా, అత్యంత బాధాకరమైన సంఘటన సంభవించింది. ఈ సంఘటనలో చనిపోయినవారికి మనం విచారాన్ని, సానుభూతిని తెలియజేయాలి. ముఖ్యమంత్రిగారు ఈ దుస్సంఘటనకు సంబంధించి న్యాయ విచారణకు ఆదేశించారు, చాలా సంతోషం. దాని టరమ్స్ ఆఫ్ రిఫరెన్సు కూడా ప్రకటిస్తే బాగుంటుంది. గత ప్రభుత్వం ఈ బుద్ధపూర్ణిమ

10-3-1990వ తేదీన హుస్సేన్ సాగర్‌లో బుద్ధ విగ్రహం మునకను గురించి.

కార్యక్రమానికి రూపకల్పన చేసింది. దీనిని గురించి ముఖ్యమంత్రిగారు వివిధ స్టేట్ మెంట్సు చేసినట్లు పేపర్లలో వచ్చాయి. వాటిని ఇప్పుడు ముఖ్యమంత్రిగారి స్టేట్ మెంటుద్వారా వినాలని అనుకొంటున్నాము. నాగార్జునసాగర్ దగ్గర కూడా విగ్రహ ప్రతిష్ట చేయాలని అన్నట్లు పత్రికలలో చూసాము. దానిని గురించి కూడా ముఖ్యమంత్రిగారు తెలియజేయాలని కోరుతున్నాను. ఇప్పుడు ఈ సంఘటనలో చాలా నష్టం జరిగింది. అసలు ఈ విగ్రహ ప్రతిష్టాపనకు ఎవరు ముహూర్తం పెట్టారు? ఇంత ఖరీదైన ప్రాజక్టును-విగ్రహాన్ని ప్రతిష్టించే సందర్భంలో ఎవరికీ తెలియకుండా తెల్లవారుజామున ముహూర్తం పెట్టడానికి కారణం ఏమిటి? ఆ ఫాంటూన్‌మీద ఎంతమంది మనుషులు ఎక్కారనే విషయం అధికారులకు తెలియకపోవడం విచారకరం. ఇది కాంట్రాక్టరుకు సంబంధించిన విషయమని భావించడానికి వీలులేదు. వారు అర్ధరాత్రినుంచి నిద్ర లేకుండా పని చేస్తున్నారు. ఉదయం 9 గంటలకు అంటే 6 1/2 గంటలకే ఎందుకు తీసుకొని బయలుదేరారు? 50 గజాలు వెళ్ళిన తరువాత మునిగి పోయిందని పత్రికలలో వచ్చింది. టెక్నికల్ గా తప్పులు చేసినట్లు తెలుస్తున్నది. అందుచేత ప్రభుత్వపరంగా చర్యలు తీసుకోవలసిన ఆవసరం ఉంది. కాంట్రాక్టర్లవల్ల ఇది జరిగిందని గవర్నమెంటు చేతులు దులుపుకొనడానికి వీలులేదు. ఈ ప్రభుత్వానికి బాధ్యత ఉందనే అంశం మనం దృష్టిలో ఉంచుకోవాలి. అసలు తెల్లవారు జామున ఎవరు ముహూర్తం పెట్టారు? అప్పుడు ప్రభుత్వాధికారులు అక్కడ ఉన్నారా లేదా? అనే విషయం కూడా తెలియజేయాలి. ఈ సంఘటనలో చనిపోయినవారి కుటుంబాలకు సానుభూతిని తెలియజేస్తూ వారికి నష్టపరిహారం డిక్లేర్ చేయాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ పి. రామయ్య :—అధ్యక్షా, ఇది చాలా విషాదకరమైన, దురదృష్టకరమైన సంఘటన. బెంగుళూరులో తెలుగు మహాసభలు పెట్టి ఇక్కడ ఈ ముఖ్యమైన బుద్ధ విగ్రహ ప్రతిష్టాపన విషయంలో ప్రభుత్వం అశ్రద్ధ చేయడం జరిగింది. ఇది బాధ్యతారహితంగా జరిగిందని నా అభిప్రాయం. గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారి సమక్షంలో ఈ బుద్ధ విగ్రహాన్ని కదలిస్తే బాగుండేది. కాని వారు బెంగుళూరు తెలుగు మహాసభలకు వెళ్లారు. 350 టన్నుల బరువుగల బుద్ధ విగ్రహ ప్రతిష్టాపన విషయంలో ప్రభుత్వపరంగా తీసుకోవలసిన శ్రద్ధ తీసుకోలేదనే విషయం స్పష్టంగా తెలుస్తున్నది. అది మరుసటి రోజున పెట్టినా బాగుండేది. ఎవరికీ తెలియదు. పెట్టారు ప్రభుత్వం బాధ్యతారహితంగా ఆ కార్యక్రమం అక్కడ జరిపించిందని స్పష్టం అవుతున్నది. ఈ సంఘటనలో ఎంతమంది చనిపోయారో తెలియని పరిస్థితిలో ప్రభుత్వం ఉంది. మొత్తం 8 మందేనా చనిపోయినది? 8 మందే అయితే దానికి ఎవరు బాధ్యత వహించాలి? దీనికి ప్రభుత్వం సమాధానం చెప్పవలసిన ఆవసరం ఉంది. ప్రభుత్వం జుడిషియల్ ఎంక్వయిరీ వేసినది. కాని ఇది సాంకేతిక పరమైనది. సరే, ఈ 8 మందికి ప్రభుత్వపరంగా ఎక్స్‌గ్రేషియా

ఏమైనా ప్రకటించారా అంటే అదీ లేదు. ఇంతవరకు ప్రకటించలేదు. అది వెంటనే ప్రకటించాలి. వారి కుటుంబాలకు సహాయ సహకారాలు అందజేయాలి. ఈ బుద్ధ విగ్రహాన్ని ఎట్లాగ ప్రతిష్ఠాపన చేయాలో ఆలోచించాలని ప్రభుత్వాన్ని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ కె. చంద్రశేఖర రావు (సిద్దిపేట) :—అధ్యక్షా, గత తెలుగు దేశం ప్రభుత్వం కీర్తి ప్రతిష్టలను తీసుకొని వచ్చే విధంగా హుసేన్‌సాగర్‌లో బుద్ధ విగ్రహాన్ని ప్రతిష్ఠించుటకు రూపకల్పన చేయడం జరిగింది. కాని ఈ సందర్భంలో ఎటువంటి దుస్సంఘటన జరిగిందో ప్రజలందరికీ తెలుసు. ఈ కార్యక్రమం జరిగిన తీరుతెన్నులు పరిశీలిస్తే దానికి ఈ రాష్ట్ర ప్రభుత్వం నైతిక బాధ్యత వహించవలసి ఉంటుందని మనవిచేస్తున్నాను. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుంచి ఈ కార్యక్రమం పట్ల ముఖ్యమంత్రిగారు ఒక నిర్లక్ష్య వైఖరితో మాట్లాడడం జరుగుతున్నది. ఈ బుద్ధ విగ్రహం వేలం వేస్తే 50 కోట్ల రూపాయలు వస్తాయని ఆయన చెప్పడం దురదృష్టకరమైన విషయమని నేను సభ దృష్టికి తీసుకొని వస్తున్నాను. ముఖ్యమంత్రి ప్రకటన కారణంగా ఎడ్మినిస్ట్రేషన్‌లో దీనిపట్ల 10–00 గం.
అలసత్వ భావం, నిర్లక్ష్య భావం ఏర్పడిన కారణంగా ఈ దుర్ఘటన జరిగినట్లు ఉదయం.
గమనించాలని మనవి చేస్తున్నాను. గతంలో అప్పటి ముఖ్యమంత్రిగారు శ్రీ ఎన్. టి. రామారావుగారి సారథ్యంలో పథకానికి ఏర్పాట్లు పటిష్టంగా జరిగాయి. రాయగిరిలో ఏకశిలను కనుగొనడం, శిల్పులను నియమించి శిల్పాన్ని చెక్కించడం, అక్కడి నుంచి శిలను ఇక్కడికి ఎంతో క్రమశిక్షణతో తీసుకురావడం జరిగింది. ఉన్నతాధికారులతో—శ్రీ ఎస్.వి. ప్రసాద్, ఫైనాన్స్ సెక్రెటరీ శ్రీ సంతానం లాంటి ఉన్నతాధికారులతో కూడిన సంఘాన్ని నియమించి, ఏమి జరుగుతున్నది, ఏమి జరగాలి అని ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, అప్పటి ప్రభుత్వం పవిత్రమైన బాధ్యతగా ఈ పథకాన్ని నిర్వహించిన విషయం మనకు తెలుసు. ఈ కార్యక్రమం జరుగుతున్నప్పుడు—మన భారత జాతికిఎంతో గౌరవాన్ని తెచ్చిపెట్టే కార్యక్రమం జరుగుతున్నప్పుడు శాసన సభ్యులకు ఆహ్వానం లేదు. దీనిని బట్టి చూస్తే ప్రభుత్వానికి, ప్రభుత్వ యంత్రాంగానికి ఏవిధమైన ఆసక్తి ఉందో తెలుస్తుంది. ఇంత పెద్ద కార్యక్రమం రాజధానిలో జరుగుతుంటే శాసన సభ్యులను పిలవాలనే ఆలోచన ముఖ్యమంత్రికి గాని, టూరిజం మంత్రికి గాని, అధికారులకు గానీ ఎందుకు కలగలేదని అడుగుతున్నాను ఇది చాలా ముఖ్యమైన విషయము. బుద్ధ విగ్రహాన్ని వేలం వేస్తామని ఈ ప్రభుత్వం ఎన్నోసార్లు ప్రకటించింది—అందుకే ఈ దుర్ఘటన జరిగింది. బుద్ధుడు ప్రపంచ మానవాళికి అందించిన సందేశంలో.. ...

Mr. Speaker :—Confine your speech to the motion. Please, co-operate.

శ్రీ కె. చంద్రశేఖరరావు :-విషయానికి పరిమితమయ్యే చెపుతున్నానండి-విగ్రహాన్ని వేలం వేస్తామనడంవల్ల సెంటిమెంట్స్ హర్ట్ అయ్యాయి. బుద్ధ విగ్రహాన్ని మామూలు డబ్బుకోసం వేలం వేస్తామనడంవల్ల ఎడ్మినిస్ట్రేషన్‌లో అలసత్వం ఏర్పడింది. ఈ దుర్ఘటన జరిగిన తరువాత ముఖ్యమంత్రి, అధికారులు ప్రేక్షకులు లాగా వెళ్లారు. ప్రభాకరరావుగారు మాట్లాడుతూ కంట్రాక్టరు తప్పు అని అన్నారు. పత్రికలలో చూస్తున్నాము-ఏ. బి. సి. కంపెనీ ఎమ్. డి. సి. ఎంతమంది గుచ్చిగుచ్చి అడిగినా ఈ విషయమై దాటవేశారని. ఉదయం ఎనిమిదిన్నరకు జరగవలసిన కార్యక్రమం రెండు మూడు గంటలు ముందు ఎందుకు ప్రారంభించవలసి వచ్చింది? ప్రభుత్వం తరపున పర్యవేక్షణకు ఎవరు ఉన్నారు? ప్రభుత్వానికి ఒక కార్యక్రమం ఉందా? మాకు విశ్వాసం లేదు. ఇకముందు కూడా ప్రభుత్వం ఈ కార్యక్రమం సజావుగా నిర్వహిస్తుందనడంలో మాకు సందేహాలు ఉన్నాయి. జీబ్రాల్టర్ రాక్ మీద విగ్రహాన్ని ప్రతిష్టించడం ఒకటే కార్యక్రమం కాదు-అక్కడ పవిత్రమైన భావంతో శాంతి కాముకులైన, శాంతి ప్రియులైన....

Mr. Speaker :—Time is up,please conclude. Pleaes co-operate.

Sri K. Chandrasekhara Rao:—Sir, it is a sensitive issue.It is the most relevant thing I am telling. In another one minute I will conclude. ఆ కార్యక్రమాలన్ని జరగాలని గత ప్రభుత్వ ఆలోచన. ముఖ్యమంత్రి ప్రకటనలో ఆ బుద్ధ పూర్ణిమ ప్రాజక్టును పూర్తి చేస్తారా, నీళ్లల్లో మునిగిపోయిన విగ్రహాన్ని ఎలా తీస్తారు అన్న విషయాలు ఏమీ చెప్పలేదు ప్రభుత్వం తరపున నష్టపరిహారం కూడా ప్రకటించ లేదు. నిర్లక్ష్య వైఖరిని విడనాడి, ఈ కార్యక్రమాన్ని జరిపించి, ఈ సంఘటన ద్వారా వచ్చిన అపఖ్యాతిని తొలగించుకోవాలని కోరుతున్నాను.

డా. ఎమ్. వి. మైసూరారెడ్డి(కమలాపురం):—అధ్యక్షా, తిండికి లేదు మీసాలకు సంపెంగనూనె అన్నట్లుగా ఉంది. గ్రామాలలో త్రాగడానికి నీరు లేని సందర్భంలో కొన్ని కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి గత ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని చేపట్టింది......

శ్రీ కె. విద్యాధరరావు:— అధ్యక్షా, మీరు మమ్మల్ని సబ్జక్టు మీద మాట్లాడమని అన్నారు-వారు అలా మాట్లాడవచ్చా?

Mr Speaker:— (Looking to Dr. Mysoora Reddy) Time Please. come to the point.

డా. ఎమ్. వి. మైసూరారెడ్డి:— ఈ బుద్ధ విగ్రహాన్ని రాయగిరి నుంచి జీబ్రాల్టర్ రాక్ వరకు ట్రాన్స్ పోర్ట్ చేయడానికి ఏ. బి. సి. కంపెనీకి గత ప్రభుత్వం ఇచ్చింది. ఈ ఏ. బి. సి. కంపెనీకి దాదాపు 400 టన్నుల బరువు

ఉన్న విగ్రహాన్ని ట్రాన్స్‌పోర్ట్ చేసే సామర్థ్యం ఉందా అని పరిశీలించినప్పుడు-ఈ ఏ. బి. సి. కంపెనీ వారు కోటి, ముప్పయ్ లక్షల రూపాయలకు టెండర్ వేశారు. ఊర్మిళ కంపెనీ వారు రెండు కోట్ల డెబ్బయ్ లక్షల రూపాయలకు టెండర్ వేశారు. ఏ. బి. సి. కంపెనీ కంటే ఎక్స్‌పీరియన్స్ ఉన్న కంపెనీలు ఉండగా-కోటి ముప్పయ్ లక్షల రూపాయలకు టెండర్ వేసిన ఏ. బి. సి. కంపెనీ వారితో నెగోషియేషన్స్ జరిపి, కోటి ముప్పయ్ లక్షల రూపాయలకు బదులు కోటి డెబయ్ లక్షల రూపాయలకు పెంచి ఏ. బి. సి. కంపెనీకి ఇచ్చారు. ఏ. బి. సి. కంపెనీకి అన్‌డ్యూ ఫేవర్ ఎందుకు చూపించించారు? బుద్ధ విగ్రహం నీట పడి పోవడానికి కారణం ఏ. బి. సి. కంపెనీ-వారికి అనుభవం లేనిదే ఎందుకు ఇచ్చారు? కోటి ముప్పయ్ లక్షల రూపాయలకు టెండర్ వేస్తే నెగోషియేషన్స్ చేసి కోటి డెబయ్ లక్షల రూపాయలకు పెంచి యిచ్చారంటే ఇందులో ఏమి మతలబు ఉందో మంత్రి చెప్పాలి. ఆ కంపెనీకి ఆ పని చేయడంలో సామర్థ్యం ఉందా లేదా? ఆ కంపెనీని బ్లాక్ లిస్ట్‌లో చేర్చారా లేదా కూడా చెప్పాలి. ఎందుకు తక్కువ రేటు ఇచ్చిన వారికి ఎక్కువ ఇచ్చి పని ఎంట్రస్ట్ చేశారో కూడా మంత్రి వివరించాలని కోరుతున్నాను.

కార్మిక, ఉపాధి కల్పన, పర్యాటక శాఖ మంత్రి (శ్రీ జె. చిత్తరంజన్ దాస్) :—అధ్యక్షా, ఏకశిల బుద్ధ విగ్రహాన్ని రవాణా చేయటానికి, జిబ్రాల్టరు రాక్‌పై ప్రతిష్ఠించడానికి సంబంధించిన పనిని ఆంధ్రప్రదేశ ప్రభుత్వం మెకానికలు ఛీఫ్ ఇంజనీరుకు అప్పజెప్పింది. 10-10 గం ఉదయం

పై కార్యక్రమానికి సంబంధించి చాలా పనులు నిర్వహించవలసి ఉంది, అవేమనగా ప్రత్యేకంగా తయారుచేసిన ట్రెయిలర్లపై విగ్రహాన్ని ఎక్కించటం, రాయగిరి నుండి హైదరాబాదు వరకుగల 56 కిలోమీటర్ల దూరం తీసుకువచ్చి, హుస్సేన్‌సాగర్ సరస్సు ఒడ్డున దించడం, విగ్రహాన్ని ఇంకాచెక్కి, డ్రెస్సింగు చేసిన తర్వాత లోడింగు ట్రెయిలర్లపై ఎక్కించడం, ప్రత్యేకంగా తయారు చేయబడిన బర్జిలపై విగ్రహాన్ని, ట్రెయిలర్లపై ఎక్కించడం, హుస్సేన్‌సాగర్ ఒడ్డు నుండి జిబ్రాల్టరు రాక్ వరకూ తీసుకువెళ్ళడం, ప్రత్యేకమైన ఎక్విప్‌మెంటు హైడ్రోజాక్స్ ద్వారా విగ్రహాన్ని రాతిపైకి ఎత్తడం. ఈ పనులన్నింటికీ ప్రత్యేకమైన నిపుణత, సున్నిత కార్యక్రమ నిర్వహణ అవసరం. ఈ పనులకు శాఖీయంగా తగు వనరులు లేనందువలన అవసరమైన ప్రావీణ్యత, అన్ని పనులు నిర్వహించడానికి సాంకేతిక పరిజ్ఞానం కలిగి పూర్తి బాధ్యత వహించడానికి ఒక ఏజన్సీ అవసరమేర్పడింది.

1987, ఏప్రియలులో ముఖ్యమంత్రిగారితో జరిపిన సమావేశపు చర్చలకు అనుగుణంగా హైదరాబాదులోని సమాచారం, పౌరసంబంధాలు, సాంస్కృతిక వ్యవహారాల కమీషనరు 28-4-1987 తేదీ గల నెం. 64188/87 పొసీడింగులలో

రూలు–304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయములు:
10-3-1990వ తేదీన హుస్సేన్ సాగర్‌లో బుద్ధ విగ్రహం మునకను గురించి.

బుద్ధ విగ్రహాన్ని రవాణా చేయడానికి పిలిచే టెండర్లను మదింపు చేసి, కమీషనరు అనుమతికోసం సమర్థులను సిఫారసు చేయడానికి ఒక సాంకేతిక కమిటీని ఏర్పాటు చేశారు.

పని ప్రత్యేక స్వభావం దృష్ట్యా 27–4–1987 తేదీ నాటి టెండరు నోటీసు నెం. సి.ఇ./మెకానికల్. 4/86/87 లో కాంట్రాక్టర్లకు టెండరు నోటీసును జారీ చేయడమయింది.

టెండరు అనుసూచిలోని నియమ నిబంధనలను, కాంట్రాక్టర్లు తప్పనిసరిగా కట్టుబడి ఉండవలసి వచ్చే ప్రత్యేక షరతులను టెండరుదార్లు క్షుణ్ణంగా పరిశీలించాలని ఆ టెండరు నోటీసులో పేర్కొనడమయింది. ప్రత్యేక షరతులు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

ప్రత్యేక షరతులు:

1. హుస్సేన్‌సాగర్ చెరువులోని జిబ్రాల్టరు రాక్‌పై రవాణా చేసి, నిలబెట్టాలని ప్రతిపాదించిన బుద్ధ విగ్రహం ఏకశిల రాయి విగ్రహం 18.3 × 3.66 × 2.44 మీటర్ల సుమారు కొలతలు కలిగి ఉండి, సుమారు 450 టన్నుల బరువు వుంది. అంతే కాకుండా, ఈ రకమైన పనిని చేపట్టడం భారతదేశములో ఇదే మొట్టమొదటిసారి అందువల్ల, టెండరుదారుకు ఈ పనిని అప్పగించడానికి ముందు, వ్యయప్రయాసలతో కూడినట్టి ఈ కార్యాన్ని చేపట్టేందుకు ఆ టెండరుదారు వాస్తవంగా నైపుణ్యతను అవసరమైన యంత్రాలు, పరికరాలను కలిగి ఉన్నారా లేదా అనే విషయాలను తెలుసుకోవాలని ఈ శాఖ భావించింది. ఈ అంశాన్ని గురించి ఎటువంటి అనుమానాలకు తావులేని విధంగాను ఈ శాఖ సంతృప్తి మేరకు రుజువు పరచవలసిన బాధ్యత టెండరుదారుకు వుంది. లోగడ ఇంతే బరువు లేదా అంతకు మించిన బరువుగల యంత్రాలు, పరికరాలు లేదా ఇతర సామాగ్రులను రవాణా చేసిన పనులకు ఆధారంగా ఉండే దస్తావేజులను, ఫోటోగ్రాఫులు మొదలైన వాటిని టెండరుతోపాటు టెండరుదారు సమకూర్చవలసి వుంటుంది.

2. విగ్రహాన్ని ట్రయిలరు మీదనుండి మారుస్తున్నప్పుడుగాని, ఎక్కిస్తున్నప్పుడు గాని ఆ విగ్రహానికి ఎటువంటి నష్టం కలగకుండా ఉండేట్లు చూడడానికి అవసరమైన అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ఎంతోకాలంగా రాత్రింబవళ్ళు అనేకమంది శిల్పులను నియమించి అత్యధిక వ్యయంతో ఈ విగ్రహాన్ని సిద్ధంచేయడం జరుగుతున్నది. ఈ విగ్రహాన్ని తయారు చేయడంలో అధిక మొత్తం ఖర్చు కావడమేకాకుండా, అన్ని మతాలకు చెందిన ప్రజలు వ్యక్తంచేసిన మనోభావాలు, ఈ విగ్రహాన్ని విలువకట్టలేని అపూర్వ విగ్రహంగా రూపొందించాయి. అయితే ప్రభుత్వ ప్రయోజనాల దృష్ట్యా ఎటువంటి నష్టము లేదా హాని

జరుగకుండా తరలించడం, లోడింగు, రవాణా, అన్‌లోడింగు, విగ్రహ ప్రతిష్టాపన పూర్తి ప్రక్రియను సక్రమంగా భీమాచేయాల్సిన అవసరం ఉంది. అన్ని ప్రమాదాలకు వర్తించేవిధంగా ఏదేని జాతీయ భీమా కంపెనీ నుండి తగిన భీమా పాలసీని తీసుకోవలసిన బాధ్యత టెండరుదారుదే. ఈ భీమా పాలసీలో ప్రయోజనదారు ప్రభుత్వ శాఖ.

3. ఈ క్రింద వివరించిన కార్యక్రమం ప్రకారం పని నిర్వహించడం అవుతుంది. గనివద్ద విగ్రహాన్ని స్వాధీన పరచిన తేదీనుండి ఒక నెలలోపల ఆంధ్రప్రదేశ్ సచివాలయం వెనుకగల హుసేన్‌సాగర్ ఒడ్డుకు, రాయగిరివద్దగల గనినుండి విగ్రహాన్ని రవాణాచేసి, సురక్షితంగా అన్‌లోడ్ చేయాలి. సైటువద్ద ఈ విగ్రహాన్ని స్వాధీనంచేసిన తేదీ నుండి 2 నెలలలోపల హుస్సేన్‌సాగర్ ఒడ్డునుండి, జీబ్రాల్టర్ రాక్‌వరకు తీసుకొని వెళ్లి, జీబ్రాల్టర్ రాక్‌పైన ప్రతిష్టించాలి.

4. టెండర్‌లోని (1)వ అంశములో లోడింగ్, అన్‌లోడింగ్ ప్రదేశాలలో ర్యాంప్‌లు మొదలగువాటి ఏర్పాటుతోసహా విగ్రహాన్ని రాయగిరి గనినుండి హుస్సేన్‌సాగర్ తీరానికి రవాణాచేయడం, పనిలోని మొదటి అంశము, అలాగే విగ్రహాన్ని హుస్సేన్‌సాగర్ ఒడ్డునుండి జీబ్రాల్టర్ రాక్ వరకు రవాణా చేయడం, దానిపై విగ్రహ ప్రతిష్టాపన చేయడం పనిలోని 2వ అంశం.

5. 1వ అంశంలోని కాలపరిమితి రాయగిరి సైటువద్ద విగ్రహాన్ని స్వాధీనం చేసిన తేదీనుండి ఒక నెల అలాగే 2వ అంశానికి హుస్సేన్‌సాగర్ సైట్‌వద్ద పూర్తిచేసిన విగ్రహాన్ని స్వాధీనం చేసిన తేదీనుండి కాలపరిమితి 2 నెలలు. పై పనులను టర్న్‌కీ ప్రాతిపదికపై చేపట్టవలసి ఉంది. ఈ పనిని నిర్వహించడానికి అవసరమైన యంత్రాలు, పరికరాలు ఇతర పనిముట్లతోసహా అవసరమయిన నిపుణులను టెండరుదారు తానే ఏర్పాటుచేసుకోవాలి.

6. టెండరు షెడ్యూలులో తెలియచేసిన విగ్రహం కొలతలు, దాని బరువు రవాణా చేయాల్సిన దూరము. ఉజ్జాయింపుగా ఇచ్చినవి. టెండరుదారు విగ్రహంయొక్క కొలతలను, బరువును, రవాణాచేయాల్సిన దూరాన్ని ఖచ్చితంగా లెక్కవేసుకొన్న తర్వాతనే, అన్ని ఖర్చులను కలుపుకొని రవాణా చేయడానికి తన రేటును తెలియచేయాలి.

ఈ సంఘానికి సర్వశ్రీ డి రాజేందర్‌కుమార్ అప్పటి చీఫ్ ఇంజనీరు (ఇరిగేషను విభాగం), వి. రాఘవన్, అప్పటి చీఫ్ ఇంజనీరు (ఆర్ అండ్ బి). ఎమ్. మస్తాన్‌రావు, అప్పటి చీఫ్ ఇంజనీరు (మెకానికల్) సభ్యులుగా ఉన్నారు.

అందిన వివిధ టెండర్లను సంఘం పరిశీలించిన పిదప, బొంబాయిలోని మెసర్స్ ఎ.బి.పి ఇండియా లిమిటెడ్ వారి ఆఫర్‌ను సిఫార్సుచేసింది. ప్రభుత్వం

సంఘం చేసిన సిఫార్సులను అంగీకరించి, 15-4-1937 తేదీ ప్రధాన పరిపాలన (సి అండ్ ఐ) శాఖ ఎం. ఎస్. నెం. 496 జి. ఓ. లో ఉత్తరువులను జారీచేసింది

పై టెండరు నోటీసులో తెలియచేసిన ఒప్పందం బాండుతో ఈ క్రింది వాటితోసహా 12-8-1988 తేదీ చీఫ్ ఇంజనీరు (మెకానికల్)/డిఇఇ(ఎం)/ఎఇ) ఎం)/9581-టి/88 వాల్యూం V లో వర్కు ఆర్డరును మెస్సర్సు ఎ. బి .సి ఇండియా లిమిటెడ్ వారికి జారీచేయడం జరిగింది.

1. విగ్రహాన్ని తరలించడం, లోడుచేయడం, భూమి లేక నీటిమీద రవాణా చేయడంలోను, దించడంలోనూ, జిబ్రాల్టర్ రాక్ పై నిలబెట్టడంలోను విగ్రహానికి ఎట్టి నష్టం వాటిల్లకుండా అన్ని విధాలా జాగ్రత్త తీసుకోవాలి.

2. ఈ సంస్థ ఏదేని జాతీయం చేయబడిన భీమా కంపెనీతో రూ. 1.58 కోట్ల మేరకు (రూపాయలు ఒక కోటి యాభై ఎనిమిది లక్షలు మాత్రమే) అన్ని రకాల ప్రమాదాలను ఎదుర్కొనడానికి ఒక భీమా పాలసీని తీసుకోవాలి. ఈ భీమా పాలసీ ప్రయోజనాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సాగునీటి, ఆయకట్టు అభివృద్ధి శాఖ కార్యదర్శి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రతినిధిగా పొందగలిగి ఉండాలి.

3. ఈ సంస్థ అవసరమయిన అనుభవాన్ని, మెషనరీ, సామగ్రి, బోర్జి, ఇతర పరికరాలను, ఈ పనిని టర్న్‌కీ ప్రాతిపదిక పై నిర్వహించడానికి తన సొంత ఏర్పాట్లను చేసుకోవాలి;

ఆ విధంగా, ఒప్పందం ప్రకారం మెస్సర్సు ఎబిసి ఇండియా లిమిటెడ్ బుద్ధ విగ్రహాన్ని రాయగిరి నుండి హుస్సేన్‌సాగర్ ఒడ్డుకు, చెరువులోకి విగ్రహాన్ని రవాణా చేయడానికి, విగ్రహాన్ని జిబ్రాల్టర్ రాక్ పై అమర్చడానికి పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టంగా వర్కు ఆర్డరులో వివరించి టర్న్‌కి ప్రాతిపదికగా పనిని వారికి అప్పచెప్పడమయింది, ప్రభుత్వ నీటిపారుదల శాఖ ప్రభుత్వ ప్రయోజనాలను కాపాడేందుకు ఎబిసి ఇండియా లిమిటెడ్‌ను ఒక భీమా పాలసీని తీసుకోవాలని అంతను విధిస్తూ జాగ్రత్త వహించింది. ఆ మేరకు, ఎ.బి.సి ఇండియా లిమిటెడ్ సంస్థ రూ. 3.29 కోట్లు (దేవాదాయశాఖ తెలియజేసినట్లు విగ్రహం విలువ రూ. 1.5 కోట్లు + రవాణా ఖర్చులకుగాను రూ. 1.21 కోట్లు) ఒక భీమా పాలసీ తీసుకొన్నది. ఓరియంటల్ ఇన్సూరెన్సు కంపెనీ ప్రభుత్వాన్ని, ఎ.బి.సి ఇండియా లిమిటెడ్‌ను భీమా ప్రయోజనం పొందే టట్లు చేస్తూ రూ. 3.29 కోట్లకు ఒక పాలసీని ఇచ్చింది.

అర్హతగల నేషనల్ ఆర్కిటెక్టు శ్రీ అరుణ, ఎస్. బొంశాలే తయారుచేసిన మోడ్యులర్ బార్జికు సంబంధించిన ఫ్యాబ్రికేషన్ డ్రాయింగులను మెస్సర్స్ ఎ.బి.సి ఇండియా లిమిటెడ్ ఆతచేసింది. వీటిని అంతర్జాతీయంగా ప్రఖ్యాతి వహించిన "బ్యూరో వెరెటస్" రిజిష్టరి ఇంటర్ నేషనల్ ష్యారిన్" ఆమోదించింది

10-3-1990వ తేదీన హుస్సేన్ సాగర్‌లో బుద్ధ విగ్రహం మునకను గూర్చి

సాగునీటిశాఖకు అవసరమైన నిపుణత ఉన్న కారణంగా డిజైన్లకు, జిబ్రాల్టర్ రాక్ పై పీఠాన్ని అమర్చడానికి ప్రత్యక్ష బాధ్యత వహిస్తున్నది. ఇలాంటి విషయంలో విగ్రహాన్ని భూమిమీదను, నీటిమీదను రవాణా చేయడానికి అంత బరువుగల విగ్రహాన్ని ప్రతిష్ఠించడానికి అనుభవం లేనందున ఈ పనిని రూ. 170.98 లక్షల ఖర్చుతో మెసర్సు ఎ.బి.సి. ఇండియా లిమిటెడుకు టర్న్‌కీ ప్రతిపాదికపై అప్పగించడమయింది. ఈ కంపెనీ విగ్రహాన్ని రాయగిరి నుండి బుద్ధపూర్ణిమ ప్రాజెక్ట్ స్థలం వరకు రవాణా చేసింది. ఈ విగ్రహాన్ని సరస్సుగుండా జిబ్రాల్టరురాక్ వరకు రవాణా చేయవలసి ఉంది. ఈ కార్యం నిమిత్తం విగ్రహాన్ని తీసుకు వెళ్ళుచున్న ట్రెయిలరు స్లయిడ్ బీమ్‌ను ప్రవేశపెట్టిన తరువాత 9-3-1990 రాత్రి మాడ్యులర్ బార్జిపైకి కదిలింది. సాగునీటి శాఖ ఇద్దరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు 10-3-1990 తేదీన ఉదయం 1.00 వరకు ఆ ప్రదేశం వద్ద ఉన్నారు. మెసర్సు ఎ.బి.సి. ఇండియా లిమిటెడ్ స్థానిక ప్రాజెక్టు మేనేజరును దానిని కదిపే ముందు బార్జెనుండి బెలాస్టు చేయమని శ్రీ ముంద్రాకు వారు సలహా ఇచ్చారు. ఈ పని, అదే రోజు ఉదయం 8 గంటలకు పూర్తి అవుతుందని వారికి శ్రీ ముంద్రా తెలియ జేశారు. దురదృష్టకరమయిన మునిగి పోయిన సంఘటనకు ప్రత్యక్ష సాక్షియే కాకుండా, కంపెనీ సబ్ కండ్రాక్టరు అయిన ఒకరు జాగ్రత్తగా ఒడ్డుకు ఈదుకుంటూ వచ్చి ఉదయం 6.00 గంటలకు బార్జ్ జెట్టినుండి రాక్ వైపు కదిలిందని తెలియజేశారు. సుమారు 50మీటర్లు వెళ్ళిన తరువాత బార్జు ప్రక్కకు ఒరడం మొదలయింది. కుడివైపు నుండి నీరు ప్రవేశించడం జరిగిందని తెలియవచ్చింది. ట్రైలర్ నుండి విగ్రహంతో ఉన్న లిఫ్టింగ్ ఫ్రేమ్ బర్ట్ కుడి ప్రక్కగా నదిలోకి పడిపోయింది. ఈ సంఘటన జరిగే సమయంలో బార్జుపైన సుమారు 30 మంది ఉన్నట్లు తెలియ వచ్చింది. వారిలో ఎక్కువ మంది ఆ కంపెనీ సిబ్బంది లేదా ఆ కంపెనీ నియమించిన ఉద్యోగులు బార్జు నెమ్మదిగా పడిపోయి నందున వారిలో చాలామంది సురక్షితంగా బయట పడ్డారు. 8 మంది వ్యక్తులు కన్పించక పోయినప్పటికి, ఇంతవరకు 7 మంది మృతదేహాలను కనుగొని గుర్తించడమయింది. ఆ తరువాత మార్చి 10 వ తేదీరాత్రి ట్రయిలర్ బార్జు కూడా సరస్సులో మునిగిపోయింది,

సాగునీరు, ఆయకట్టు ప్రాంతాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి ఈ విగ్రహాన్ని వెలికి తీయడానికి సంబంధించి అన్ని కార్యక్రమాలకు సమన్వయ అధికారిగా ప్రభుత్వం నియమించింది. మృతదేహాలను, బుద్ధవిగ్రహాన్ని ఇతర ఆస్తులను వెలికి తీయడంలో ఎ. బి. సి. ఇండియా లిమిటెడుకు సహకరించడానికి వీలుగా ఇ. ఎం. ఇ, నావికాదళం, హిందూస్థాన షిప్‌యార్డు వంటి ఏజెన్సీల సహకారాన్ని కోరే విషయంలో నిర్ణయం తీసుకోవడానికి ఆయనకి అధికారం ఇవ్వడం జరిగింది. ఈ విగ్రహాన్ని వెలికితీసి తిరిగి ప్రతిష్ఠించడానికి ఆచరణయోగ్యమైన ప్రణాళికను తయారు చేయడానికి వీలుగ సైనిక, నావిక, హిందూస్తాన్ షిప్‌యార్డు, మెస్సర్స్ ఎ.బి.సి. ఇండియా లిమిటెడ్ ప్రతినిధులతో మార్చి

రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకువచ్చిన విషయములు :
10-3-1990వ తేదీన హుస్సేన్ సాగర్‌లో బుద్ధ విగ్రహం మునకను గూర్చి.

11, 12, 13, తేదీలలో కార్మిక,ఉపాధికల్పన, పర్యాటకశాఖామంత్రి అధ్యక్షతన సమావేశాలు జరిగాయి. జలాంతర వస్తువుల పునరుద్ధరణ కార్యక్రమములో నైపుణ్యముగల అనేక కంపెనీలతో కూడా చర్చించడం జరిగింది. ఆ కంపెనీలు మెస్సర్స్ ఎ.బి.సి. ఇండియా లిమిటెడుకు తమ ఆఫర్లను 20-3-1990 తేదీ నాటికి ఇవ్వగలవు. ఈ ఏజెన్సీల అంతిమ ఎంపిక ప్రభుత్వ ఆమోదానికి లోబడి ఉంటుంది. విగ్రహాన్ని వెలికితీసి తిరిగి ప్రతిష్టించే పనిని ఏ ఏజెన్సీ సమర్ధవంత ముగా నిర్వహించగలదు అనే విషయంలో ప్రభుత్వం హిందూస్థాన్ షిప్‌యార్డు సహాయాన్ని తీసుకుంటుంది.

రవాణా పరికరాలు, విగ్రహం ఏ స్థితిలో ఉన్నాయో కనుగొనడానికి నావికాదళ అధికారులు అన్వేషణా కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. విగ్రహం తలక్రిందులుగా పడివున్నదని తెలియజేసారు. అయితే విగ్రహానికి ఏదేని నష్టం జరిగిందో లేదో అనే విషయాన్ని తెలియచేయలేక పోయారు.

ఈ సంఘటనలో మరణించిన ప్రతి ఒక్కరికి రూ. 50,000 ఎక్స్ గ్రేషియాను చెల్లించడానికి మెస్సర్స్ ఎ.బి.సి. కంపెనీ అంగీకరించింది. పనివారల నష్ట పరిహార చట్టం క్రింద క్లెయిములను కోరవలెనని కూడా వారు తెలియచేస్తారు, చెల్లించే ఎక్స్‌గ్రేషియా మొత్తం ఈ చట్టం క్రింద చెల్లించబోయే నష్టపరి హారానికి అదనంగా ఉంటుంది.

హుస్సేన్‌సాగర్‌లో బుద్ధవిగ్రహం మునిగి పోవడానికి గల కారణాలను కనుగొనడానికి ముఖ్యమంత్రిగారు న్యాయవిచారణను జరపాలని ఉత్తరువులు చేశారు. ఈ క్రింది పరిశీలనాంశాలతో విచారణ జరపడానికి శ్రీ జస్టిస్ పి. ఎ. చౌదరిని నియమించారు.

1. 10-3-1990 తేదీన జరిగిన ప్రమాద ఫలితంగా హుస్సేన్‌సాగర్‌లో బుద్ధవిగ్రం, ఇతర పరికరాలు మునిగిపోవడం, సంభవించిన ప్రాణనష్టానికి దారి తీసిన పరిస్థితులను కనుగొనడం.

2. పై సంఘటనకు ఎవరేని వ్యక్తి లేదా వ్యక్తులు బాధ్యులై వుంటే వారిని గుర్తించడం.

3. పై సంఘటనకు సంబంధించి ఎవరేని అధికారి లేదా అధికారవర్గం లేదా వ్యక్తుల వల్ల ఏవేని లోపాలు జరిగివుంటే వాటిని గుర్తించడం.

4. జిబ్రాల్టర్ రాక్ వరకు విగ్రహాన్ని రవాణా చేయడానికి రవాణా కంపెనీ సామర్థ్యాన్ని క్షుణ్ణంగా పరిశీలించిన పిదపే ఆ కంపెనీని నియమించారో లేదో కనుగొనటం.

సంఘం తన నివేదికను రెండు నెలలో సమర్పిస్తుంది. న్యాయవిచారణ పూర్తి అయ్యేంత వరకు వెలికితీత కార్యక్రమాలు నిలిపి వేయరాదని వాటిని

వెంటనే నిర్వహించాలని ముఖ్యమంత్రిగారు సూచించారు. సంఘానికి ముందు ముందు ఉపయోగ పడటానికి వీలుగా కెలికితీత కార్యక్రమాలంతటిని ఫోటోలు తీయడానికి, వీడియో గ్రాఫిక్ కవరేజీకి ఏర్పాటు చేయవలసినదిగా సమాచార, పౌరసంబంధాల శాఖ డైరెక్టరును ఆదేశించడం జరిగింది.

ఐ. పి. సి. సెక్షను 304 క్రింద కేసు నమోదు చేసి, పోలీసు వారు ఏ. బి. సి. కంపెనీ ఎం. డి. శ్రీ అగర్వాల్‌ను అరెస్టు చేశారు. 10-20 గం. నేను బుద్ధ విగ్రహానికి మొత్తం ప్రాజెక్టుకు అయిన ఖర్చు వివరాలను ఈ ఉదయం. సందర్భంగా మీ ద్వారా తెలియజేస్తున్నాను. బుద్ధ విగ్రహము, పద్మపీట రవాణాకు, ప్రతిష్టాపనకు 2.5 కోట్ల రూపాయలు ఖర్చు అయింది. జీబ్రాల్టర్ రాక్ వద్ద ప్లాట్‌ఫారం నిర్మాణానికి 2.82 కోట్ల 50 వేల రూపాయలు ఖర్చు అయింది. బుద్దవిగ్రహం, పద్మపీట తయారీకి రు. 80 లక్షలు ఖర్చు అయింది. రాయగిరి నుండి హైదరాబాదుకు.........

(ఇంటరప్షన్స్)

రోడ్ల మళ్ళింపుకు రు. 37 లక్షలు ఖర్చు అయింది. జీబ్రాల్టర్ వద్ద డ్రిల్లింగుకు రు. 3.70 లక్షలు ఖర్చు అయింది. మొత్తం 5 కోట్ల 58 లక్షల 20 వేల రూపాయలు ఇప్పటి వరకు ప్రాజెక్టు మొత్తం శాంక్షన్ అయింది. దాదాపు 95 శాతం ఖర్చు అయింది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— ఇంత పెద స్టేట్‌మెంట్‌ను సభ్యులకు అంద జేయకుండా చదువుకూ పోతే మాకేమీ అరము కాలేదు. మేము అర్థము చేసు కొంటేనే కదా అడిగేదానికి వీలుండేది? మేము ఏమి క్లారిఫికేషను అడగాలి? సభ్యులు ముందుగా తెలుసుకొనేందుకు ఇట్లాంటి స్టేట్‌మెంట్ సభ ముందుంచాలి. సభముందు వుంచకుండా, ఇట్లాంటి లెంగ్తీ స్టేట్‌మెంటు ఇప్పటి వరకూ ఎప్పుడయినా చదవడం జరిగిందా అని అడుగుతున్నాను?

మిస్టర్ స్పీకర్ :— ఎవరయితే పేర్లు ఇచ్చారో వారికి కాపీలు ఇచ్చారు.

(పలువురు గౌ. సభ్యులు — కాపీలు లేవు లేవు లేవు. మాకు రాలేదు." అన్నారు)

Sri K. Vidyadhara Rao :— The Secretary is willfully misleading you. The Hon'ble Minister has replied and the copy of that statement is not circulated to us. This itself shows the negligence of the Officers. They are not cared to circulate a copy of the statement to the Members. This itself shows what respect they have got for this Institution. దయచేసి మమ్ములను కాపాడకపోతే—మాకు కాపీలు సప్లయి చేయకుండా ఈ విధంగా మంత్రులు చదువుకుంటూపోతే సభను నిరర్థకము......

Mr. Speaker :—Under the Rules, I cannot compel the Minister to furnish a copy of the statement he made but whenever a lengthy statement is made, a copy of such statement will be circulated to the members.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి :—కాపీలు అందజేయకుండా ఈ విధంగా చదివితే మాకు అన్యాయం జరుగుతుంది. వారేమో చదువుతూ పోతున్నారు. మేము ఏమి అడిగేది? కాపీలు లేవు.

మిస్టర్ స్పీకర్ :—లెంగ్తీ స్టేట్‌మెంట్ వున్నప్పుడు కాపీలు ఇమ్మని చెప్పాము.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి :—టేబుల్ మీద కాపీలు పెట్టిన తరువాతనే చదవాలి.

మిస్టర్ స్పీకర్ :—నేను తెలుసుకుంటాను.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి :—గౌరవ సభ్యులు కోరినట్లుగా..నేను మొదటనే చెప్పాను, ఈ రోజు టైం లేనందువల్ల, కాపీలు కొద్దిగా వున్నందువల్ల ఒకరిద్దరికి ఇవ్వడం జరిగింది. భవిష్యత్తులో కాపీలను ఖచ్చితంగా సభ్యులందరకు ఇస్తామని మనవి చేస్తున్నాను.......

(ఇంటరప్షన్)

శ్రీ ఎస్. యతిరాజారావు (చెన్నూర్) :—మాకు అర్థము కాకుండా వుంది. తమరు, నేను ఇక్కడ 20 సంవత్సరాల నుండి వుంటున్నాము. ఇలాంటి పద్ధతి ఎప్పుడూ జరగలేదు. వారు చదువుతూ వుంటే మాకు అర్థము కాకుండా వుంది.

(ఇంటరప్షన్)

మిస్టర్ స్పీకర్ :—రాఘవరెడ్డి గారు అదే పాయింట్ అడిగారు. సమరసింహారెడ్డి గారు కాపీలను అందరకు ఇస్తామని అన్నారు. కూర్చోండి.

10-30 గం. ఉదయం Sri K. Vidyadhara Rao:—Mr. Speaker, Sir, I would like to ask four questions and I request clarification on all the four. పత్రికలలో స్టేట్‌మెంట్ వచ్చింది. 1-30 గంటల వరకూ సంబంధించిన అధికారులు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించి, ఉదయం 9.30 గంటలకు తరలిస్తారు కాబట్టి, మేమందరం, ఇండ్లకు వెళ్ళిపోయాము. 5.30 గంటలకే తరలింపు మొదలైంది, అందువల్ల మేము అక్కడ లేమని ఒక స్టేట్‌మెంట్ ఇచ్చారు. దానికి క్లారిఫికేషన్ ఇవ్వాలని మంత్రి గారిని కోరుతున్నాను. Have the Government and its Officers cross examined and cross checked the project report submitted by the Transport Corporation for transhipping the Buddha Statue from the present site to Rock of Gibralter in Hussainsagar?

2. Mnay technical persons like (Retd.) Admiral Bindra, Kohli, Raghavan, Raja Rao expressed their apprehension that there was technical flaw in the transportation, as sufficient motors were not commissioned to bale out water. అని చెప్పారు. మరి అది బేసిక్ అవసరం. వాటర్ బేలౌట్ చేయవలసిన సింపుల్ టెక్నికల్ పాయింటు గమనించని ఇంజనీర్సు పైన ఏమి చర్య తీసుకున్నారు? ఎంతమందిని సస్పెండు చేశారు. అన్ని విషయాలు ఈ సభలో తెలియపరచాలి. బ్లాక్ లిస్టు అయిన కంపెనీకి టెండరు ఇచ్చారు అన్నారు. బ్లాక్ లిస్టు అయిన కంపెనీకి టెండరు ఇస్తే వీరికి మూడు నెలలనుంచి అవకాశం ఉంది కదా దానిని కేన్సిల్ చేసి వేరే కంపెనీకి ఎందుకు టెండరు ఇవ్వలేదు?

శ్రీ కె. ఎర్రన్నాయుడు :—ఎ.బి.సి. కంపెనీకి ఇంతకుముందు ఇంత పెద్ద ప్రోజెక్టులను ఏమైనా చేపట్టి చేసిందా? లేదా? తీసుకోకపోయినట్లయితే ఇంతకు ముందు ఏమీ ప్రోజెక్టులను తీసుకోని కంపెనీకి ఎందుకు టెండరు ఇచ్చారు? ఈ అంశం పరిశీలించలేదా? దీనికి వివరణ కావాలి.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి (కర్నూలు): —గత ప్రభుత్వం దీనిని ఎ.బి.సి. కంపెనీకి ఇచ్చేప్పుడు మన ఇంజనీర్సు కూడ రికమెండు చేశారు అంటున్నారు. మరి టెక్నికల్ నో హౌ లేని ఎ.బి.సి. కంపెనీకి ఇవ్వడం వల్ల ఈ దుర్ఘటన జరిగింది. ఎ.బి.సి. కంపెనీవారు రోడ్డు కంట్రాక్టర్సు మాత్రమే. అటువంటప్పుడు గత ప్రభుత్వం దీనికి గ్లోబల్ టెండర్సు ఎందుకు ఇన్వైట్ చేయలేదు? ఎ.బి.సి. కంపెనీలో ఉన్న ఇంజనీర్సు కోఆర్డినేషన్ లేదు. ఎందుకు లేదో మంత్రిగారు వివరణ ఇవ్వాలి. ఇంత మోడరన్ టెక్నాలజీ ఉంటూ కూడ ఇటువంటి దుర్ఘటన జరిగింది. దీనికి తక్షణం ఏమి చర్యలు తీసుకుంటున్నారు? శ్రీ ఎన్.టి. రామారావుగారు వేరే దేశాలకు కూడ అప్పీల్ చేశారు. మరి ఇతర దేశాల నుంచి ఏదైనా స్పందన వచ్చిందా?

శ్రీ పి. జనార్ధన్ రెడ్డి (ఖైరతాబాద్):— బుద్ధ విగ్రహం రవాణా చేసేప్పుడు దాని పైన వెళ్ళిన వారు ఎంత మంది ఉన్నారు? వారితో గవర్నమెంటు డిపార్టుమెంట్లకు సంబంధించిన వారు ఎంత మంది, ఎ.బి.సి. కంపెనీకి సంబంధించిన వారు ఎంత మంది, ప్రయివేటు కంట్రాక్టర్సుకి సంబంధించిన వారు ఎంతమంది? వాళ్ళందరకు ఈత వచ్చునా లేదా అనేది ఏమైనా చెకప్ చేశారా? వారందరు ఈత రానందువల్ల చని పోయారు. మొట్టమొదటనే వారికి ఈత వచ్చునో రాదో ఎందుకు చూసుకోలేదు? చనిపోయిన వారి కుటుంబాలకు ఏమి ఎక్స్‌గ్రేషియా ఇస్తారు? లక్ష రూపాయల చొప్పున ఇవ్వాలి.

شری محمد امان اللہ خان :— جناب اسپیکر صاحب - سابق حکومت نے بدھا مجسمہ کو حسین ساگر میں بٹھانے کے تعلق سے جو فیصلہ کی تھی اس کو نئی گورنمنٹ کے چیف منسٹر ڈاکٹر ایم چنا ریڈی صاحب نے کہا کہ بدھ کو بٹھانے کے تعلق سے عوام کی رائے لونگا اور یہ بھی کہا کہ اس بدھا ک

ناگر جنا ساگر میں بٹھایا جائیگا - لیکن کیا پریشر آیا که عوام کی رائے معلوم کرے بغیر هی سابقه حکومت کے فیصله پر قائم رهے- دوسری بات یه هے که بدها کا جو مجسمه هے یه ایک مذهبی معامله هے - حکومت اتنے مسائل سے گذر رهی هے بالخصوص آپ نے ایک وهائیٹ پیپر شائع کیا تھا که ۱۳ سو کوور روپیه کا خساره هے - سابقه حکومت نے اس بدها بدها پر ۲ کروڑ روپیه خرچ کردی تھی آپ بھی مجبور تھے - میں آپ سے یه پوچھنا چاهتا هوں که شہر کے اتنے گمبھیر مسائل هیں- یہاں غریب لوگوں کو کھانے کیلئے کھانا نہیں هے - اے بی سی کو جو کنٹرا کٹ دیا گیا تھا اسمیں کچھ گڑبڑی تھی تو آپ کی حکومت نے کیوں اس کنٹرا کٹ کو ختم نہیں کیا - لوگ اس حادثه میں مر گئے ان لوگوں کی جانیں چلی گئی وه تو آ نہیں سکتی- ان لوگوں کے مرنے والے ورثاؤں کر ۰ ۰ لاکھ روپیے دے رهے هیں - بدها مجسمه کو بنانے کیلئے ۶ کروڑ روپیه خرچ کیا گیا - ان مرنے والے لوگوں کو کم از کم ۰ لاکھ روپیه ایکس گریشیه دیا جاناچاهیئے تاکه ان لوگوں کے بیویاں اور بچے اپنی زندگی گزار سکیں-

శ్రీ సి. నర్సిరెడ్డి :— ఇది చాల దురదృష్టకరమైన సంఘటన. ఈ సందర్భంలో నాకు కొన్ని క్లారిఫికేషన్సు కావాలి అది ట్రాన్సుపోర్టు చేసేప్పుడు ఈ ప్రభుత్వము వారు ఎవరి ఆధ్వర్యంలో ఈ పనిని ప్రారంభించారు? అది ఎవరి సూపర్ విజన్‌లో జరిగింది. గవర్నమెంటువారి తరపున ఈ బాధ్యతను ఎవరు వహించారు? ఆ అఫీసర్లు సూపర్ విజన్ చేసేప్పుడు దానికి విధించబడిన షరతులను అన్నిటిని పూరించినారా? లేదా? ఇవి అన్ని ఎవరు చూసివారు? చూడడంలో ఏమైనా లోపము జరిగిందా? వారు ఇచ్చిన స్టేటుమెంటులో ఈ విషయాలు ఎక్కడా లేవు సూపర్ విజన్‌లో లోటు ఏమైనా జరిగితే ఆ ఆఫీసర్ల పైన ఏమి చర్య తీసుకున్నారు? మేము అడిగిన వాటికి మంత్రిగారు వివరణ ఇవ్వాలి. వారు ఒక్కొక్కరికి అడిగిన వాటికి అన్నిటికి సమాధానం చెప్పాలని కోరుతున్నాను. ఖచ్చితమైన సమాధానం చెప్పమనండి.

మిస్టర్ స్పీకర్ :— నోట్ చేసుకుంటున్నారు, చెపుతారు.

10-40 గం. శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్ :—ట్రాన్స్‌లేషన్ రావడం లేదు.

ఉ

شری محمد امان الله خان :— جناب اسپیکر صاحب - ٹرانسلیشن نہیں کر رها هے -

مسٹر اسپیکر :— اردو سے تلگو اور تلگو سے اردو کیلئے لوگوں کو لیئے هیں ان لوگوں کو ٹریننگ دے رهے هیں - آپ دیکھ سکتے هیں -

Sri D.K. Samarasimha Reddy.—One submission Sir. The matter has been referred for judicial enquiry and the name of a Judge has also been announced. Let the enquiry not be prejudiced.

శ్రీ సి. నర్సిరెడ్డి :—ఎవరి సూపర్‌విజన్‌లో జరిగిందని అడిగాము.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—మంత్రిగారు పెద్ద లెంగ్తీ స్టేట్‌మెంట్ ఇచ్చారు. కాని అందులో ఎక్కడా నర్సిరెడ్డిగారు అడిగిన దానికి వివరణ లేదు. అక్కడ విగ్రహం తరలించేటప్పుడు ప్రభుత్వం తరపున ఎవ్వరైనా ఉన్నారా అనేది అడగడం జరిగింది. రెండవది, అసలు చనిపోయిన వారు ఎనిమిది మందేనా? ఎనిమిదా లేక పదహారా అని కూడా చెప్పలేని దిక్కులేని పరిస్థితి ఏమిటి? ఎనిమిది మందే చనిపోయారా? అసలు దానిమీదకు ఎంతమంది ఎక్కారు, వారు ఎవరు? వారికి పరిహారం ప్రభుత్వం చెల్లించాలా లేక ఎ. బి. సి. కంపెనీ చెల్లించాలా? బాధ్యత ఎవరిది. వారికి వారే టెండరు ఇచ్చుకున్నారా ఈ విగ్రహం తరలింపుకు? ఏదో సెనగలు తిని చేయి కడుక్కున్నట్లు సమాధానం చెపితే ఎట్లాగ? ఏదో నేను చెప్పాను నా పని అయిపోయింది అంటే ఎట్లాగ? ఇది సీరియస్‌గా ఉండవలసిన విషయం. మొత్తం ప్రపంచములోనే ప్రాతినిధ్యం కలిగిన ఒక విగ్రహం తరలింపు, ప్రతిష్ఠాపనకు సంబంధించినది. మీరు ఒకవేళ ఇది పోయిన ప్రభుత్వమే చేసింది, అసలు మాకు సంబంధము లేదంటే, అదయినా చెప్పండి. సీరియస్‌గా తీసుకోవలసిన విషయం. దీని ప్రారంభోత్సవ సమయంలో ముఖ్యమంత్రిగారు చాలా వివరాలు, చాలా విషయాలు చెప్పారు. వారికి చాలా భక్తిభావం ఉన్నట్లు చెప్పడం జరిగింది. ఇది చాలా బాగుంది. అంతకు ముందు టాంక్‌బండ్ మీద విగ్రహాలు అమ్ముకుంటే రు. 200 కోట్లు వస్తుందని చెప్పి తరువాత ఈ విగ్రహాలవల్ల హైదరాబాదుకే అందము వచ్చిందని చెప్పారు. ఇటువంటి విగ్రహాన్ని తరలించేటప్పుడు ఎందుకు జాగ్రత్తలు తీసుకోలేదు. దీనిపైన ఇప్పుడు ఉన్న పరిస్థితి ఏమిటి? మంత్రిగారు వివరణ ఎవరైనా వ్రాసి ఇస్తే చదువుతారు ఏమో కాని రెండు మాటలు చెప్పే దానికి నోచుకోలేదు.

శ్రీ ఎ. మాధవరెడ్డి:— గౌరవ సభ్యులు ఈ సంఘటన గురించి ఎంతో బాధతో, ఆవేదనతో చెప్పారు......

శ్రీ ఎన్. టి. రామారావు :—గౌరవనీయ సభకు నేను తమ ద్వారా మనవి చేస్తున్నాను. ఎంతో విజ్ఞతతో మన సంస్కృతి వికాసానికి, విలువకట్టలేని మన ధర్మానికి ఉదాహరణగా, గుర్తుగా ఏర్పరిచారు. అంతే తప్ప ప్రతి దానికి విలువ కట్టలేము, హేళనగా మాట్లాడలేము. మనల్ని మనమే అవహేళన చేసు కోవద్దు అని దయచేసి అందరికి తమద్వారా హృదయపూర్వకంగా బాధతో, దుఃఖాశ్రువులతో మనవి చేస్తున్నాను.

(ఇంటరప్షన్స్)

అధ్యక్షా, ఇదే విధానమైతే ప్రజల సంస్కృతి, ప్రజల ధర్మరక్షణ, ప్రజల ప్రాతి నిధ్యాన్ని గౌరవించే పద్ధతి అయితే వారిని బుద్ధ విగ్రహాన్ని నీళ్ళలోనే పారవేయ మనండి, పాతిపెట్టమనండి, మాకు ఏమీ అక్కరలేదు. ఎందుకు ఈ అవహేళన

జరుగుతోంది గౌరవనీయ సభ్యులకు ? నేను తమరిని అడుగుతున్నాను. దయచేసి మన్నించేయాలి. నన్ను వెళ్లిపొమ్మంటే వెళ్లిపోతాను నేను. ఐ విల్ వాకౌట్. ఎందుకు ఈ విధంగా అని నేను తమరిని అడుగుతున్నాను.

శ్రీ టి. జీవన్‌రెడ్డి (జగిత్యాల) :— గౌరవనీయ ప్రతిపక్షనాయకులు స్పీకర్ గారిని చేతి వేలితో చూపుతున్నారు. ఇది సభా మర్యాద కాదు.

శ్రీ ఎన్. టి. రామారావు :— నేను బాధను వ్యక్తం చేస్తున్నాను.

శ్రీ టి. జీవన్‌రెడ్డి : — ఇది ప్లాట్‌ఫారమ్ కాదు డ్రమటిక్ ఏక్షన్ చేయుడానికి. సభలో మాట్లాడేటప్పుడు స్పీకర్ గారిని ఉద్దేశించి చేయెత్తి చూపించడం ఎంత సమంజసంగా ఉంటుందో ఆలోచించండి.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎన్. టి. రామారావు :— ఏమిటిది ?

Sri T. Jeevan Reddy :—This is not the way. You cannot show your hand to the Speaker.

Mr. Speaker :—I request the Leader of the Opposition to please resume seat. Let me first bring the House to order.

శ్రీ కె. విద్యాధరరావు :— సెంటిమెంటల్‌గా వారు చెపుతూ ఉంటే హేళనగా మాట్లాడడం అవగాహన లేకుండా ......

మిస్టర్ స్పీకర్ : — రామారావుగారు దయచేసి కూర్చోండి.

శ్రీ ఎన్. టి. రామారావు :— లేదు. నా ఆత్మాభిమానం దెబ్బతిన్నది, నా ప్రాతినిధ్యం దెబ్బతిన్నది, నా ధర్మం దెబ్బతిన్నది. నేను ఈ సభలో అవహేళన చేయబడ్డాను కాబట్టి నేను ఈ సభలో ఉండను, నేను వెళ్లిపోతున్నాను.

(సభ నుంచి నిష్క్రమించారు)

Sri K. Vidyadhara Rao:—It is most obnoxious – therefore, I walk out.

(At this stage all Telugu Desam Hon. Members staged a walk out)

శ్రీ పి. నాగేశ్వరరావు:— ఇది దురదృష్టకరమైన ఘటన. ఎందుకంటే అందరం ఆవేదన చెందాము. ముఖ్యమంత్రిగారు తెలుగు మహాసభలకు బెంగుళూరు వెళ్ళి విగ్రహం మునిగిపోయిందని, మనము బాధ్యులమని వెంటనే హెలికాఫ్టర్‌లో ఇక్కడికి వచ్చారు. డిస్కషన్ జరుగుతూ ఉన్నప్పుడు ఆవేదన చెందవచ్చు కాని పరస్పరం అవహేళనలు చేసుకోడానికి వీలులేదు. లెజిస్లేటివ్ ఎఫైయిర్స్ మంత్రిగారు కాస్త భవిష్యత్తులో అటూ ఇటూ సంధానం చేసి

దయచేసి ఇటువంటి మూమెంట్స్ రాకుండా చూడాలి. దురదృష్టవశాత్తు అనవసరంగా వచ్చాయి. అవహేళనలు చేసుకోవచ్చు కాని ఈ అంశం మీద జరగకూడదని నా అభిమతం.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి:—ఒక్క మనవి. నాగేశ్వరరావుగారు వ్యక్తపరచిన అభిప్రాయముతో పరిపూర్ణంగా ఏకీభవిస్తూ మాకు ఎవరినీ అవహేళన చేసే ఉద్దేశం లేదని మనవి చేస్తున్నాను. మా సభ్యులకు అసలు ఆ ఉద్దేశమే లేదు. ముఖ్యమంత్రిగారు లేచి జవాబు చెప్పడానికి సిద్ధమవుతున్నప్పుడు అపోజిషన్ లీడర్‌గారు మీరు బుద్ధ విగ్రహాన్ని కావలసి వస్తే పాతిపెట్టుకోండని వారు ఉద్రేకముతో చెపుతున్నప్పుడు మా సభ్యులు కాస్త స్పందించారు తప్ప అవహేళన చేయాలన్న ఉద్దేశమే లేదు.

శ్రీ పి. నాగేశ్వరరావు:—ఒకవేళ ఆయన తొందరపడితే మనము పరస్పరం తొందరపడతామా ?

మిస్టర్ స్పీకర్:—నేను మళ్ళా మిమ్ములను పిలుస్తాను.

డా. ఎమ్. చెన్నారెడ్డి:—గౌరవనీయులైన అసెంబ్లీ ఎఫైయిర్స్ మంత్రిగారు చెప్పినట్లు ప్రతిపక్షనాయకులను, మరెవరిని అవహేళన పరిచే ఉద్దేశం ఈ హవుస్‌లో ఈ ప్రక్కన ఉండే వారికి, మరెవరికి లేదని స్పష్టపరుస్తున్నాను. గౌరవనీయ ప్రతిపక్ష నాయకులు చాలా తీవ్రమైన పదజాలం వాడారు. మేము దానిపైన తమతో ఆక్షేపణ చేయవచ్చు. 'పాతిపెట్టాలి' అనే మాట అన్‌పార్లమెంటరీ అని నేను మీకో మనవి చేస్తున్నాను. మా ఉద్దేశం అది కాదు. గౌరవనీయ బి.జె.పి. నాయకులు కాని ఇంకా ఇతర నాయకులు కాని చెప్పిన విషయాలు — కార్టూను వచ్చినందుకు విగ్రహం పడిపోయినట్లుగా చెప్పారు. గవర్నమెంట్ ప్రెస్‌లో కార్టూన్స్ వేయరు, తమకు తెలుసు. ఏది ఏమి జరిగినా అమానుల్లాఖాన్‌గారు ఉన్నారు. ప్రజలను కన్‌సల్ట్ చేయలేదు. ఈ సమస్య ఉంది ముందుకు పోతే ఇది, వెనక్కు పోతే ఇది. రెండున్నర కోట్ల రూపాయలు పెట్టి ఇది అక్కడ లేపితే—కష్టం అనే మాట చెప్పడం కాదు. అయితే ఇప్పుడు అంతా తయారై వచ్చిన తరువాత ఇది జరిగింది. నేను 10.50 గం. ఆ వివరాల్లోకి పోదలచుకోలేదు. ప్రతిపక్ష సభ్యులు చాలా మంది బయట ఉదయం చెప్పడం కన్నా వారు ఇక్కడ ఏమేమి చెప్పారో మీరు అంగీకరిస్తే హౌస్ అంగీకరిస్తే ఈ ప్రొసీడింగ్స్ అన్నీ కమిషన్ ముందుకు పంపిస్తాము. వారు విచారణచేసి ఏమినిర్ణయం చేసినా దానికి మేము బాధ్యులము అని మనవి చేస్తున్నాను.

(అధికారపక్ష గౌరవ సభ్యులనుంచిచప్పట్లు)

మిస్టర్ స్పీకర్ (గౌరవ ముఖ్యమంత్రిగారిని ఉద్దేశించి):— ఇది కంపెనీ వారి సూపర్ విజన్‌లో జరిగిందా లేక ప్రభుత్వ సూపర్ విజన్‌లో జరిగిందా అని గౌరవ సభ్యులు అడిగారు.

డాక్టర్ యం. చెన్నారెడ్డి:—అది చాలా సబబైన పాయింట్. ఎగ్రిమెంట్ ప్రకారం అక్కడినుంచి ఇక్కడికి, ఇక్కడినుంచి జీబ్రాల్టర్‌కు చేర్చడం కంపెనీకి ఒప్పజెప్పాం. వారు చేస్తున్నప్పుడు ప్రభుత్వాధికారులు కొందరు వారి సలహాలను ఇవ్వడం జరిగింది. 9 వ తేదీ రాత్రి గం. 1-15 నిమిషములవరకు అంటే ఇంగ్లీషు లెక్క ప్రకారం 10 వ తేదీ 1.10 ఎ.ఎం. వరకు అధికారులు అక్కడే వున్నారు. ఆ అధికారులు స్టేట్‌మెంట్ ఇచ్చిన మాట నిజమే. వారు ఏమని స్టేట్‌మెంట్ ఇచ్చారంటే మేము ఉదయం 9-00 గంటలకు, 8-30 గంటలకు పని మొదలు పెడదామని అనుకొన్నామని అన్నారు. అయితే దానికి బదులు ఐదున్నరకే కదిలించడం జరిగింది. అయితే అదికదిలించడానికి ముహూర్తమనీ, ముఖ్యమంత్రి గారు అక్కడలేరని, గౌరవ సభ్యులు ఎవరినీ పిలువలేదనీ అన్నారు. అది ముహూర్తమూ కాదు. ప్రతిష్ఠాపనా కాదు. Just taking this statue up to the Gibralter rock. ఇది ఒక ప్రొసీజర్‌గానే జరిగింది—అక్కడినుంచి రాయిని కదిలించడం. ఇక్కడ ఎంతమంది మాజీ ముఖ్యమంత్రులు వున్నారో నాకు తెలియదు కానీ—This is just one of the procedures and nothing more and nothing less. యాక్చ్యువల్‌గా మేము బుద్ధ పూర్ణమినాడు ప్రతిష్ట చేయాలనుకున్నాం. రామారావుగారిని పిలిపించాలా లేక సెంట్రల్ నుంచి ఉప ప్రధానమంత్రిని పిలవాలా అని ఆలోచిస్తున్న సందర్భం ఇది. నేను రామారావు గారితో మనవి చేసేది ఏమిటంటే వారితో నాకు అభిప్రాయ బేధాలున్నా విగ్రహం విషయంలో మాత్రం రామారావుగారే బాధ్యులు, వారు ఎంతో కష్టపడ్డారు, దానికి ఒక స్వరూపం ఇచ్చారు అనే మాట చెప్పాను. ఐ హేవ్ కంగ్రాట్యులేటెడ్ హిమ్ కాబట్టి అప్పటికైనా, ఇప్పుడుగానీ వారి ఫీలింగ్స్ హర్ట్ చేసే క్వశ్చన్ లేనేలేదు. దానికి ముహూర్తం వచ్చిననాడు గౌరవ సభ్యులందరినీ వారి కన్వీనియన్స్‌నుబట్టి తప్పకుండా పిలవాలనుకున్నాం. దానిని పాతిపెట్టము. ఆ విగ్రహానికి ఇంజూరీ జరగకపోతే దానిని ప్రతిష్ఠించడం జరుగుతుందని నేను పత్రికలలో స్టేట్‌మెంట్ ఇచ్చాను. బహుశ కొందరు గౌరవ సభ్యులు అది గమనించినట్టు ఉంది. ఆనాడు రాత్రి 1-00 గంటవరకు ఇంజనీర్స్ వుండి మరునాడు ఉదయం 9-00 గంటలకు వచ్చి ఈ కార్యక్రమం చేద్దామని చెప్పి వెళ్ళిపోయారు. ఇది ఎవరి తప్పో మీరు, నేనూ, హౌస్ చెపితే బాగుండదు జుడిషియల్ కమిషన్‌కు అప్పజెప్పాము. ఆ విషయం కూడా వారే చెపితే బాగుంటుంది. మనం ప్రీగెస్ చేసి బహుశ ఇది కంపెనీ వారి తప్పు లేక ఇంజనీర్స్ కేర్‌లెస్ లేక ప్రభుత్వం కేర్‌లెస్ అని అపాదిస్తే అది ప్రీజడ్జిమెంట్ అవుతుంది. అధ్యక్షా, తనకు జుడిషియరిలో అనుభవం వుంది. కాబట్టి నేను మీతో మనవి చేసేది proceedings with all the feelings that was expressed will be passed on to the Commissioner to give their findings.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు:—అధ్యక్షా, మాకు అవకాశం ఇస్తామన్నారు. మా పార్టీనుంచి క్లారిఫికేషన్ అడిగే హక్కు లేదా?

10-3-1989వ తేదీన హుస్సేన్ సాగర్‌లో
బుద్ధ విగ్రహం మునకను గూర్చి.

మిస్టర్ స్పీకర్ :—మీకు అన్ని హక్కులు ఉన్నాయి. కాదనడంలేదు. అయితే కోఆపరేషన్ ఇచ్చే బాధ్యత కూడా ఉంది. ప్రతిదానికి కోపానికి వచ్చి చైర్‌ను త్రెటెన్ చేస్తోంటే అసెంబ్లీ నడవదు. ఇప్పటికి 11 అవుతోంది. 11 గంటలకు బి. ఏ. సి. ఉంది. ముఖ్యమంత్రి గారు సమాధానం ఇచ్చారు.

శ్రీ సిహెచ్. విద్యాసాగర్ రావు :— మా హక్కుగురించి చెప్పు కొంటున్నాము. చెప్పుకోనేందుకు నాకు ఒక అవకాశం ఇవ్వకపోతే ఎట్లా?

మిస్టర్ స్పీకర్ :— ప్రతి గౌరవ సభ్యుడి టోన్ అండ్ టెనార్ చూస్తే ఈ అసెంబ్లీ నడవడమే కష్టతరమవుతోంది. మీరు మొదలు ఉపన్యాసం ఇచ్చారు. క్లారిఫికేషన్‌కు చాలామందికి ఛాన్స్ ఇచ్చాము. ముఖ్యమంత్రిగారు సమాధానం చెప్పారు. ఇంకో 304 వుంది. బిజినెస్ నడవకపోతే మీకు ప్రతిష్టనా చెప్పండి. నాగేశ్వరరావుగారూ, మీకు రెండుసార్లు ఛాన్స్ ఇచ్చాను.

శ్రీ పి. నాగేశ్వరరావు :— ఇవ్వలేదు. నేను మాట్లాడుతుంటే వారు లేచారు.

మిస్టర్ స్పీకర్ (శ్రీ సిహెచ్. విద్యాసాగర్ రావుగారిని ఉద్దేశించి) :— మీరు వినే మూడ్‌లో లేరు. అడగండి.

శ్రీ సిహెచ్. విద్యాసాగర్ రావు :— ముఖ్యమంత్రిగారు చెప్పిన విషయంతో మేము ఏకీభవిస్తాం వారు జుడిషియల్ ఎంక్వయిరీకి ఆర్డర్ ఇచ్చారు. దాని టర్మ్స్ ఆఫ్ రెఫరెన్స్ ఏమిటో చెపితే మేము సప్లిమెంటరీ అడిగే అవకాశం వుండదు. మంత్రిగారు మాకు అర్థం కాకుండా చాలా చాకచక్యంగా చాలా సుదీర్ఘమైన స్టేట్‌మెంట్ చదివారు. అందుకు వారికి ధన్యవాదాలు తెలుపు తున్నాను. జుడిషియల్ ఎంక్వయిరీకి ఆర్డర్ చేశాక ప్రభుత్వం ఒక అధికారిని అరెస్ట్ చేసి విడుదల చేయడం జరిగింది. జుడిషియల్ ఎంక్వయిరీకి అలాగే ఏ.బి.సి. సంస్థకు చెందని కొన్ని కార్యక్రమాలు వున్నాయి. కొందరు వ్యక్తులు చనిపోయారు, దానికి బాధ్యులు ఎవరనేది చూడాలి. లేబర్ డిపార్టుమెంట్‌కు సంబంధం వుంటుంది, పోలీస్ డిపార్టుమెంట్‌కు సంబంధం వుంటుంది. అలాంటప్పుడు ప్రభుత్వపరంగా ఏమి చర్యలు తీసుకోన్నారు? జుడిషియల్ ఎంక్వయిరీ వేశాం కదా అని శవాలను బయటకు తీయకుండా మానివేయం కదా? ఈ పరిస్థితులలో ప్రభుత్వం వారిపై ఏమి చర్య తీసుకొంటుంది? జుడిషియల్ ఎంక్వయిరీ వేశాం కాబట్టి ఇది సబ్‌జుడిస్ అని చెప్పి ఒక సుదీర్ఘమైన స్టేట్‌మెంట్ ఇచ్చి కూర్చుంటే ఏమి అర్థం అవుతుంది? అన్నింటికంటే ముఖ్యంగా విగ్రహాన్ని తీయిస్తున్నారో లేదో ముఖ్యమంత్రిగారిని ఒక్క మాట చెప్పమనండి.

మిస్టర్ స్పీకర్ :— ప్లీజ్ కోఆపరేట్.

28–2–1990వ తేదీన మెదక్ జిల్లా, పటాన్ చెరువు మండలం, చిట్కుల్ గ్రామం వద్ద పటోడియా నూలు మిల్లు కార్మికులపై శివకొండ, బసిరెడ్డి మున్నగు వారు దాడి చేయుట గురించి.

శ్రీ సి.హెచ్. విద్యాసాగర్ రావు :— మీరు అట్లా రిస్ట్రిక్షన్ చేస్తే యు ఆర్ వెరి సారీ.

Mr. Speaker :— Clarification can not be for more than one minute.

శ్రీ సి.హెచ్. విద్యాసాగర్ రావు:—మాకు క్లారిఫికేషన్ అవసరం లేదా?

Mr. Speaker :— Anything that the Hon'ble Minister wants to say further? If you want to say anything clarifying the points you noted from what Mr. Vidyasagar mentioned?

శ్రీ కె. చిత్తరంజన్‌దాస్ :— గౌరవ సభ్యుల సూచనలను దృష్టిలో ఉంచుకొంటాము. వారు టర్మ్స్ ఆఫ్ రెఫరెన్స్ అడిగారు. ఆ కాపీ వారికి సర్క్యులేట్ చేయిస్తాను.

శ్రీ సి.హెచ్. విద్యాసాగర్ రావు :—లేబర్ డిపార్టుమెంట్ వారు, పోలీస్ డిపార్టుమెంట్ వారు ఏమిచేస్తున్నారు? ప్రభుత్వ బాధ్యతలేదా?

Mr. Speaker :— I tried my best to adjust with all the tempers and feelings; and if you do not want to cooperate I am expressing my inability. ఇంతకంటే ఘోరమైన 304 ఒకటి ఉంది. దయచేసి కూర్చోండి

(2) 28–2–1990వ తేదీన మెదక్ జిల్లా, పటాన్ చెరువు మండలం, చిట్కూల్ గ్రామం వద్ద పటోడియా నూలు మిల్లు కార్మికులపై శివకొండ, బసిరెడ్డి మున్నగువారు దాడి చేయుటను గురించి.

శ్రీ కె. జనార్దన్‌రెడ్డి :—అధ్యక్షా, పటోడియా స్పిన్నింగ్ మిల్స్ కార్మికులపై 28వ తారీఖున జరిగిన హత్యాకాండ చూస్తే రాష్ట్రంలో ఎప్పుడూ, ఎక్కడా కార్మికులపై జరగని సంఘటన ఇది. సుమారు 12 సంవత్సరాల నుంచి అక్కడ బసిరెడ్డి, శివకొండ అనేవారు ఎలక్షన్లు జరగనీయకుండా ట్రేడ్ యూనియన్‌ను నడుపుతూ, కార్మికులు వారు చెప్పింది వినకపోతే వారి కాళ్ళు నరకడం, చేతులు నరకడం, చంపివేయడం—ఇలాంటి దౌర్జన్యాలు చేస్తున్నారు. వారు ఎంతో మందిని హత్య చేయడం జరిగింది. వారిపై ఏమి చర్య తీసుకున్నారో ఏమో మాకు అర్థం కావడంలేదు, వారిపై చర్య తీసుకొన్నట్లయితే ఇలాంటి సంఘటనలు జరిగేవి కావేమో అని మనవి చేస్తున్నాను. పటోడియా స్పిన్నింగ్ మిల్స్‌లో 1989 ఏప్రిల్ 10 వ తారీఖున బసిరెడ్డి, శివకొండ మొదలైనవారు కలిసి 20 పర్సెంట్ బోనస్ కావాలి, 5 పర్సెంట్ ఎక్స్‌గ్రేషియా

28-2-1990వ తేదీన మెదక్ జిల్లా, పటాన్ చెరువు మండలం, చిట్కూల్ గ్రామం వద్ద పటోడియా నూలు మిల్లు కార్మికులపై శివకొండ, బసిరెడ్డి మున్నగు వారు దాడి చేయుట గురించి.

కావాలని అక్కడ సమ్మె చేయించడం జరిగింది. సుమారు 4 నెలల వరకు సమ్మె చేయడం జరిగింది. ఆ ఫ్యాక్టరీ ప్రొడక్షన్ 1988 లో మొదలైంది. వారు 1987-88 లో బోనస్, ఎక్స్‌గ్రేషియా కావాలని లేబర్ డిపార్టుమెంటు కమీషనర్‌తో డిస్కషన్ చేయడం, లేబర్ కమీషనర్ మీటింగ్ పిలవడం, ఫ్యాక్టరీ మేనేజ్‌మెంట్ వారు ఆగస్టు 16న లాకౌట్ డిక్లేర్ చేయడం — లేబర్ కమీషనర్ గారు మీటింగ్ పెట్టిన తరువాత ఈ రెండు ఇష్యూస్ పై వారు స్ట్రయిక్ చేసిన ఇష్యూ మీద మేనేజ్‌మెంట్ లాకౌట్ చేస్తే 8-9-1989 న ఇండస్ట్రియల్ ట్రిబ్యునల్‌కు పంపడం జరిగింది. వీరు చేసే తప్పుడు పనిని గ్రహించి వారిని యూనియన్ అధ్యక్షులుగా తీసివేయాలనే ఉద్దేశముతో అవిశ్వాస తీర్మానంపైన సంతకాలు తీసుకోవడం జరిగింది. సంతకాలు తీసుకొనేటప్పుడు కూడా ఒక కార్మికనాయకుడు నాగభూషణం అనే అతడు వేరే పార్టీకి సంబంధం ఉన్నప్పటికీ (బి.యం.ఎస్.) వారు వెళ్ళి కాళ్ళు, చేతులు నరకడం జరిగింది. 16 ఆగస్టున అతన్ని హాస్పిటల్‌లో ఎడ్మిట్ చేయడం జరిగింది. అది అయిన తరువాత మళ్ళీ అక్కడి కార్మికులు జనరల్ బాడీ మీటింగు పెట్టి నన్ను అధ్యక్షులుగా ఎన్నుకోవడం జరిగింది. మేనేజ్‌మెంట్‌తో మాట్లాడి అక్కడ ఉండే కార్మికులకు వెయ్యి రూపాయలు ఎక్స్‌గ్రేషియా, రూ. 1800 ఎడ్వాన్స్ ఇప్పించి ఫ్యాక్టరీ 23వ తారీఖున తెరిపించడం జరిగింది. 23న తెరిచిన తరువాత కార్మికులకు వీరిపైన విశ్వాసం పోతుందనే ఉద్దేశ్యంతో అదే రోజు రాత్రి పటాన్‌చెర్వులో ఉన్న 'నోవాపాన్' లో కార్మికుడు-గోపాల్ అను అతని ఇంటిపైకి వెళ్ళి 75 సంవత్సరాల వయస్సుగల తల్లి-ముసలమ్మను చాకులతో కొట్టి, 11 సంవత్సరాల కూతురును వ్రేళ్లు నరికి, గోపాల్‌ను కత్తులతో నరికి అతని చిన్న కూతురు 6 సంవత్సరాల అమ్మాయిపై యాసిడ్ బాంబు వేయడం జరిగింది. ఇలా ఆ గ్రామంలో ఎంతో భయాందోళనలు సృష్టించారు. ప్రకాశం అనే కార్మికుడు యొక్క కాళ్లు నరకడం ఈ విధంగా ఎన్నో అత్యాచారాలు రోజురోజుకు చేస్తున్న సంగతి మీ దృష్టికి తెస్తున్నాను. తరువాత ఫ్యాక్టరీ బాగా నడుస్తుంటే, ఫ్యాక్టరీ ఎలక్షన్స్ పెట్టాలని కార్మికులు మూడు సంవత్సరాల నుంచి ప్రయత్నం చేసింది. డేట్ ఇచ్చినా ఎలక్షన్స్ పెట్టకుండా సిటీ సివిల్ కోర్టుకు పోవడం, హైకోర్టుకు (సెకండ్ బెంచ్) వెళ్ళడం జరిగింది. హైకోర్టు కూడా ఎలక్షన్స్ పెట్టాలని చెప్పడం జరిగింది. ఫిబ్రవరి 21వ తేదీన ఎలక్షన్స్ జరిగాయి. ఎలక్షన్స్‌లో ఓడిపోయిన తరువాత వేరే యూనియన్లు ఎన్ని పటాన్‌చెర్వులో ఉన్నాయో అవి వారి నాయకత్వం దెబ్బతింటుందనే ఉద్దేశ్యంతో పటోడియా స్పిన్నింగ్ మిల్‌లో 28న రాత్రి 10-30 గం. లకు లారీ నిండా 50 మంది శివకొండ, బసిరెడ్డిగారి నాయకత్వంలో కత్తులు, కటారులు, రాడ్లు 11-00 గం. ఉదయం.

రూలు–304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకు వచ్చిన విషయములు :
23-2-1990వ తేదీన మెదక్ జిల్లా, పటాన్ చెరువు మండలం, చిట్కూల్ గ్రామం వద్ద పటోడియా నూలు మిల్లు కార్మికులపై శివకొండ, బసిరెడ్డి మున్నగు వారు దాడి చేయుట గురించి.

సైకిల్ చైనులు తీసుకొచ్చి అక్కడ నిద్రపోయే వ్యక్తిని చంపడం జరిగింది. ఐదుగురు వ్యక్తులను ఫ్యాక్టరీలో అక్కడికక్కడే నరికివేయడం జరిగింది. లక్ష్మన్న అనే అతడు ఫ్యాక్టరీ ఎదురుగా నిద్రపోతుంటే నిద్రలోనే పొడిచి చంపడం జరిగింది. సెక్యూరిటీ గార్డు ఎవరు అయితే వీరభద్రరావుగారు ఉన్నారో అతని చేతులు కాళ్లు నరికి చంపడం జరిగింది. ప్రభు, సాయిలు, సత్తయ్య అను ముగ్గురిని ఆన్ ది స్పాట్ చంపడం జరిగింది ఐదుగురు చనిపోవడమే కాకుండా 50 మంది కార్మికులు గాయపడ్డారు కాళ్ళు నరకడం, చేతులు నరకడం, తలలు పగలకొట్టడం వంటి దుర్ఘటన జరిగింది. వీరు యీవిధంగా 12 సంవత్సరాల నుంచి అత్యాచారాలు చేస్తున్నారు. పటౌడియా స్పిన్నింగ్ మిల్‌లో ఎక్కడెక్కడినుంచో కార్మికులు వచ్చి పని చేస్తున్నారు. ఈ విధంగా చంపడం చాలా విచారకరం. ఇప్పటివరకు కూడా శివకొండ, బసిరెడ్డిలు ఉన్నారో వారిని అరెస్టు చేయడం జరగలేదు. ఫ్యాక్టరీలో కొన్ని రోజులు పోలీసు ఉండే, ఆ దుర్ఘటన జరిగిన రోజే విత్‌డ్రా చేయడం జరిగింది. అదేరోజు వారు వచ్చి ఎటాక్ చేయడం జరిగింది. ఈ ఒక్క ఇండస్ట్రీలోనే కాక వేరే ఇండస్ట్రీస్‌లోకూడా అత్యాచారాలు జరిగాయి. దీని వల్ల చిట్కూల్, ఇస్నాపూర్, రుద్రారం గ్రామాలలో ఉండే ప్రజలు భయభ్రాంతులై ఉన్నారు. అన్ని పార్టీలవారు–సి.ఐ.టి.యు, ఐ.ఎన్.టి.యు.సి., బి.ఎం.ఎస్. తదితరులు కలిసి ఊరేగింపు తీయడం జరిగింది. బందు కార్యక్రమం కూడా ఎంతో జయప్రదం అయింది. 220 ఇండస్ట్రీస్ మూతపడ్డాయి బందు రోజున. మేము యాజమాన్యాలతో మాట్లాడి చనిపోయిన కుటుంబానికి 75 వేల రూపాయలు ఎక్స్‌గ్రేషియా ఇప్పించడం జరిగింది. అంతేకాకుండా వారి ఫ్యామిలీలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని మేనేజ్‌మెంటును ఒప్పించడం జరిగింది. దెబ్బలు తగిలిన కార్మికునికి రు. 1000, సీరియస్‌గా ఉన్నవారికి రు. 2000 ఇప్పించడం జరిగింది. ప్రభుత్వాన్ని కోరేది ఏమిటంటే–ఎవరు అయితే, దీనికి బాధ్యులు ఉన్నారో-శివకొండ, బసిరెడ్డిని ఎందుకు ఇప్పటివరకు అరెస్టు చేయలేదు ? వారి కుటుంబ సభ్యులకు ప్రభుత్వం తరపున సహాయం చేయాలని కోరుతున్నాను. చిట్కూల్ గ్రామంలో ప్రజలు భయభ్రాంతులై ఉన్నారు. పోలీసు స్టేషను పటాన్‌చెర్వులో ఉంది–ఒక ఔట్‌పోస్టును ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. ఎందుకనగా అక్కడ కార్మికుల జనాభా ఎక్కువగా ఉన్నారు. ఇప్పుడున్నటు వంటి పోలీసు బలం సరిపోవడం లేదు. ఆ పోలీసు స్టేషన్‌ను అప్‌గ్రేడ్ చేయాలనికూడా ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. వారి కుటుంబాలకు సహాయం చేయాలని నేను మీ ద్వారా ప్రభుత్వానికి మనవి చేస్తున్నాను.

రూలు-304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకవచ్చిన విషయములు:

28-2-1990న తేదీన మెదక్ జిల్లా, పటాన్ చెరువు మండలం, చిట్కూల్ గ్రామం వద్ద పటోడియా నూలు మిల్లు కార్మికులపై శివకొండ, బసిరెడ్డి మున్నగు వారు దాడి చేయుట గురించి.

శ్రీ పి. నాగేశ్వరరావు :—అధ్యక్షా, కార్మికులకు సమస్యలు వచ్చినప్పుడు సమ్మె చేసే హక్కు ఉన్నది. పరిష్కారం చేసుకోవడం, ఎడ్యుకేషన్‌లో ఇటువంటి యంత్రాంగం అమర్చి ఉన్న విషయం మనందరికి తెలుసు. కార్మిక సంఘం పేరు మీద మేము ఏదో కార్మికుల సమస్యలను పరిష్కారం చేస్తామని పటోడియా స్పిన్నింగ్ మిల్స్‌లో ఘోరకలి అర్ధరాత్రిపూట ప్రత్యర్థులు హత్య చేసే పరిస్థితి ఇది అందరం నిరసించవలసిన అవసరం ఉంది. ఎవరు అయినాగాని, ఇటువంటి పద్ధతిలో చేస్తే యీ దేశంలో ప్రజాస్వామ్య విధానం, కార్మికవర్గ యూనియన్స్, ఏ పారిశ్రామిక వాడలు ప్రశాంతంగా ఉండవు. పటాన్‌చెర్వులో వర్కింగ్ క్లాసు కాన్‌సెంట్రేట్ అయిన ప్రాంతంలో ఇటువంటి ఘోరకలి జరగడాన్ని అందరు ఖండించవలసింది. ఎవరు అయితే అక్కడ ఈ హత్యకు గురి అయ్యారో వారికి నష్టపరిహారం ఇప్పించి, శివకొండ, బసిరెడ్డి దుండగులను శిక్షించడానికి ప్రభుత్వం తగిన చర్య వెంటనే చేపట్టాలని కోరుతున్నాను.

శ్రీ పి. రామయ్య :—అధ్యక్షా, ఏ ప్రజాస్వామ్యంలో అయినా కార్మికులు వారికి యిష్టం వచ్చిన యూనియన్ నాయకులను ఎన్నుకొనడానికి అవకాశం ఉంది. అది వారి హక్కు కూడా. కాని, ఇక్కడ అట్లా జరగలేదు. ఆ ఉద్దేశ్యంతో ప్రత్యర్థులు నాయకత్వం వహించేటటువంటి వర్గంపై దుర్మార్గమైన సంఘటనలు — హత్యాకాండ, మారణకాండ జరగడం ప్రతి ఒక్కరూ ఖండించవలసిన విషయం. 11-10 గం. ఉ.

కానీ ఇంత దుర్మార్గం జరుగుతే ప్రభుత్వం ఏమి చేస్తున్నట్లు? పోలీస్ యంత్రాంగం ఏమి చేస్తున్నట్లు ? శాంతిభద్రతలను కాపాడే వ్యవస్థ ఏమి చేస్తున్నది? ఇప్పటికీ బాధ్యులైన ఆ యిద్దరినీ అరెస్టు చేయకపోవడానికి కారణం ఏమిటి? దీనిలో యిమిడివున్న విషయం ఏమిటి? మొత్తం ఈ సంఘటన దారుణమైనది. దీనిపట్ల ప్రభుత్వం తీసుకున్న వైఖరి, అరెస్టు చేయకుండా, వారికి ఉత్సాహం కల్పించే పద్ధతిలో వ్యవహరించడం, ఇదంతా చూస్తూ వుంటే మన రాష్ట్రంలోని శాంతిభద్రతల పరిస్థితికి యిది అద్దం పడుతున్నట్లుగా వున్నదనేది స్పష్టంగా కనబడుతోంది. ఆ సంఘటన యిట్లా వుంటే, రాష్ట్ర వ్యాప్తంగా శాంతిభద్రతల పరిస్థితిని గురించి వేరే చెప్పనవసరంలేదు. అది వేరే విషయం. నేను మాత్రం ఈ సంఘటన మన రాష్ట్రంలోని శాంతిభద్రతల పరిస్థితికి అద్దం పడుతున్నట్లుగా వున్నదని చెప్పదలచుకున్నాను. ఇప్పటికైనా రాష్ట్రప్రభుత్వం వారిద్దరిని అరెస్టుచేసి, శాంతిభద్రతలను పరిరక్షించాలనీ, విక్టిమ్స్‌కు నష్టపరిహారం చెల్లించాలని, యికముందు ఇలాంటివి జరగకుండా రక్షణ కల్పించాలనీ కోరుతున్నాను.

రూలు—304 క్రింద ప్రభుత్వము దృష్టికి తీసుకవచ్చిన విషయములు :
28-2-1990వ తేదీన మెదక్ జిల్లా, పటాన్ చెరువు మండలం, చిట్కుల్ గ్రామం వద్ద పటోడియా నూలు మిల్లు కార్మికులపై శివకొండ, బసిరెడ్డి మున్నగు వారు దాడి చేయుట గురించి.

శ్రీ యం. ఓంకార్ :—అధ్యక్షా, చాలా దారుణమైన సంఘటన జరిగింది. ట్రేడ్ యూనియన్స్‌లో, రాజకీయాల్లో, ఉద్యమాల్లో బేదాభిప్రాయాలు వున్నప్పటికీ వాటిని పరిష్కరించుకునే పద్ధతులు వేరే వుంటాయి. కానీ శివకొండలు, బసిరెడ్డి, నాయకత్వంలో వున్న వారు యింత పెద్ద ఎత్తున గుండాయిజం జరిపి, ఐదుగురిని చావగొట్టడం, 50 మంది కాళ్ళూ చేతులూ విరుగగొట్టడం, భీభత్సం సృష్టించడం, ట్రేడ్ యూనియన్స్‌లో ఇటీవలి కాలంలో కనీవిని ఎరుగని దుస్సంఘటన. ఈ సందర్భంగా రెండు విషయాలను దృష్టిలో వుంచుకోవలసి వుంటుంది. పోలీసు డిపార్ట్‌మెంట్ వైపు నుంచి కార్మికవర్గ పరిస్థితులు, వారిలోవున్న అసంతృప్తిని అంచనా వేయడం, దీని కొరకు ట్రేడ్ యూనియన్ కార్యకలాపాలను చూడడానికి ప్రత్యేక వింగ్ వుంటుంది. వారికి ఈవ్యవహారంలో ఎవరెవరు ఏమేమి చేయబోతున్నారు, చేస్తున్నారనేది బొత్తుగా పసిగట్టలేని అజ్ఞానులు అయిపోయారు అనుకోమంటారా? జనార్ధనరెడ్డిగారు చెప్పినట్లుగా గత సెప్టెంబరులో ఎలక్షన్స్ జరిగాయి. సంఘటన జరిగింది ఫిబ్రవరి 28వ తారీకునాడు. మధ్య కాలంలో ఆరునెలల పాటు ఏమి లేదు. అది వాస్తవం. అంతకుముందు ఈ ఘటన రోజున, నోవోపాన్, యిండస్ట్రీలో వచ్చిన ఓటమివల్ల కక్ష సాధింపు చర్యలు, వ్యతిరేకంగా వున్న గ్రూపు నోవోపాన్‌లో అడ్డం తిరిగింది. ఒక చెయిన్ రియాక్షన్‌గా తీసుకొని దాడి చేసే వారి సంఖ్య ఏమాత్రం అంచనా వేయలేరా? అంచనా వేయకుండా వున్నారని నేను అనుకోను. అదే గనుక ఖాయమైతే గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారి దృష్టికి మీ ద్వారా ఒక విషయం తేదలచుకున్నాను. నక్సలైట్స్ కార్యకలాపాలు, పీపుల్స్‌వార్ గ్రూప్ కార్యకలాపాలు పసిగట్టడంలో మన ఇంటెలిజెన్స్ వారి వైఫల్యాలను గురించి చర్చిస్తూ వుంటాము. ఇలాంటి కార్యకలాపాల విషయంలో పోలీస్ స్పెషల్ సెల్ ఒకటి వుంటుంది. కార్మికవర్గ పరిస్థితులను గురించి ఆలోచించడానికి ఈ స్పెషల్ సెల్ వుంటుంది. అయినప్పటికీ ప్రివెంటివ్ యాక్షన్ ఎందుకు తీసుకోలేదు? ఆ తరువాత మరలా యింత పెద్ద ఎత్తున దాడి జరిగిన తరువాత నేరస్థులను ఎందుకు పట్టుకోలేకపోయారు? పొలిటికల్ ఐడెంటిటీ ఏమిటి? బ్యాకింగ్ ఏమిటి? వారు ఏ గ్రూపుకు సంబంధించిన వారు. పత్రికల్లో రకరకాలుగా వస్తున్నది. పోలీసు వైఫల్యం స్పష్టంగా కనబడుతూ వుంది. ప్రభుత్వ వైఫల్యం కనబడుతూ వుంది. ఇప్పటికైనా నేరస్థుల ఎడల కఠినచర్యలను గైకొనవలసిందిగా కోరుతున్నాను. ఇంకొక అనుమానం కూడా వుంది. ప్రభుత్వం కొంతమంది తీవ్రవాదులపట్ల అవలంభిస్తున్న వైఖరి వీరికి ప్రోత్సాహం యిస్తున్నదనే నిర్ధారణకు రావలసి వస్తున్నది. ఐదుమందిని చావగొట్టి, 50 మంది కాళ్ళు చేతులను విరగగొట్టడం అనేది సీరియస్ మ్యాటర్. ఈవిషయంలో ప్రభుత్వం ఆలోచించాలని

కోరుతున్నాను. చనిపోయిన వ్యక్తుల కుటుంబాలకు, గాయపడిన వ్యక్తుల కుటుంబాలకూ, ఉదారంగా సాయం చేయాలి. నేరస్థుల పట్ల కఠిన చర్యలను తీసుకోవాలి. ఇటువంటివి కార్మిక యూనియన్స్‌లో జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని నేను తీవ్రంగా కోరుతున్నాను.

శ్రీ బి. బాల్ రెడ్డి (కార్వాన్):— అధ్యక్షా, పటోడియా స్పిన్నింగ మిల్లులో జరిగిన దారుణ హత్యలను మా పార్టీ తీవ్రంగా ఖండించడం జరిగింది. ఇన్ని హత్యలకు కారణమైనటువంటి వ్యక్తులు బసిరెడ్డి, శివకొండలు ఏ సంస్థతో సంబంధం వున్నవారో పోలీసు వారికి తెలిసినప్పటికీ, వీరి పట్ల యింతవరకు ఎందుకు ఉదార భావన కలిగి వున్నారో అర్థం కావడంలేదు. కేవలం పటాన్‌చెరు లోనే కాదు, నాచారం, ఇంకా రంగారెడ్డి జిల్లాలో వున్న యిండస్ట్రియల్ బెల్ట్ మొత్తంలో కూడా యిలాంటి వ్యక్తులు చేస్తున్న ఘాతుకాలకు, అన్యాయాలకు, అక్రమాలను అరికట్టే పరిస్థితి ఈనాడు మన పోలీసు యంత్రాంగానికి కాని, ప్రభుత్వానికి కాని లేదని మనవి చేస్తున్నాను. ఇటువంటి సంఘటనలను పసిగట్టే పరిస్థితి కూడా ఏమాత్రం లేదని స్పష్టమైపోయింది. ఈ విషయం మీకు తెలుసు. పటాన్‌చెరు మీ నియోజకవర్గంలోనే వుంది. పటాన్‌చెరులో వున్న ప్రతి పారిశ్రామిక క్షేత్రం, అక్కడ వున్నటువంటి సామాన్య కార్మికులు, అంతా కూడా తమ ప్రాణాలను అరచేతిలో పెట్టుకొని భయభ్రాంతులతో బ్రతుకుతామో, చస్తామో అనే పరిస్థితికి దిగజారడానికి ఎవరు కారకులు అనే విషయం మనం తెలుసుకోవలసిన అవసరం వుంది. ఈనాడు ప్రభుత్వం ఒక వైపు నక్సలైట్‌స్‌కు, రాడికల్స్‌కు ఉదార స్వభావం చూపెడుతూ మంచి కంటే చెడు ఎక్కువ చేస్తున్నదా అనే భావన కలుగుతోంది. విచక్షణ లేకుండా సామాన్య కార్మికులను పొట్టన పెట్టుకునే పరిస్థితికి ఈ ప్రభుత్వం ఏ మేరకు దిగజారిందనేది అర్థం కావడం లేదు. ఈ హత్యా సంఘటన జరిగి పదిహేను రోజులు అవుతోంది. ప్రభుత్వం నిద్రపోతోందో, ఏమో. లేబర్ మినిష్టర్ గారు కూడా అక్కడకు పోయిన పాపాన లేదు. కలెక్టర్, అక్కడ వున్న పోలీసు బలగం ఈ ఘాతుకాలకు తలపడిన శివకొండను, బసిరెడ్డిని పట్టుకోలేకపోవడం గర్హనీయం. విచ్చలవిడిగా మారణాయుధాలను తీసుకొని సామాన్య కార్మికులను పొట్టన పెట్టుకుంటూ, నడి బజారున వేస్తూ వుంటే, ఇండస్ట్రియల్ బెల్ట్ అంతటా కూడా శాంతిభద్రతలు లేకుండా భీభత్సవం సృష్టిస్తూ వుంటే ఎందుకు ప్రభుత్వం వీరి పట్ల చర్య తీసుకోవడం లేదు? ఇప్పటికైనా జాగ్రత్తపడి ఆ ఇద్దరు దుండగులను అరెస్టు చేయవలసిందిగా కోరుతున్నాను. రాడికల్స్ పద్ధతిలో ఫిబ్రవరి 28 వ తారీకు ఓల్డ్ సిటీలో రెండున్నర కోట్ల రూపాయలకు పైగా బ్యాంకు దోపిడీ జరిగింది. దోపిడి జరిపిన

28–2–1989వ తేదీన మెదక్ జిల్లా పటాన్ చెరువు మండలం, చిట్కూల్ గ్రామం వద్ద పటోడియా నూలు మిల్లు కార్మికులపై శివకొండ బసిరెడ్డి మన్నగు వారు దాడి చేయుట గురించి.

ఏడుగురిలో ఆంజనేయులు అనే వ్యక్తి కుతుబుల్లాపూర్ లో మునిసిపల్ ఉద్యోగిగా వున్నట్లుగా తెలుస్తోంది. ఈ విషయం పత్రికల్లో కూడా వచ్చింది. లక్ష రూపాయలు తీసుకొని కుతుబుల్లాపూర్ లో వున్న పేరుప్రఖ్యాతులు వున్న నాయకుడని హత్య చేస్తారనే విషయం పోలీసులకు తెలిసింది. లక్ష రూపాయల్లో రూ. 40 వేలు యిచ్చారు. మిగతాది యివ్వలేదు. ఇచ్చిన వ్యక్తి నుండి డబ్బు గుంజుకోవడానికి పోలీసులు చర్యలు తీసుకున్నారే తప్ప, ఎందుకనో అరెస్టు చేయడం లేదు. అక్కడ చంద్రారెడ్డి అనే మా బి.జె.పి నాయకుడు వున్నారు.

మిస్టర్ స్పీకర్ :— సంబంధించిన అంశాలే మాట్లాడండి

శ్రీ బి. బాల్ రెడ్డి :—అధ్యక్షా, సంబంధం వుంది. యస్. పి. గారు చెబుతున్నారు, వారికి (చంద్రారెడ్డి) ప్రాణాపాయం వుందనీ, జాగ్రత్తగా వుండాలనీ, రక్షణ కల్పించాలనీ ఏ వ్యక్తి రక్ష రూపాయలు యిచ్చాడో, ఆ వ్యక్తిని గుర్తించి ప్రభుత్వం ఎందుకు అరెస్టు చేయడం లేదు ? అక్కడి స్థానిక నాయకుడు ఒకరిని హత్య చేయడానికి, రాడికల్స్‌ను, నక్సలైట్స్‌ను ఉపయోగించుకొని పారిశ్రామిక వేత్తలను బ్లాక్ మెయిల్ చేయడానికి బి.యం.యస్. వ్యతిరేకించు మాతీవ్రముగా ఖండించుచున్నది. రేపు మా బి.జె.పి. నాయకుడు చంద్రారెడ్డి హత్యజరుగుతే ఈ ప్రభుత్వమే కారణం అవుతుంది. అలాంటి వ్యక్తులను వెంటనే అరెస్టు చేయాలి. ఎవరు లక్ష రూపాయలు యిచ్చి హత్య చేయిస్తున్నారనేది తెలియాలి. ఇండస్ట్రియల్ బెల్ట్‌ను బ్లాక్ మెయిల్ చేయడానికి, కార్మికులను పొట్టన పెట్టుకోవడానికి కారణాలు తెలియాలి అధ్యక్షా. వీటన్నిటిపైనా విచారణ జరపాలని కోరుతున్నాను.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి :—అధ్యక్షా, ఈ దురదృష్టకరమైన సంఘటన పట్ల గౌరవసభ్యులందరూ వ్యక్తపరచిన అభిప్రాయాలతో ...నేను చాలామట్టుకు ఏకీభవిస్తున్నాను. నిజంగా యిది చాలా బాధకరమైన విషయం. లేబర్ యూనియన్స్ ద్వారా లేబర్‌కు కష్టాలు ఏవయితే వుంటాయో, మేనేజ్‌మెంటుతో వున్న యిబ్బందులు ఏవయితే వుంటాయో, వాటిని సాధించుకోవడానికి అక్కడ ఎన్నికలు జరుపుతారు. ఎన్నిక అయిన తరువాత లేబర్ యింటరెస్ట్స్‌ను ప్రొటెక్టు చేస్తూ తీసుకోవలసిన చర్యలు తీసుకోవాలే తప్ప రైవల్రీ అట్లా కంటిన్యూ అవుతే పరిస్థితి ఏవిధంగా వుంటుందో, దానికి యిది తార్కాణం అని చెప్పకతప్పదు. ఏది ఏమయినా This Government is noy going to compromise on the point of law and order. We are firml determined to maintain law and order. ఇక్కడ ఐదుమంది ఊచకోత

28–2–1989వ తేదీన మెదక్ జిల్లా, పటాన్ చెరువు మండలం, చిట్కూల్ గ్రామం వద్ద పటోడియా నూలు మిల్లు కార్మికులపై శివకొండ, జనిరెడ్డి మున్నగు వారు దాడి చేయుట గురించి.

కోయబడ్డారు. ఐఎగ్రీ. వారు చెప్పినట్లు చాలామంది గాయాలు తగిలిన వారు వున్నారు. ఈ సంఘటన మీ నియోజకవర్గంలో జరిగింది కనుక మీకు బాగా తెలిసి వుంటుంది. ఎక్కడయితే ఈ దురదృష్టకరమైన సంఘటన లేబర్ రైవల్రీ వల్ల జరిగిందో the police has jumped into action. They have gone to the spot, posted pickets, made all efforts to apprehend the accused and they have taken the injured to the hospital. దాదాపు 302 మందిని హాస్పటల్‌లో అడ్మిట్ చేశారు. 40 మంది ఎక్యూజ్డ్ ఉన్నారు. ఇప్పటి వరకు 10 మందని అరెస్టు చేయడం జరిగింది. మిగతా వారు కూడా దొరుకుతారనే విశ్వాసం ఉంది. అన్ని ప్రయత్నాలూ జరుగుతున్నాయి. గౌరవ సభ్యుల ఆవేదనతో ప్రభుత్వం సంపూర్ణంగా ఏకీభవిస్తున్నది. నష్టపడిన కుటుంబాలకు గానీ, మృతుల కుటుంబాలకు సంబంధించిన వారికి గానీ, ఇప్పటి వరకు కంపెనీ నుండి రూ. 75 వేలు ఒక్కొక్క కుటుంబానికి ఇప్పించాము. గాయపడిన వారికి—మైనర్ ఇంజ్యూరీస్ అయితే రూ. 1000, సీరియస్ ఇంజ్యూరీస్ అయితే రూ. 2 వేలు తాత్కాలికంగా సహాయపడడం జరిగింది. ప్రభుత్వం నుంచి లేబర్ డిపార్టుమెంట్ ద్వారా, మిగతా తదితర వనరుల ద్వారా ఏ పద్ధతిలో సహాయం చేయాలో ఆ రకంగా చేయడానికి ఈ ప్రభుత్వం అన్ని విధాలా చర్యలు తీసుకుంటుంది. లా అండ్ ఆర్డర్ మెయిన్‌టెయిన్ చేసే కార్యక్రమంలో ప్రభుత్వం సంపూర్ణంగా నిమగ్నమై ఉంది. ఎటువంటి నిర్లక్ష్యం జరగదు. ఎట్టి పరిస్థితిలోనూ, ఎవరు చేసినా దుర్మార్గాన్ని సహించేది లేదు. ఎవరు అనే విచక్షత లేకుండా సక్రమంగా అన్ని చర్యలూ తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ ఎం. ఓంకార్ :— పొలిటికల్ ఐడింటిఫికేషన్ ఎక్కడ ?

Mr. Speaker:—To gain the confidence of the workers, mobile police can be introduced so that they can go round the place. Secondly, police station has to be upgraded. It is very small. Is there any exigratia to the victims from the Government side in addition to the one paid by the Company ?

Sri D.K. Samarasimha Reddy:—We will consider.

శ్రీ పి. జనార్థనరెడ్డి:— అధ్యక్షా, 15 రోజులయినా అరెస్టు చేయలేదు. ఎవరినో అరెస్టు చేశారంటే ఎట్లా ? 5 మందిని హత్య చేశారు. సిటీకి దగ్గరగా

28–2–1989వ తేదీన మెదక్ జిల్లా, పటాన్ చెరువు మండలం, చిట్కాల్ గ్రామం వద్ద పటోడియా నూలు మిల్లు కార్మికులపై శివకొండ, బసిరెడ్డి మున్నగు వారు దాడి చేయుట గురించి.

ఉంది. కార్మిక నాయకులను ఐదుగురిని హత్య చేశారు. 50 మంది గాయపడ్డారు. ప్రభుత్వం తరఫున ఏం చర్య తీసుకున్నారు ?

మిస్టర్ స్పీకర్ :— ఇది కష్టతరమైన పని. టైం వస్తుంది.

Sri D. K. Samarasimha Reddy:—I purposely did not go into that subject as I do not want to promote any ill-feelings between the local and non-locals.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:—వారిని వెంటనే అరెస్టు చెయ్యాలి. ప్రభుత్వం ఏ రకముగా సహాయం చేస్తుంది. ఆ గ్రామంలో అవుట్ పోస్టు ఏర్పాటు చెయ్యాలి. పటాన్‌చెరులో కార్మికులకు డ్యూటీలకు వెళ్ళడానికి కూడా భయంగా ఉంది.

శ్రీ డి. కె. సమరసింహారెడ్డి:— అవుట్ పోస్టు ఏర్పాటుకు చర్య తీసుకుంటాము.

మిస్టర్ స్పీకర్:—మొబైల్ ఈజ్ బెటర్.

శ్రీ బి. బాల్‌రెడ్డి:— 12 సంవత్సరాల నుంచీ బసిరెడ్డి, శివకొండ, అక్కడ పనిచేస్తున్నారు అనేది ప్రభుత్వానికి తెలియదా ? లేబర్ ఆఫీసర్‌కి తెలియదా ? ఆ అర్గనైజేషన్‌ను రికగ్నైజ్ చేస్తున్నారు. వారిని పట్టుకోకుండా ఉండడానికి కారణం ఏమిటి ? వారిని పట్టుకోవడం సాధ్యం కాని పనా ? అట్లాగే అంజనేయులు అనే వ్యక్తి కుత్బుల్లాపూర్ బ్యాంకు దోపిడీతో సంబంధం గల వ్యక్తి. రాడికల్స్‌తో కూడా సంబంధం ఉంది అనేది స్పష్టం అవుతోంది.

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. జనార్ధనరెడ్డి:— వారిద్దరిపైనా 12 సంవత్సరాల నుంచీ పటాన్‌చెరు పోలీసు స్టేషనులో ఎన్ని మర్డర్ కేసులున్నాయి ? మంత్రిగారు చెబుతారా ?

మిస్టర్ స్పీకర్:—ప్రభుత్వం నోటీసుకు వచ్చింది. చర్య తీసుకుంటామని అన్నారు.

శ్రీ పి. జనార్దనరెడ్డి:—అక్కడ లా అండ్ ఆర్డర్ సమస్యతో ప్రజలు భయపడుతున్నారు.

## సభా సమక్షములో వుంచిన పత్రములు.

Mr. Speaker :— All the papers included in the agenda are deemed to have been laid on the table.

1. re: A. P. Gram Panchayats and A. P. Mandala Praja arishads, Zilla Praja Parishads and Zilla Pranalika and Abhivrudhi Sameeksha Mandals (Amendment) Ordinance, 1990.

A copy of the Andhra Pradesh Gram Panchayats and Andhra Pradesh Mandala Praja Parishads, Zilla Praja Parishads and Zlla Pranalika and Abhivrudhi Sameeksha Mandala(Amendment)Ordinance, 1990 (Andhra Pradesh Ordinance No. 1 of 1990) as required under-sub-clause (a) of clause (2) of Art. 213 of the Constitution of India.

2. re: A. P. Charitable and Hindu Religious Institution and Endowmen's (Amendment) Ordinance, 1990.

A copy of the Andhra Pradesh Charitable and Hindu Religious Institutions and Endowments (Amendment) Ordinance, 1990 (Andhra Prodesh Ordinance No. 4 of 1990) as required under sub-clause (a) of Clause (2) of Art. 213 of the Constitution of India.

3. re: Telugu University (Amendment) Ordinance, 1990.

A copy of the Telugu University (Amendment) Ordinance, 1990 (Andhra Pradesh Ordinance No. 2 of 1990) as required under sub- clause (a) of clause (2) of Art: 213 of the Constitution of India.

4. re: The University of Health Sciences (Amendment) Ordinance, 1990.

A copy of the University of Health Sciences (Amendment) Ordinance, 1990 (Andhra Pradesh Ordinance No. 3 of 1990) as required under sub-clause (a) of clause (2) of Art. 213 of the Constitution of India.

శ్రీ ఎం. ఓంకార్ :—పాయింట్ ఆఫ్ ఆర్డర్. దీనిలో రెండవ నెంబరులో గల రవీంద్రనాథ్ చౌదరి, మినిస్టర్ ఫర్ ఎండోమెంట్స్‌కి సంబంధించి క్లాజ్ 7–1990 కి ఇదొక సవరణగా ఉంది. దీని ద్వారా 36 వేల మంది ట్రస్టీలకు ప్రస్తుతం ఉద్వాసన చెబుతున్నారు. ఇది హైకోర్టులో నిన్న కొట్టివేయబడింది. ఇంకా బిల్లు ఎక్కడుంది? పోయింది. ఎండోమెంట్స్ మినిస్టర్ రాజీనామా ఇవ్వాలి. ఇది తీవ్రమైన లోపం. ఆ విషయం సభకి చెప్పాలి కదా?

మిస్టర్ స్పీకర్ :—ఇది పేపర్స్ లెయిడ్ క్రింద రాదు. వేరే దాని క్రింద చెప్పండి.

శ్రీ ఎం. ఓంకార్ :—హైకోర్టు నిన్న కొట్టేసింది. మంత్రిగారు చెప్పాలి కదా?

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి :—కొట్టేయలేదు. స్టే ఇచ్చారు,

శ్రీ ఎం. ఓంకార్ :—క్లాజ్ 7 సస్పెండ్ చేశారు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—10 రోజులలో సభ సమావేశమవుతుండగా ఇంత ఆదరాబాదరాగా ఆర్డినెన్సు తేవడం ఏమిటి?

మిస్టర్ స్పీకర్ :—బిల్లు సందర్భంలో మాట్లాడండి. మినిస్టర్ ఫర్ పవర్ ..

ఆర్థిక మరియు విద్యుచ్ఛక్తి శాఖామంత్రి ప్రకటన: ఆంధ్రప్రదేశ్‌లో విద్యుచ్ఛక్తి సరఫరా గురించి—

శ్రీ కె. రోశయ్య (చీరాల):—మొదట దీనిని తెలుగులోనూ, ఉర్దూలోనూ కాపీలు ఇవ్వాలని అనుకున్నా కూడా సాధ్యం కాలేదు. కనక మన్నించాలి. తెలుగులో చేయించే వ్యవధి లేక ఇంగ్లీషులోనే ఈ స్టేట్‌మెంట్‌ను తమ అనుమతితో చదువుతాను.

శ్రీ ఎన్. రాఘవ రెడ్డి :—ప్రతిసారి ఇట్లా అయితే ఏమిటి?

శ్రీ కె. రోశయ్య :—వారి నుంచి డిమాండ్ లేకుండానే మా అంతట మేమే ముందుకు వచ్చి, మెటీరియల్ ఇచ్చి సలహా చెప్పాలని వారి వద్దకు వస్తే ప్రతిసారీ ఈ విధంగా అనడం భావ్యం కాదు.

1. The installed generating capacity in Andhra Pradesh at present is about 3825 MW (1403 MW Thermal and 2422 MW Hydel). In addition our share of Central Generating Units in the Southern Region amounts to 717 MW.

Additions to the installed capacity from 1982-83 onwards are shown below

| Year | Thermal M W | Hydro M W | Share from Central Sector M W | Total M W |
|---|---|---|---|---|
| 1982-83 | — | 350 | — | 350 |
| 1983-84 | — | 340 | 54 | 394 |
| 1984-85 | — | 210 | 108 | 318 |
| 1985-86 | — | 100 | 40 | 140 |
| 1986-87 | — | 330 | 32 | 362 |
| 1987-88 | — | 29 | 65 | 94 |
| 1988-89 | — | — | 278 | 278 |
| 1989-90 | 210 | — | 140 | 350 |
| Total | 210 | 1359** | 717 | 2286 |

** A substantial portion of the additions to Hydel capacity came by installing generating units at Srisailam and Nagarjunasagar through projects which were initiated prior to 1983 and a major portion of construction was done prior to 1983.

2. The availability of power and energy in Andhra Pradesh Power System is not uniform throughout the year. Broadly we can divide it into two periods - (1) monsoon period (July to November) and (2) Non-monsoon period (December to June).

3. During the monsoon months we can meet the demand and energy comfortably as there will be inflows into our Hydel reservoirs and as the agricultural demand is very moderate.

4. But the availability of energy from Hydel reservoirs gets severely restricted during the non-monsoon months necessitating power cuts. The hydel system with the installed capacity of 2422 MW cannot give us more than 500 MW of power (12 million units of energy per day) during this period in view of the necessity to spread out the water available over the 7 non-monsoon months and to conform to the irrigation needs of the State. Our thermal stations would work in full stream during the non-monsoon period and we can expect as an average about 1110 MW which will give about 25 to 26 million units of energy daily on the average.

5. Throughout this period we can expect to draw about 500 MW from the Central Generating Stations.

6. Thus the maximum availability of power in the State from various sources during the non-monsoon months upto June 1990 is estimated to be not more than about 2100 MW (Thermal 1100 MW, Hydel 500 MW and A. P 's share of Central Units 500 MW). This corresponds to a total availability of energy on the average per day of about 48 million units whereas the unrestricted requirement of energy per day is of the order of over 62 million units.

7. During the non-monsoon months the system is severely stressed due to a heavy demand from agricultural pumpsets which number around 10 lakhs with a connected load of 3000 MW. The demand for irrigation pumping during Rabi season is Jan to March will be maximum with most of the pumps working for about 8 to 10 hours a day. Unless agricultural load is rostered this heavy demand can not be met in the Rabi season. With severe restrictions on hydel generation the distribution net work getting overloaded, the system

ఆంధ్ర ప్రదేశ్‌లో విద్యుచ్ఛక్తి సరఫరా గురించి.

will be facing low voltages and tripping of feeders resulting in unscheduled interruptions. Unless agricultural load is rostered the demand cannot be met during Rabi season. The system would not be able to work at its peak as the operational requirements would lead to unscheduled interruptions, trippings of feeders and generating units, low frequency, low voltages, etc.

8. The Board had reviewed the supply and demand position in the month of 12/89, had discussions with the HT consumers and imposed a power cut of 35% on demand and 40% on energy on HT consumers whose contracted maximum demand is above 500 KVA, from the consumption month January 1990. This has enabled us to bring down the industrial demand by about 250 MW. To regulate agricultural load, rostering of rural feeders was introduced in February, 1990. By this arrangement power supply to rural feeders is being given for 13 hours a day i e. 6 hours in day time and 7 hours during night. The Board is aware of the absolute necessity to maintain the 13 hours of supply to agricultural consumers in the interest of the standing crops. However, factors like outages of the thermal units of Central Generating stations and some of our own units and the resulting adhoc load sheddings have prevented us in some cases to adhere to this, Recognising the over-riding necessity of saving the standing crops, it has been decided that any load relief necessitated due to unscheduled outages of thermal units would be taken first from consumers other than agricultural consumers as per a contingency plan prepared to ensure this.

9. The Board has been making continuous efforts to import as much power as possible from neighbouring States; but given the difficult supply conditions in these States also, it has not been possible to any significant extent. For the whole of January, we could import from Madhya Pradesh 100 MW (20 million units of energy) that too during night hours when their demand is slack. However, there was a slight improvement in import from MP during the month of February 1990 and we could draw about 200 MW during night times and 100 MW during day time occassionally (71 MU of energy). We are obtaining the same level of asistance during March 1990 also. We have drawn 47 MU upto 12-3-1990. We also over drew to the extent of 211 MU over our share from Central Generating Stations from December, 1989 to February, 1990.

10. Strict instructions have been given to maintain uninterrupted power supply to agricultural sector for 13 hours a day—6 hours in the day time and 7 hours in the night. Further, Field Officers have been instructed to tour their respective areas extensively to ascertain the local problems like delay in attending to break downs and replacement of failed distribution transformers, low voltage problems and to take immediate corrective steps. Due to incidence of all the pumping load on the distribution transformer at a time, the transformers have been getting overloaded. It is estimated that about 20,000 additional transformers are to be installed along with the connected lines at an estimate cost of Rs. 186 crores. A beginning is being made during 1990–91 to add some distribution transformers to reduce the over-loading. Steps are also being taken to reinforce the distribution system by erecting new 33/11 KV substations and installation of capacitors to remedy the low voltage problems. It was further decided that wherever due to special local conditions such as special soils or deep wells a few more hours of supply is needed over and above the 13 hours, it can be arranged so. The District Collector, in consultation with the agricultural Officer and Board Officials, will decide on the location of such areas The intention is to save the standing crop at all costs. In view of this, it has become necessary to take additional relief from HT industries and it was felt that the additional cut should be restricted to a few industries which have higher contracted demand rather than spread over a large number of small industries.

11. The Board has 34 Nos. HT Consumers whose contracted load is more than 10 MVA. To meet the present shortfall in supply, the Board increased the cut on energy on these consumers by 20% from the consumption month of end February 1990 thereby taking the total cut on energy on these consumers to 60% and the demand cut was increased to 55%. Among the consumers thus affected, a number of them have captive generator capacity ranging from 20% to 30% of their contracted demand.

12. Inspite of all the efforts mentioned above there have been occasions where 13 hours power supply as assured could not be maintained on some days. This was mainly due to large variation of generation in Central Generating Stations, particularly at RSTPS (NTPC) Ramagundam on account of frequent outages of units and due to shortage of coal. During the month of February 1990 there were some occasions of outage of our own thermal units necessitating unscheduled trippings only to save the system from possible

collapse and total failure. These uuscheduled trippings are causing inconvenience to domestic and other categories of consumers. Such load sheddings have become necessary even during late evenings and night hours affecting domestic consumers in particul.r.

13. The position is expected to ease to some extent by April 1990 after the agricultural season is over.

14. While this is so from second week of February 1990 a crisis situation is brewing up at Vijayawada Thermal Power Station due to a serious drop in supply of coal from Talcher in Orissa. Singareni Collieries is the only Coal field in the Southern Region. The lim ted supply of coal from Singareni Collieri s has to cater to the Southern Region In addition they are linked to Parli in Maharashtra. As the coal linked to Vijayawada Thermal Power Station from Si gareni Collie ies is not adequate coal supplies to the power stat on are also linked from Talcher n Orissa. Of late the supplies of coal from Talcher to Vijayawada Thermal Power Station are very much less than the allocation to Vijayawada Thermal Station resulting in fast depletion of ground stocks at Vijayawada Thermal Power Station. It is understood that suffic ent coal is available at Talcher coal fields but that they are not able to load due to paucity of Railway Wagons. The Railway Board was approached to direct the South Eastern. Railway to ove atleast two rakes per day from Talcher to Vijayawada Thermal Power Station The NTPC units at Ramagundam which provide a substantial share of about 30% of their power are also similarly affected by the shortage of coal supply. This precarious condition of coal supplies is causing lot of anxierty particularly since the thermal units of APSEB at Vijayawada Thermal Power Station and of NTPC at Ramagundam from the main stay of the State in the summer months.

Durin the period 1982–89 as no thermal power project other than Muddanur was posed to Government of India the increased production of coal at Singareni Colleries has been linked to other project in Tamil Nadu, Maharashtra and Karnataka

15. APSEB has thus been making all efforts to maintain 13 hours power supply to Irrigation pumpsets to save the standing crops, though there was a demand from several areas to maintain 18 to 20 hours per day. As already explained earlier inspite of the efforts the assured power supply could not be maintained on some days due to reasons beyond the control of the Board. Hours of normal power supply to various areas has been notified through local press and also through the pamphlets printed and distributed to the consumers.

అధ్యక్షా, నేను సభ ముందు వుంచింది ఇన్‌ఫర్మేషన్ మాత్రమే. ఇదీ గాకుండా అనేకమంది మిత్రులు, పెద్దలు విడి విడిగా కలిసినప్పుడు వాళ్ళు చెప్పిన అభిప్రాయాలను ఎప్పటికప్పుడు బోర్డు వారికి నివేదించడం జరుగుతుంది. మన దగ్గర పవర్ వున్నది దానిని ఏదో ఒక రకంగా ప్రాధాన్యతను మరచిపోయి సరఫరా చేయడం అనే ప్రశ్నే లేదు. సభలోని ప్రతిపక్ష నాయకులందరి అభిప్రాయాలు కాంగ్రెస్ సభ్యుల అభిప్రాయాలు, తమ లాంటి పెద్దల అభిప్రాయాలు తెలుసు. వాటినన్నిటిని మనసులో పెట్టుకొని ఎలక్ట్రిసిటీ బోర్డు వారు వారికి వున్న అతి తక్కువ పవర్‌ను ఎంతో జాగ్రత్తగా డిస్ట్రిబ్యూట్ చేసే దానికి ప్రయత్నం జరుపుతున్నారు అనేక మంది సోదర, సోదరీమణులు పవర్ స్టేషన్‌కు ఫోన్ చేస్తే వారు పలకలేదని ఆగ్రహంతో నిత్యం నాకు ఫోనులు వస్తూవుంటాయి. అయినప్పటికి చేయగలిగే పరిస్థితి ఏమీ లేదు. వున్న వాస్తవాన్ని సభముందు వుంచే దానికి ప్రయత్నం చేశాను. సెలవు. 11-40.

(ఇంటరప్షన్స్)

Mr. Speaker:—No questions under rules. Refer to Rule 298. No question shall be asked at the time of statement.

(Interruptions)

Please do not create new traditions.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు :—తమరు అంగీకరిస్తే మేము రెండు ప్రశ్నలు అడుగుతాము.

మిస్టర్ స్పీకర్ :—నన్ను అడిగితే మీకు ఏమి లాభం?

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు :—వారిని రోజూ ఎంతో మంది బాధ పెడుతుంటే సమాధానం చెబుతున్నారు. మరి మాకు సమాధానం ఎందుకు చెప్పరు. జంటనగరాలలో ఎవ్వరికి దోమలు కుట్టినా మంత్రిగారిని నిద్ర లేపుతున్నారు.

Mr. Speaker :—The Minister has already joined with your grievance.

Sri Ch. Vidyasagara Rao :—Every day we have been seeing in the Newspapers. క్రొత్త విషయాలు చెప్పలేను సజషన్ ఇస్తాము. మంత్రిగారు మా సజషన్ తీసుకొంటే యూజ్‌ఫుల్‌గా వుంటుంది. కనుక మాకు ముగ్గురికి అవకాశం యివ్వండి.

మిస్టర్ స్పీకర్ :—చాలా అవకాశాలు వున్నాయి. ఎందుకు తొందర పడతారు. విద్యాసాగరరావుగారు మాట్లాడండి.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు :—అధ్యక్షా, ఈ సందర్భంలో మంత్రి గారు చాలా వివరంగా స్టేట్‌మెంట్ ఇచ్చారు. వారికి నా ధన్యవాదాలు

తెలుపుతున్నాను. ఇండస్ట్రీస్ మీద పవర్ కట్ అనే విషయంలో కొన్ని క్రానిక్ డిఫాల్టర్స్‌ను ఎక్స్‌క్లూడ్ చేయవద్దు. ఎన్. టి. పి. సి. నుంచి పవర్ తీసుకొంటున్నారు. కొన్ని లక్షల ఎకరాలు సాగు అయ్యే పోచంపాడు ప్రాజెక్టు నుండి ఎలాంటి అగ్రిమెంట్ లేకుండా నీరు వాడుకొంటున్నారు. ప్రభుత్వానికి ఆ విషయం తెలుసు. మన నీరు అక్రమంగా తీసుకొంటున్నారు. కాబట్టి వెంటనే చర్య తీసుకోవాలి ఎన్. టి. పి. సి. వారు ఎలాగు మన షేర్ యివ్వడం లేదు కాబట్టి దానికి బదులుగా కరెంటు తీసుకోండి. You take away the power supply from them and supply it to the farmers.

Mr. Speaker :—(Referring to Minister for Power) Mr. Vidyasagara Rao has stated two things. Do you want to say anything on these two things ?

Sri K. Rosaiah:—Sir I am taking the advice of Mr. Vidyasagara Rao. I will consult the Electricity Board officials. I will defin.tely see what best can be done.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—304 నిబంధన క్రింద నోటీస్ ఇచ్చాము. మేము చెప్పుకోవలసిన అంశాలు చాలా వున్నాయి. మంత్రిగారేవో స్టేట్ మెంట్ ఇచ్చి మా నోరు మూయించాలనుకొన్నారు. ఏదో స్టేట్ మెంట్ తెచ్చి మా ముఖాన పడవేశారు. మేము ఏదో చెబుదామనుకొంటే అవకాశంలేదని రూల్ అడ్డము పెడుతున్నారు.

మిస్టర్ స్పీకర్ :—304 నోటీస్‌కు స్పీకర్‌గారు అనుమతి ఇస్తారు. రోశయ్యగారికి 304 నిబంధన వున్నదని ఎలా తెలుస్తుంది. పబ్లిక్ కన్‌సర్న్ అని, సీరియస్ సబ్జక్ట్ అని డౌటు ప్రాబ్లమ్ మీద స్టేట్‌మెంట్ ఇచ్చినారు. దానిని ఏదో సందర్భంలో చర్చించవచ్చు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—మేము ఇచ్చిన నోటీస్ పైన చర్చ వుంటుందా ?

మిస్టర్ స్పీకర్ :—పోయిన సెషన్‌లో కూడా డిస్కషన్ జరిగింది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—పోయిన సెషన్‌లో కాదండి. బోర్డ్ యిచ్చిన వాగ్దానానికి ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానానికి కట్టుబడి వుండలేదు. మా జిల్లాలో నాలుగవ భాగం పైర్లు ఎండిపోయాయి. మన గౌరవనీయులైన రోశయ్యగారికి ఎండిపోయిన పైర్లు చూపించారు ప్రజలు. అది లెక్క లేకుండా పోయింది. 18 గంటలకన్నా ఎక్కువ పవర్ యివ్వమంటున్నారు. క్రింద వున్న ప్రాంతాలకు నీరు యివ్వమని చెబుతున్నారు గదా ?

మిస్టర్ స్పీకర్ :—స్టేట్‌మెంట్ ఇచ్చారు గదా. మీ దృష్టిలో ఏమి అనుకొన్నా సరే. పర్మిషన్ ఇచ్చాము. స్టేట్ మెంట్ చదివారు. ఏదో ఒక

సందర్భంలో దాని మీద మీరు అడగవచ్చు. మాట్లాడవద్దని అనడం లేదు. ఇప్పుడు ఎంత మాత్రం సందర్భం కాదు. దయచేసి సహకరించండి.

(శ్రీ) ఎన్. రాఘవరెడ్డి :— పైర్లు ఎండిపోతున్నాయి. ఇక మమ్ములను వేరే పద్ధతిలోకి వెళ్ళే విధంగా ఫోర్స్ చేయవద్దు.

మిస్టర్ స్పీకర్ :— వారు నోటీస్ ఇచ్చారు. పర్మిషన్ ఇచ్చాను. మోటివ్స్ ఎట్రిబ్యూట్ చేయవద్దు. చిత్తశుద్ధితో స్టేట్ మెంట్ వచ్చిందని అనుకోవాలి.

شری ابراہیم بن عبداللہ مسقطی :— جناب اسپیکر صاحب - ابھی منسٹر مسٹر کے روشیا صاحب نے بجلی کے تعلق سے ایک اسٹیٹمنٹ پڑھا - میری منسٹر صاحب سے گذارش ہے کہ اس وقت شہر حیدرآباد میں لائٹ گھنٹوں بند کردی جارہی ہے جب دل میں آیا جب ہی چاہا لائٹ بند کردی جارہی ہے - میں حکومت سے چاہونگا کہ لائٹ بند کرنے کے اوقات رکھیں آپ وقت مقرر کریں اسی وقت ہی لائٹ بند ہونا چاہئیے آپ ایک گھنٹہ یا دو گھنٹہ لائٹ بند رکھیں لیکن یہاں پر ایسا نہیں ہو رہا ہے جب چاہے لائٹ بند کردی جارہی ہے - بعض علاقوں میں تو لائٹ تین تین گھنٹہ لائٹ نہ رہی ہے - اب ہمارا رمضان کا مہینہ بھی آرہا ہے رات میں ہمیں لائٹ کی ضرورت پڑتی ہے کیوں کہ ہم لوگ سحری کو اٹھتے ہیں اور مغرب کے وقت بھی لائٹ کی ضرورت ہوتی ہے - میں منسٹر صاحب سے گذارش کرتا ہوں کہ لائٹ بند ہونے کے وقت کا تعین کریں اور یہ چیز عوام کے علم میں بھی لائیں -

(శ్రీ) యం. ఓంకార్ :— అధ్యక్షా, పోయినసారి మంత్రిగారు ఫ్లోర్ ఉ. 11-50 గం.
లీడర్సుతో అధికారులతో సమావేశము జరుపుతామని టైము పెట్టారు. ఆ రోజు శాసనసభలో వేరే కార్యక్రమాలు వుండడం వల్ల ఆ మీటింగు వాయిదా పడినది. ఇప్పటికైనా అలాంటి మీటింగు ఏర్పాటు చేస్తారా ?

(శ్రీ) కె. రోశయ్య :— అధ్యక్షా, ఆ రోజు బహుశః వారు రాలేక పోయారు, మిగతా వారు వచ్చారు. మాట్లాడారు. వారి సలహా తీసుకొని మళ్లీ పెట్టడానికి అభ్యంతరం లేదు. మన కన్వీనియన్స్ చూసుకొని మళ్లీ మాట్లాడుతాము.

(శ్రీ) పి. నర్సింహారెడ్డి (జహీరాబాదు) :— అధ్యక్షా, మంత్రిగారి స్టేటు మెంటులో ఆయా జిల్లాలకు ఎలక్ట్రిసిటిని రెండు గంటలు, మూడు గంటలు యిస్తామన్నారు. కాని గత నెలలో జరిగిన కేబినెటు మీటింగు తరువాత ముఖ్య మంత్రిగారు స్టేటుమెంటు యిచ్చారు. ప్రస్తుతము యిచ్చే దాని కంటే మూడు

గంటలు ఎడిషనల్‌గా, ఎక్స్‌ట్రాగా యిస్తామని స్టేటుమెంటు వచ్చింది. కాని గురించి మేము మెదక్ జిల్లా పరిషత్తు మీటింగులో ఎగ్జిక్యూటివ్ యింజనీరును, కలక్టరును అడిగితే అటువంటి ఆర్డర్సు లేవని చెప్పారు. ఇంతవరకు యీ పద్ధతిని అమలు జరుపడం లేదు. మంత్రిగారు తొందరగా యినస్ట్రక్షన్సు యిచ్చి యీ పద్ధతి అమలు జరిగేట్లు చూడాలి, మూడు గంటలు ఎక్స్‌ట్రాగా యివ్వాలి. అక్కడి రైతులు బావుల నుంచి ఎలక్ట్రిసిటిని డ్రా చేస్తారు. మాకు మెదక్ జిల్లాలో ప్రాజెక్టులు లేవు. షుగర్ కేన్ పండిస్తాము. క్యాష్ క్రాప్. అందుకని మూడు గంటలు ఎడిషనల్‌గా యివ్వాలని టెలిగ్రామ్ ద్వారా కలక్టరుకు, ఎలక్ట్రిసిటి డిపార్టుమెంటు వారికి యినస్ట్రక్షన్సు యివ్వాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ యం. వి. మైసూరారెడ్డి :—అధ్యక్షా, ఈ పవర్ కట్ వల్ల రైతులు చాలా ఆందోళన పడుతున్నారు. 18 గంటలు విద్యుచ్ఛక్తి కల్పిస్తామని ప్రకటన చేశారు. కాని 18 గంటలు ఏ ప్రాంతములో ఎక్కడా కూడ విద్యుచ్ఛక్తి సరఫరా కావడం లేదు. అటువంటి విషయము గురించి — ఏదో ఒక స్టేటుమెంటు యిచ్చి - మమ్ములను మాట్లాడకుండా చేయడం మంచిది కాదు. టైము యివ్వాలి. క్రైసెస్ మేనేజ్‌మెంటు ఏ మాత్రము జరుగలేదు. విద్యుచ్ఛక్తి కొరతకు యీ ప్రభుత్వము కారణం కాకపోయినా, గత ప్రభుత్వం కారణం అయినా, గత ప్రభుత్వం నిర్లక్ష్యం వల్ల విద్యుచ్ఛక్తి కోత వచ్చినా కూడా, ప్రజలను రక్షించవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుంది. క్రైసెస్ మేనేజ్‌మెంటు సక్రమంగా జరగడానికి చర్యలు తీసుకోవడం లేదు. ఈ క్రైసెస్ మేనేజ్‌మెంటు చర్యల గురించి మాట్లాడడానికి మాకు అవకాశం యివ్వాలి. లేకపోతే యిప్పుడే చెప్పుమంటే చెబుతాను. మీరు డిస్కషనుకు ఎలా చేస్తారా?

Mr. Speaker :—I have used the inherent powers and allowed to speak. Further I cannot allow. You have posinted out two or three points.

శ్రీ యం. వి. మైసూరా రెడ్డి అధ్యక్షా, ఇంతకుపూర్వము మేము రాయలసీమకు సెపరేట్‌గా విద్యుచ్ఛక్తి సరఫరా చేయాలని — గత ప్రభుత్వము వున్నప్పుడు, విద్యుచ్ఛక్తి కోత విధించినప్పుడు, మా నాలుగు జిల్లాలలో — 18 గంటలు సరఫరా చేయాలని అనంతపురం జిల్లా కలక్టరు ఎదుట ధర్నా చేశాము అక్కడ రాయలసీమలో బావుల క్రింద పైరులకు నీరు పెట్టుకునే పరిస్థితి వుంది. 18 గంటల సౌకర్యం కల్పించి పంటలు పండించే దానికి విద్యుచ్ఛక్తిని సరఫరా చేయాలి అది హామీ యిస్తారా ?

శ్రీ కె. ఎర్రన్నాయుడు :— అధ్యక్షా, సభ్యులు వెలిబుచ్చిన అభిప్రాయాలతో ఏకీభవిస్తున్నాను. పదియవ తరగతి — ఎస్. ఎస్. సి. — పరీక్షలు వున్నాయి. విద్యార్థులకు పరీక్షల సమయము. విద్యార్థి లోకానికి

కరంటు యింటరప్షన్ లేకుండా సరఫరా చేయాలి. వరు మినిస్టరు గారు వారికి ఊరట కల్పిస్తారని ఆశిస్తున్నాను.

శ్రీ కె. రోశయ్య :—నేను గౌరవనీయ సభ్యులు చెప్పిన మాటలను విన్నాను. ప్రత్యేకంగా మెదక్ జిల్లాలో ఆర్డర్సు రాలేదని వారు చెబుతున్నారు.

శ్రీ పి. జనార్ధన రెడ్డి :— అధ్యక్షా, హైదరాబాదులో అసలు విద్యుచ్ఛక్తి వుండడం లేదు.

మిస్టరు స్పీకరు :—ఇది సందర్భం కాదు, ప్రొసీజరు వుంది. ఈ స్టేటుమెంటు తరువాత ప్రశ్నలు వుండవు. ఇంకొక సందర్భములో అడగండి. బిజినెస్ వుంది, చేయనివ్వండి.

శ్రీ కె. రోశయ్య: —కలెక్టర్సు అందరికి కూడ స్పష్టంగా ఉత్తర్వులు యివ్వడం జరిగింది. మెదకు కలెక్టరు గారికి అవి చేరనటువంటి వైనం గురించి తెలుసుకుంటాము. జంట నగరాల గురించి పెద్దలు చెప్పారు. వారందరు చెప్పినవి దృష్టిలో పెట్టుకొని మళ్లీ మాట్లాడుదాం. సాధ్యమైనంతవరకు—బడ్జెటు అయిన తరువాత—మెంబర్సు కన్వినియన్స్ ననుసరించి పవరు అధికారులను పిలిపించి అందరు కూర్చుని డిస్కస్ చేయడానికి ప్రభుత్వానికి అభ్యంతరం లేదు.

మిస్టరు స్పీకరు :—విద్యార్థుల విషయం, రంజాన్ విషయం అడిగారు.

శ్రీ కె. రోశయ్య :—అవి అన్నీ దృష్టిలో పెట్టుకొని చేద్దాము.

## ప్రభుత్వ బిల్లులు

(1) 1990 ఆంధ్రప్రదేశ్ గ్రామపంచాయతుల, ఆంధ్ర ప్రదేశ్ మండల పరిషత్తుల, జిల్లా ప్రజాపరిషత్తుల, జిల్లా ప్రణాళిక, మరియు, అభివృద్ధి సమీక్ష మండలుల (సవరణ) బిల్లు.

Mr. Speaker :—I request the Minister for Panchayat Raj to move the Bill for introduction.

Minister for Panchayat Raj( Sri R. Chega Reddy):—Sir, I beg to move :

Mr. Speaker :—Motion moved.

The question is ;

1990, ఆరోగ్య విజ్ఞాన శాస్త్రముల విశ్వ విద్యాలయ (సవరణ) బిల్లు. (ప్రవేశ పెట్టబడినది).

"That leave be granted to introduce the Andhra Pradesh Gram Panchayats and the Andhra Pradesh Mandala Praja Parishads, Zilla Praja Parishads and Zilla Pranalika and Abhivrudhi Sameeksha Mandals (Amendment) Bill, 1990".

(Pause)

The motion was adopted and the Bill was introduced.

## (2) 1990 ఆరోగ్య విజ్ఞాన శాస్త్రముల విశ్వవిద్యాలయ (సవరణ) బిల్లు.

Mr. Speaker:—I now request the Minister for Roads and Buildings and Medical and Heath to move the bill for introduction.

Minister for Medical and Health (Sri Nallap Reddy Sreenivasul Reddy):—Sir. I beg to move:

"That leave be granted to introduce the University of Health Services (Amendment) Bill, 1990."

Mr. Speaker :—Motion moved.

The question is:

"That leave be granted to introduce the University of Health Services (Amendment) Bill, 1990,"

(Pause)

The motion was adopted and the Bill was introduced.

(Introduced)

Mr. Speaker :—The House is adjourned to meet again at 8-30a.m. tomorrow. i.e., on 15th March, 1990.

(The House then adjourned at 12 Noon to meet again a 8-30 A. M. on Thursday, the 15th March, 1990).